21-12Pg1exHMNWJQE.qxd:21-12Pg1exHMNWJQE.qxd 1/1/02 7:15 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
21-12-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 323 పేజీలు: 12 వెల: 6.50

దేశంలో పెరుగుతున్న మందిర్, మసీదు వివాదాలు 5లో

రష్యా దాడులతో ఉక్రెయిన్ ఉక్కిరిబిక్కిరి

# రైతు క్షేమమే అజెండా

## ధాన్యం సేకరణలో ఎక్కడా పొరబాట్లు జరుగరాదు..

## తేమశాతంలో కచ్చితత్వం ఉండాలి

## ధాన్యం మిల్లుకు చేరగానే రైతుకు డబ్బు జమ

## గంగూరు రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు పరిశీలించిన సీఎం చంద్రబాబు


శుక్రవారం గంగూరు రైతు సేవా కేంద్రంలో సిబ్బందిని ఆరా తీస్తున్న సీఎం చంద్రబాబు, పక్కన మంత్రి నాదెండ్ల

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** ధాన్యం సేకరణలో ఎక్కడా తప్పు జరగడానికి వీలేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఐవీఆర్ఎస్ ద్వారా రైతుల నుంచి తానే స్వయంగా అభిప్రాయాలు సేకరిస్తానని తెలిపారు. అధికారుల నుంచి తనకు కావాల్సింది డాక్యుమెంటేషన్ కాదని, రైతులకు సేవ చేసే విషయంలో ఇంప్రూవ్‌మెంట్ కనిపించాలని సూచించారు. తేమ శాతం నమోదు, ఇతరత్రా అంశాల్లో ఎగుమతి, దిగుమతి దగ్గర ఒకేలా కచ్చితత్వం ఉండాలన్న సీఎం ఇందులో ఎక్కడ తప్పు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. విజయవాడ సమీపంలో గంగూరులో రైతు సేవాకేంద్రాన్ని సీఎం చంద్రబాబు, మంత్రులు నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బంది, రైతులు, అధికారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ మొదలు మిల్లులకు ఎగుమతి చేసే ప్రక్రియ మొత్తాన్ని సీఎం చంద్రబాబు క్షుణ్ణంగా పరిశీలించారు. తూకంలో హెచ్చు తగ్గులు, తేమశాతంలో లొసుగులువంటి అంశాలను స్వయంగా తెలుసుకున్నారు. రైతులనుంచి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. తేమశాతంలో ఎందుకు మార్పులు వస్తున్నాయంటూ అధికారులు, రైతుల నుంచి వివరణ తీసుకున్నారు. తేమశాతం నిర్ధారణ చేసే మిషన్ పనితనాన్ని స్వయంగా పరిశీలించారు. రైతులకు ఐవీఆర్ఎస్‌పై స్వయంగా అవగాహన కల్పించారు. ఐవీఆర్ఎస్ ద్వారా ఎప్పటికప్పుడు తనకు ఫీడ్ బ్యాక్ పంపాలని సీఎం చంద్రబాబు సూచించారు. తేమశాతంలో సేవాకేంద్రం వద్ద ఎంత రీడింగ్ వస్తే మిల్లు వద్ద కూడా అంతే రీడింగ్ రావాలని కానీ దానిలో మార్పు ఉంటే చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. సేవ కేంద్రంలో ఓ రైతుతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. రైతు నుంచి ధాన్యం ఎలా సేకరిస్తారో సీఎంకు సేవాకేంద్రం సిబ్బంది చూపించారు. ధాన్యం తాను ఎలా అమ్ముతున్నది సిఎంకు రైతు ఆకునూరి సాంబశివరావు వివరించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పంట చాలా బాగా పండిందని రైతు వెల్లడించారు. మిషన్ కోత వల్ల రూ. 5, 6వేలు ఎకరానికి ఈ ఏడాది కలిసి వచ్చిందని రైతు తెలిపారు. దీనికి దిగుబడి పెరగడం కూడా కారణమని రైతు సాంబశివరావు తెలిపారు. గడ్డిని బయోఫ్యూయల్ ప్లాంట్ వాళ్లు తీసుకుంటే మరో రూ.5వేలు వరకూ వస్తుందని రైతుతెలిపారు. గతంలో మనుషులు >>2



## పార్లమెంటు నిరవధికంగా వాయిదా

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. అత్యంత కీలకమైన వన్‌నేషన్ వన్ ఎలక్షన్‌కు సంబంధించిన బిల్లులు సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించేందుకు ఆమోదం తెలపడంతో ఉభయసభలు వాయిదా పడ్డాయి. శీతాకాల సమావేశాలు ప్రారంభంనుంచి కూడా విపక్షాల నిరసనలతో అధికారపక్షం ప్రతిదాడులతోనే కాలంగడిచిపోయింది. మూడో సెషన్‌లో 65 గంటలు మొత్తం మూడుసెషన్లలో 70 గంటలకుపైగా సమయం వృధా అయినట్లు తేలింది. నవంబరు 25న ప్రారంభం అయిన శీతాకాల సమావేశాలు మూడు విడతలుగా కొనసాగాయి. డిసెంబరు 20వతేదీతో ముగిసాయి. 19వతేదీ లోక్‌సభలో వాగ్వాదాలు ప్రతిపక్ష ఎంపిల నిరసనల >>2



## హర్యానా మాజీ సిఎం చౌతాలా కన్నుమూత

**చండీఘర్, డిసెంబరు 20:** హర్యానా మాజీ ముఖ్యమంత్రి, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ చీఫ్ ఓంప్రకాశ్ చౌతాలా(89) కన్నుమూసారు. గురుగ్రామ్‌లోని ఆయననివాసంలో శుక్రవారం గుండెపోటు రావడంతో ఆయన తుదిశ్వాస విడిచారు. 1989 నుంచి 2005 వరకూ హర్యానా సిఎంగా ఆయన బాధ్యతలు నిర్వ హించారు. ఓంప్రకాశ్‌చౌతాలా 1935లో జన్మించారు. ఆయన భారత దేశానికి ఆరో ఉపప్రధానిగా పని చేసిన చౌదరి దేవిలాల్ కుమారుడు. ఉపా >>2


పెను కెరటాలకు విశాఖ గోకుల్ పార్కువద్ద కూలిన బీచ్ రక్షణ గోడ

## 48 గంటలు భారీ వర్షాలు

### విశాఖ, కళింగపట్నం పోర్టులలో మూడో నంబరు ప్రమాద హెచ్చరికలు జారీ

**విశాఖపట్నం, డిసెంబరు 20, ప్రభాతవార్త:** అల్పపీడనం ప్రభావంతో ఆంధ్ర ప్రదేశ్ లోని అనేక జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గడిచిన మూడు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురియడంతో జనజీవనం అస్తవ్యస్తమైనది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం స్థిరంగా కొనసాగుతోంది. మధ్య బంగాళాఖాతంలో 5.8 కిలోమీటర్ల ఎత్తున ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం అధికారం తెలియజేశారు. దీని ప్రభావం వలన మరో రెండు రోజులుపాటు భారీ వర్షాలు కురుస్తాయని తెలియజేసింది. కళింగపట్నం >>2

## ఓర్వకల్లులో రూ.14వేల కోట్ల పెట్టుబడులు

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలు జిల్లా ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో రూ. 14వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ ఇండియాకు చెందిన కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసిందన్నారు. అమరావతిలో ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌తో కంపెనీ ప్రతినిధులు సమావేశమైనట్లు మంత్రి భరత్ తెలిపారు. రాయల సీమలోని ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ పెట్టుబడులకు ఎంతో అనుకూలమైన ప్రాంతమని సమా వేశంలో పెట్టుబడిదారులతో చర్చించినట్లు ఆయన పేర్కొ న్నారు. చర్చల అనంతరం ఓర్వకల్లు ఇం డస్ట్రియల్ పార్క్‌లో రూ. 14వేల కోట్లు పెట్టుబడులు పెట్టేం దుకు కంపెనీ ప్రతినిధులు ముందుకొచ్చారన్నారు. జనవరి రెండవ వారంలో సీఎం చంద్రబాబు సమక్షంలో కంపెనీతో ఎంవోయూ చేసుకోను >>2



శుక్రవారం విజయవాడలో అవార్డును అందుకుంటున్న మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ

## తాడిపత్రి మునిసిపాలిటీకి గోల్డ్‌మెడల్

### అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే జె.సి అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, డిసెంబరు 20 ప్రభాతవార్త:** అన్నింటిలో ముందుండి ఆదర్శ మున్సిపాలిటీగా పేరు పొందిన తాడిపత్రి మున్సిపాలిటీకి గోల్డ్ మెడల్ అవార్డు దక్కింది. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ఎనర్జీ కన్వెన్షన్ అవార్డుల్లో తాడిపత్రి మున్సిపాలిటీ గోల్డ్‌మెడల్ అవార్డును దక్కించుకుంది. శుక్రవారం విజయవాడలోని తాజ్ వివంతహోటల్‌లో జరిగిన సమావేశంలో ఎనర్జీ చీఫ్‌సెక్రటరీ విజయ్‌ఆనంద్, ఏపి జెన్‌కో ఎండి చక్రధర్‌బాబు,ఎపి >>2

## 7500 మంది వ్యాపారులకు వాణిజ్య పన్నుల నోటీసులు

**విజయవాడ డిసెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా 7500 మంది వ్యాపారులకు వాణిజ్య పన్నుల శాఖ నోటీసులు జారీచేసింది. జీఎస్టీ రిటర్నుల్లో పేర్కొన్న వివరాలు, వేబిల్లుల మధ్యన , కోరుకున్న ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు ఆన్‌లైన్‌లో నమోదైన వివరాల మధ్య ఉన్న వ్యత్యాసాలు వార్షిక రిజర్నులకు నెల వారీగా రిటర్నులకు మధ్యన ఉన్న వ్యత్యాసాల ఆధారంగా ఆటోమేటిక్ సిస్టమ్ జనరేటెడ్ విధానంలో నోటీసులను పంపించింది. వ్యాపారస్తులు ఇచ్చే వివరణ ఆధారంగా అధికారులు తదుపరి చర్యలు తీసుకోనున్నారు. రాష్ట్రంలో ఉన్న 13 డివిజన్లకు సుమారు 400 చొప్పున నోటీసులు వ్యాపారస్తులకు వెళ్లాయి. కొందరు వ్యాపారస్తులకు ఒకటికంటే >>2

# డోలీ మోతలకు ఇక స్వస్తి!

### మన్యం జిల్లాలోని 19 గ్రామాల్లో తారురోడ్డు పనులను ప్రారంభించిన డి.సిఎం పవన్, మహిళా సంఘాలకు రూ.4.14కోట్ల చెక్కు పంపిణి


శుక్రవారం మన్యం జిల్లాలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**పార్వతీపురం (పార్వతీపురం మన్యం జిల్లా ) డిసెంబరు 20 ప్రభాతవార్త :** గిరిజన ప్రాంతాల్లో డోలి మోతలకు స్వస్తి పలికేందుకు అన్ని గిరిజన ప్రాంతాలకు రహదారి సౌకర్యం కల్పించనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఒకరోజు జిల్లా పర్యటనలో భాగంగా ఉప ముఖ్యమంత్రి పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలం దుగ్గేరు పంచాయతీలోని బాగుజోల గ్రామాన్ని శుక్రవారం సందర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ. 20.11 కోట్ల అంచనా వ్యయంతో జిల్లాలో చేపట్టనున్న 19 గ్రామాల్లో రూ.9.50 కోట్ల అంచనా వ్యయంతో బాగుజోల నుంచి సిరివర గ్రామం వరకు ఏర్పాటు చేయనున్న తారురోడ్డు నిర్మాణ పనులకు ఉప ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ప్రకృతి అందాలకు, సహజ సిద్ద జల పాతాలకు మన్యం జిల్లా నెలవని ఆయన అభివర్ణించారు. పర్యాటకంగా ఈ ప్రాంతాలను అభివృద్ధి చేయడం ద్వారా గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లబిస్తాయన్నారు. ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే రోడ్లు అవసరమని, కాని గత ఐదేళ్ళలో అది జరగలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంలో నిధులు లేనప్పటికీ రహదారులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఇదే క్రమంలో అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పిస్తామన్నారు. కుల మత జాతి సంబంధం లేకుండా యువత అభివృద్ధి చెందాలనేదే తన తపన అని పేర్కొన్నారు. అనంతరం పనసభద్ర పంచాయతీ పరిధిలోని మహిళా సంఘాలకు నాలుగు కోట్ల 14 లక్షల 72 వేల చెక్కును ఉప ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కురుపాం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, నిమ్మక జయకృష్ణ, లోకం మాధవి, ఇతర జిల్లా అధికారులు గిరిజన గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**'మీ జీవనం చూస్తే అసూయ కలుగుతోంది'**

**మక్కువ :** ప్రతి రెండు నెలకు ఒకసారి గిరిజన ప్రాంతాల్లో పది నుంచి 15 రోజులు వారి సమస్యలు తెలుసుకోవటానికి పర్యటిస్తానని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పనసభద్ర పంచాయతీ బాగుజోల గ్రామం నుంచి సిరివర గ్రామానికి వెళ్ళే 9.50 కోట్ల రూపాయలతో నిర్మించనున్న >>2


అమరావతి (ఇన్‌సెట్‌లో వరల్డ్ బ్యాంక్ లోగో)

## అమరావతికి ప్రపంచ బ్యాంక్ రుణం రూ.6,800 కోట్లు

### ఎడిబి నుంచి ఇప్పటికే రూ.6,700 కోట్లు మంజూరు

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం ,జనసేన,భారతీయ జనతా పార్టీల కూటమి ప్రభుత్వం రాజధాని అమరావతి అభివృద్ధికి నిధులు వస్తున్నాయి. రూ.6 వేల 700 కోట్ల రుణాన్ని ఏడీబీ అమరావతికి ఇప్పటికే మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రపంచ బ్యాంకు కూడా రాజధాని నిర్మాణం కోసం రుణం ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. ప్రపంచ బ్యాంకు బోర్డు సమావేశంలో అమరావతికి 6 వేల 800 కోట్ల రూపాయల రుణం ఇచ్చేందుకు ఆమోదముద్ర వేసింది. అమరావతిలో వచ్చే ఐదేళ్లలో 50 వేల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందని పేర్కొంది. 17 వేల మంది వ్యక్తులకు నేరుగా శిక్షణ ఇస్తుందని, అందులో 10 వేల మంది మహిళలు, మెరుగైన, అధిక జీతాలతో ఉద్యోగాలకు వారి జీవన విధానం మెరుగవుతుందని ప్రపంచబ్యాంకు అభిప్రాయపడింది. రోడ్డు గ్రిడ్, ప్రజా రవాణా, వరదల నుంచి ఉపశమనం, నీరు, వ్యర్థజలాల వ్యవస్థలతో నగరానికి అవసరమైన కీలక మౌలిక సదుపాయాలను నిర్మించడానికి అంతర్జాతీయ పరిజ్ఞానాన్ని ప్రపంచబ్యాంకే అందిస్తుందని ప్రకటించింది. తక్కువ కార్బన్‌తో ప్రకృతి ఆధారిత పరిష్కారాలను ఉపయోగించడంతో సహా వాతావరణ ప్రభావాలకు నగరాన్ని మరింత స్థితి స్థాపకంగా మార్చడానికి స్మార్ట్, గ్రీన్ టెక్నాలజీ, డిజైన్ విధానాలను ప్రభుత్వం తీసుకువస్తుందని పేర్కొంది. విపత్తు నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందని ప్రపంచ బ్యాంకు ప్రకటనలో వెల్లడించింది. ప్రస్తుత 800 మిలియన్ల డాలర్ల రుణం 6 సంవత్సరాల గ్రేస్ పీరియడ్‌తో సహా 29 సంవత్సరాల మెచ్యూరిటీని కలిగి ఉంటుందని తెలిపింది. జపాన్ కరెన్సీ.. ఖియెన్‌ఖిలో రుణాన్ని పొందాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ప్రపంచబ్యాంకు వెల్లడించింది. కూటని ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయి. ఇప్పటికే రాజధాని అమరావతిలో చేపట్టే పనులకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. 33 వేల 137.98 కోట్ల రూపాయలతో 45 ఇంజినీరింగ్ పనుల్ని చేపట్టేందుకు సీఆర్డీఏకి అనుమతిచ్చింది. ఐఏఎస్, గెజిటెడ్ అధికారులు, 4వ తరగతి ఉద్యోగుల క్వార్టర్లు, వరద నివారణ కార్యక్రమాలు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులకు గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోద ముద్ర వేశారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో అమరావతి నిర్మాణానికి సంబంధించి కీలక >>2


## నందిగం సురేష్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

### ముందస్తుబెయిల్‌కు తిరస్కృతి

### విచారణ జనవరి7కు వాయిదా



**విజయవాడ, డిసెంబరు20, ప్రభాతవార్త ప్రతినిధి:** బాపట్ల లోక్‌సభ నియోజకవర్గ మాజీ సభ్యుడు నందిగం సురేష్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. వెలగపూడిలో మరియమ్మ హత్య కేసులో నందిగం సురేష్ అరెస్టయ్యారు. ఈ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. సురేష్ పిటిషన్‌ను >>2



## విజయసాయికి ఇడి నోటీసులు

### కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్, సెజ్ వాటాల వ్యవహారం

**విజయవాడ డిసెంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వ హయాంలో కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్, కాకినాడ సెజ్ లోని వాటాలను బలవంతంగా లాగేసుకున్న కేసులో నిందితులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పూర్తి దృష్టిపెట్టింది. కేసులో నిందితులైన వైకాంగ్రెస్‌పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తనయుడు వై.విక్రాంత్‌రెడ్డి. ఈపార్టీకే చెందిన ఎంపీ విజయసాయిరెడ్డి, ఆయన అల్లుడి సోదరుడు అరబిందో సంస్థ యజమాని పెనక శరత్‌చంద్రారెడ్డి, విజయసాయిరెడ్డి నామినీ సంస్థగా పేరొందిన పీకేఎఫ్ శ్రీధర్ అండ్ సంతానం ఎల్ఎల్‌పీ ప్రతినిధులకు ఈడీ ఇటీవల నోటీసులు జారీ చేసింది. విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున తాను విచారణకు రాలేనంటూ విజయసాయిరెడ్డి అనారోగ్య కారణాలవల్ల హాజరు కాలేనంటూ విక్రాంత్‌రెడ్డి ప్రస్తుతం విచారణకు రావటం కుదరదంటూ శరత్‌చంద్రారెడ్డి ఇలా ఒక్కొక్కరు ఒక్కో సాకు చెప్పి ఈడీ విచారణకు గైర్హాజరైనట్లు సమాచారం .ఈ నేపథ్యంలో ఈడీ మరోసారి వారికి నోటీసులివ్వనుంది. బలవంతంగా వాటాలు లాగేసుకున్న వ్యవహారంలో రికార్డుల ప్రకారం అంతిమ లబ్దిదారులైన అరబిందో రియాల్టీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ దాని డైరెక్టర్లకూ నోటీసులిచ్చేందుకు ఈడీ సిద్ధమవుతోంది. వీరి విచారణ ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనుంది కేఎస్‌పీఎల్ యజమాని కర్నాటి వెంటకేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదుపై ఏపీ సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ ,ఇప్పటికే ప్రాథమిక విచారణ జరిపింది. భారీగా మనీ లాండరింగ్ జరిగినట్లు గుర్తించింది. దాని ఆధారంగా మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అభియోగాలు మోపి ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్టు నమోదు చేసింది. మరోవైపు, ఈ కేసులో >>2


మంత్రి లోకేశ్ సమక్షంలో ఒప్పందాలపై సంతకాలు చేసిన ఫిజిక్స్ వాలా, టీబీఐ, ప్రభుత్వ ప్రతినిధులు

## ఫిజిక్స్ వాలా, టిబిఐ ప్రభుత్వంతో ఒప్పందం

### మంత్రి లోకేష్ సమక్షంలో సంతకాలు

### ప్రపంచస్థాయి ప్రమాణాలతో యువతకు శిక్షణే లక్ష్యం

**విజయవాడ,డిసెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆధునాతన సాంకేతిక ఆవిష్కరణల కేంద్రంగా ఎదిగేందుకు అడుగులు వేస్తున్న ఆంధ్రప్రదేశ్ లో డీప్‌టెక్ ను అభివృద్ధి చేయడంలో భాగంగా ఏపీ ప్రభుత్వం రెండు ప్రధాన సంస్థలతో కీలక ఒప్పందాలు చేసుకుంది. రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఈ రెండు ఒప్పందాలు జరిగాయి. ఫిజిక్స్ వాలా (పిడబ్ల్యూ) ఎడ్యుటెక్ కంపెనీ తన పరిశ్రమ భాగస్వామి అమెజాన్ వెబ్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో ఎ1-ఫోకస్డ్ ఫస్ట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ (ఎల్‌ఓఇ)... యూనివర్సిటీ ఆఫ్ ఇన్నొవేషన్ (యుఓఎల్)ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. మరోవైపు, రాష్ట్రంలో ఉన్నత విద్యను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ (టిబిఐ)తో ఏపీ ప్రభుత్వం మరో ఒప్పందం చేసుకుంది. ఉండవల్లి నివాసంలో నారా లోకేశ్ సమక్షంలో ఫిజిక్స్ వాలా, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు వేర్వేరుగా ఏపీ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం అకడమిక్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్స్ ను ఏకీకృతం చేసే దిశగా పని చేస్తుంది. పరిశోధన, విద్య, ఉపాధిలో కీలక సవాళ్లను పరిష్కరించడంపై దృష్టిసారిస్తుంది. హబ్‌అండ్ స్పోక్ మోడల్‌ను అనుసరించి ఇన్నోవేషన్ యూనివర్సిటీ సెంట్రల్ హబ్‌గా పనిచేస్తుంది. దీని ద్వారా విభిన్న నేపథ్యాలు, ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు సమకాలీన, హైబ్రిడ్ విద్య అందుబాటులోకి వస్తుంది. ఆన్‌లైన్, వ్యక్తిగత అభ్యసన అనుభవాలను ఇంటిగ్రేట్ చేస్తారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ కృత్రిమ మేధ (ఏఐ)లో ఏపీ యువతను నెం.1గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు అను గుణంగా ఈ ఒప్పందాలు జరిగాయని అన్నారు. అధునాతన ఆవిష్కరణల >>2

21-12pg2exHMNWJQE.qxd:21-12pg2exHMNWJQE.qxd 1/1/02 7:13 AM Page 1





మంత్రి నారా లోకేష్,మంత్రి టీజీ భరత్ సమక్షంలో ఒప్పందం చేసుకున్న జపాన్ ఇండియాకు చెందిన కంపెనీ ప్రతినిధులు

## ఓర్వకల్లులో రూ.14వేల కోట్ల పెట్టుబడులు

>>న్నట్లు పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ దూరదృష్టితోనే ఇది సాధ్యమైందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల పారిశ్రామిక అభివృద్ధిని పెంచడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు ఒక్కొక్కటిగా అడుగులు పడుతున్నాయన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు రానున్న రోజుల్లో మరెన్నో పెట్టుబడులు వస్తాయన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇది సాధ్యమవుతుందని మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఆవిష్కరణలు మరియు పురోగతికి కేంద్రంగా కర్నూలు జిల్లా మారబోతుందని మంత్రి టి.జి భరత్ తెలిపారు.

## ఫిజిక్స్ వాలా, టిబిఐ ప్రభుత్వంతో ఒప్పందం

>>ను ముందుకు తీసుకెళ్లడం, అందుకు ఏపీ యువతను సన్నద్ధం చేయడమే తమ లక్ష్యమన్నారు. పరిశ్రమలడిమాండ్, ప్రమాణాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ పై యూనివర్సిటీ ఆఫ్ ఇన్నోవేషన్ దృష్టి సారిస్తుందని మంత్రి లోకేష్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య వ్యవస్థను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్‌గ్లోబల్ చేంజ్(ı)తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం (లీవీగీ)పై సంతకం చేసింది. ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడం ఈ ఒప్పంద లక్ష్యమన్నారు.

## నందిగం సురేష్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

>> జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ ధర్మాసనం విచారణ జరిపింది. నందిగం సురేష్‌కు బెయిలిచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. నందిగం సురేష్ పిటిషన్‌పై తదుపరి విచారణ జనవరి 7కు వాయిదా వేసింది. 2020లో తుళ్లూరు మండలం వెలగపూడికి చెందిన ఎస్సీ మహిళ మరియమ్మ గత ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. తనకు వస్తున్న పెన్షన్‌ను నిలిపివేశారని, ఇళ్లు ఇస్తామని ఇవ్వలేదని అప్పటి సీఎం జగన్‌ను దూషించారు. ఈ క్రమంలో అప్పటి ఎంపీ నందిగం సురేష్ అనుచరులు మరియమ్మ ఇంటిపై దాడి చేశారు. ఈ ఘర్షణలో మరియమ్మ మరణించింది. అయితే దీనిపై అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరూ కూడా పట్టించుకోని పరిస్థితి. ఆ తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరియమ్మ కుమారుడు మంత్రి నారా లోకేష్‌ను కలిసి మరియమ్మ మృతి గురించిన వివరాలను, తాము ఇచ్చిన ఫిర్యాదును తెలియజేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా తుళ్లూరు పోలీసులు తాజాగా కేసు నమోదు చేశారు.

## పార్లమెంటు నిరవధికంగా వాయిదా

>> నేపథ్యంలో పార్లమెంటు సమావేశాలు శుక్రవారం ముగిసినట్లు ప్రకటించారు. అధికారిక సమాచారం ప్రకారం లోక్‌సభలో మొదటి సెషన్‌లో 5.37 గంటలు వృధా అయింది. రెండో సెషన్‌లో 1.53 గంటలు, మూడో ముగింపు సెషన్‌లో ఆశ్చర్యంగా 65.15 గంటలు విలువైన సమయాన్ని కోల్పోయినట్లు లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. లోక్‌సభ తొలిసెషన్‌లో ఏడు, రెండో సెషన్‌లో 15, మూడో సెషన్‌లో 20 సమావేశాలు జరిగాయి. తొలిసెషన్‌లో ఏడు గంటలు, రెండోసెషన్‌లో 33 గంటలు, మూడో సెషన్‌లో 21.7గంటలపాటు చర్చల్లో ఎంపిలు పాల్గొన్నారు. మరో వైపు రాజ్యసభ తొలిసెషన్‌లో 34.16 గంటల పాటు చర్చనడిచింది. రెండో సెషన్‌లో చర్చా సమయం 115.21 గంటలకు పెరిగింది. అయితే మూడో సెషన్‌లో చర్చాసమయం 62 గంటల కనిష్టస్థాయికి పడిపోయింది. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి కిరణ్‌రిజిజు మాట్లాడుతూ లోక్‌సభలో కేవలం 54.5 శాతం మాత్రమే ఉత్పాదకత వచ్చిందని, రాజ్యసభలో అయితే కనిష్టంగా 40శాతం మాత్రమే ఉత్పాదకత ఉన్నదని తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేసారు. ప్రతిపక్ష పార్టీల నాయకులకు పదేపదే విజ్ఞప్తులు చేసామని, సభా కార్యక్రమాలు సజావుగా సాగేందుకు సహకరించాలని కోరినా సహకారం లేదన్నారు. నూరుశాతం ఉత్పాదకత సాధిస్తేనే లక్ష్యాలు సాధించినవారం అవుతామన్నారు. కాగా శుక్రవారం కూడా పార్లమెంటు వద్ద ఇండియా కూటమి నేతలు నిరసనప్రకటించారు. విపక్షనేతల నిరసనకు పోటీగా ఎన్డీయే కూటమి నాయకులు సైతం ప్లకార్డులతో నిరసనలకుదిగడంతో స్పీకర్‌ఓంబిర్లా సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## డోలీ మోతలకు ఇక స్వస్తి!

>> రహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సిరివర గ్రామానికి వెళ్ళే రహదారి మీదుగా చిలకమండంగి సమీపం వరకు నడిచి అక్కడ గిరిజనులతో మాట్లాడారు. అనంతరం బాగుజాలలో ఏర్పాటు చేసిన గిరిజనులతో ముఖాముఖి గా ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకే తాను ఇక్కడికి వచ్చానన్నారు. గత ప్రభుత్వం గిరిజనులకు రహదారులను ఏర్పాటు చేయలేక పోయిందని ఆయన విమర్శించారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో గిరిజన సమస్యలపై మాట్లాడానని తెలిపారు. గిరిజన అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధులు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. అలాగే గిరిజన యువతలో నైపుణ్యతను గుర్తించి వారికి అవసరమైన ఉపాధి అవకాశాలు ఏడాదిలోగా కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. తాను అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలతోనే మమేకమవుతున్నానని పేర్కొన్నారు. ఈ ప్రకృతి అందాల మధ్య సహజ వాయువులను పీలుస్తూ మీరు జీవిస్తున్న విధానంపై తనకు ఈర్ష్య కలుగుతోందని ఆయన వ్యాఖ్యానించారు. ఇక్కడ ప్రకృతి చూశాక ఇక్కడే ఇల్లు కట్టుకుని నివసించాలని అనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన స్త్రీ, శిశు శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రుణం రూ.6,800 కోట్లు

>> నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పటికే రాజధాని అమరావతికి హడ్కో ద్వారా 11 వేల కోట్ల రూపాయలు, జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ నుంచి 5 వేల కోట్ల రూపాయలు రుణాలు తీసుకోవడానికి సీఆర్‌డీఏకి ప్రభుత్వం అనుమతిచ్చింది. రాజధాని అమరావతిని మూడేళ్లలో పూర్తి చేస్తామని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొద్ది రోజుల క్రితమే తెలిపారు. దీనికి సంబంధించి వచ్చే జనవరికి 62 వేల కోట్ల రూపాయలతో టెండర్లు పిలుస్తామని తెలిపారు. అమరావతి నిర్మాణానికి నిధులు ఇస్తామని గతంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటన చేసింది. ప్రపంచ బ్యాంకు, ఏడీబీల ద్వారా నిధులు సమకూరుస్తామని చెప్పింది. ఈ 2 సంస్థల ద్వారా 13 వేల 500 కోట్ల రూపాయల నిధులు సమకూర్చుతామని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే రుణం ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంకు ఆమోదం తెలిపింది. అమరావతి సమగ్ర, స్థిరమైన అభివృద్ధికి మద్దతిస్తున్నట్లు ప్రపంచ బ్యాంకు ప్రకటించింది. దేశంలో 2050 నాటికి పట్టణ జనాభా 95 కోట్లకు చేరుతుందని, పట్టణ పరివర్తనకు అమరావతి అద్భుతమైన మోడల్ అని కొనియాడింది.

## 48 గంటలు భారీ వర్షాలు

>>విశాఖపట్నం పోర్టులలో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని హెచ్చరించింది. ఇదిలా ఉండగా ఉత్తరాంధ్రలో పలు ప్రాంతాలలో భారీ వర్షాలకు ఇళ్లు, చెట్లు నేలకూలుతున్నాయి. 24 గంటల్లో విశాఖ జిల్లాలో 387. 6 మిల్లీమీటర్ల వర్షం పాతం నమోదయింది. విశాఖ జిల్లాలోని అనంతపురంలో 47. 8 మిల్లీమీటర్లు, పెదగంట్యాడలో 42. 6, ములగాడలో 39. 4, భీమిలిలో 39. 2, గాజువాకలో 36. 4, పద్మనాభంలో 35. 6, మహారాణి పేటలో 35. 2, విశాఖ గ్రామీణ ప్రాంతంలో 32. 6, పెందుర్తి 27. 8, గోపాలపట్నంలో 26. 8, సీతమ్మదారుల 24.2 మీటర్ల వర్షపాతం నమోదయింది. ఇదిలా ఉండగా అల్పపీడన ప్రభావం వలన విశాఖలోని సముద్ర తీరం అల్లకల్లోలంగా ఉంది. పెద్ద ఎత్తున కెరటాలు ఒడ్డుకు చేరడంతో శుక్రవారం గోకుల్ పార్కు వద్ద ఉన్న బీచ్ రక్షణ గోడ చాలా వరకు దెబ్బతింది.

## విజయసాయికి ఇడి నోటీసులు

>> ఏపీ సీఐడీ కూడా చర్యలు వేగవంతం చేసింది. తమ ఎదుట విచారణకు హాజరుకావాలని శరత్‌చంద్రారెడ్డికి నోటీసులిచ్చింది. తర్వాతి దశలో మిగతా నిందితులకు నోటీసులిచ్చి విచారణకు పిలిచేందుకు సిద్ధమవుతోంది. వైకాపా ప్రభుత్వం హయాంలో నాటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కుట్ర మేరకు అక్రమ కేసులు పెడతామని అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని బెదిరించి భయపెట్టి ఒత్తిడి చేసి కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్‌లోని రూ.2500 కోట్ల విలువైన వాటాలనుసాయి రూ.494 కోట్లకు కాకినాడ సెజ్‌లోని రూ.1109 కోట్ల విలువైన వాటాలను రూ.12 కోట్లకు బలవంతంగా అరబిందో సంస్థకు బదలాయించుకున్నారనే ఫిర్యాదుపై సీఐడీ ఇటీవల కేసు నమోదు చేసింది. మొత్తంగా రూ.3 వేల కోట్ల మేర దోచుకున్నారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది.

## వాణిజ్య పన్నుల నోటీసులు

>> కంటే ఎక్కువగా నోటీసులు జారీ అయ్యాయి. రిటర్నుల కొర్రీలపై 5వేలు, ఆడిటింగ్‌లో గుర్తించిన లోపాలకు సంబంధించి 1500 వ్యాపారస్తులకు నోటీసులు పంపారు. సుమారు 1000 సంస్థల ప్రదేశాలను నేరుగా తనిఖీ చేయనున్నారు. ఎక్కువ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ చూపించి రిజిస్ట్రేషన్‌లను రద్దుచేసుకున్న సంస్థలు అనుమానిత వివరాల నమోదు, వివిధ మార్గాల్లో వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఈ తనిఖీలు జరగనున్నాయి. అధికారులకు ఆడిటింగ్ నిర్వహణకు 75 రోజులు, స్క్రూటినీకి 75 రోజులు, తనిఖీలకు 45 రోజుల చొప్పున వాణిజ్య పన్నులశాఖ కాల వ్యవధిని నిర్ణయించింది. డివిజన్ల పరిధిలో పనిచేసేవారే ఏకకాలంలో నోటీసుల జారీకి అనుగుణంగా తక్కువ వ్యవధిలో విధులు నిర్వహించాల్సి రావడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మరోవైపు నోటీసుల జారీవ్యాపారస్తుల్లో ఆందోళన కలిగిస్తోంది. కొన్ని నోటీసులు రెండు మూడు ఆర్థిక సంవత్సరాలకు సంబంధించినవి కూడా ఉన్నాయి. నోటీసుల జారీతో రెండురోజుల నుంచి వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాల్లో హడావుడి నెలకొంది.

## చౌతాలా కన్నుమూత

>> ధ్యాయ నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన కేసులో 2013లో దోషిగా తేలారు. దీనితో ఆయనకు పదేళ్ల శిక్ష పడింది. 2021లో ఆయన తీహార్ జైలునుంచి విడుదలయ్యారు. చౌతాలా మృతికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, హరియానా మాజీ సీఎం కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు భూపిందర్‌సింగ్‌హుడా సంతాపం ప్రకటించారు. చౌతాలతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. హర్యానా ప్రభుత్వం మూడురోజులు సంతాపదినాలు ప్రకటించింది. శనివారం ప్రభుత్వ సెలవుగా ప్రకటించింది. దివంగతనేతకు గౌరవసూచకంగా సెలవు ప్రకటించినట్లు తెలిపారు. ఓంప్రకాష్‌కు తేజ్‌ఖర్రా రైతు క్షేత్రంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరుగుతాయి. ఆయన సొంత జిల్లా సిర్సాలో ఆయనకు వ్యవసాయ క్షేత్రంఉంది. ఐదుసార్లు హర్యానా సిఎంగా పనిచేసిన చౌతాలా 89వ యేట కన్నుమూసారు.

## 'జమిలి' జెపిసిలో విజయసాయి

**విశాఖపట్నం, డిసెంబరు 20, ప్రభాతవార్త :** దేశంలో జమిలి ఎన్నికలను నిర్వహించేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల సవరణల బిల్లుపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించేందుకు సంయుక్త పార్లమెంటరీ కమిటీ( జేపిసి )లో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డికి స్థానం లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేపీసీలో తాను ఒక సభ్యునిగా బాధ్యతమైన సేవలు అందిస్తానన్నారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని మరింత బలపరిచే విధంగా, పరిపాలన నైపుణ్యతను పటిష్టపరిచే కార్యాచరణలో తాను భాగస్వామిని కావటం గర్వంగా ఉందన్నారు.జేపీసీ ముందున్న కార్యాచరణకు ఒకప్రజాప్రతినిధిగా తన వంతు సహకారం అందిస్తానని విజయసాయి వెల్లడించారు.



శుక్రవారం ధాన్యం తేమశాతం అంచనా వేసే పరికరాన్ని పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు

# రైతు క్షేమమే అజెండా

>> కోస్తే ఎకరానికి రూ. 6వేలు కోతకు, మరో రూ. 6వేలు కుప్ప వేయడానికి అయ్యేదని రైతు తెలిపారు.తొలకానికి మరో రూ. 3 వేలు ఖర్చు అయ్యేదని అన్నారు. ఈ లెక్కన అన్ని కలుపుకుని మనుషుల ద్వారా వ్యవసాయం చేస్తే రూ. 25వేలు దాకా ఖర్చు వచ్చేదని చెప్పారు. ధాన్యం డబ్బుల్లో కోత లేదు.. డబ్బులు కరెక్టుగానే వస్తున్నాయని చెప్పారు. ఇప్పుడు ఉన్న వ్యవస్థ బాగానే పనిచేస్తోందని అన్నారు. కోత మిషన్లు బయటనుంచి వస్తున్నాయని వివరించారు. ప్రొక్యూర్మెంట్‌కు షెడ్యూలింగ్ మొత్తం ఒకటిగా లేదా వేర్వేరుగా పంట కోత కోస్తే పార్ట్ షెడ్యూలింగ్ ఇస్తామని సీఎం చంద్రబాబుకు సేవాకేంద్రం సిబ్బంది వివరించారు. రైతుకు దిగుబడి ఎంత వస్తుందో కూడా నమోదు కావాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఎవరి దగ్గరైనా బాగా పంట పండితే సాగు పద్ధతులు ఏంటో తెలుసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరి పంట వేసే రకం తినగలిగేది అయి ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. టెక్నాలజీని ఉపయోగించుకొని ఏ గ్రామంలో ఎంత ప్రొడెక్టివిటీ వచ్చిందో చెప్పాలని అన్నారు. ధాన్యం తేమశాతాన్ని ఎలా గణిస్తారో స్వయంగా సీఎం చంద్రబాబు పరిశీలించారు. సీజన్ ముందు అన్ని మిషన్లను తేమ విషయంలో క్యాలిబ్రేట్ చేస్తామని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. మళ్ళీ,మళ్ళీ చెబుతున్నా ధాన్యం సేకరణలో ఎక్కడా తప్పు జరగడానికి వీల్లేదు, తేమశాతంలో కచ్చితత్వం ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే అకౌంట్లో డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు. వ్యవసాయంలో యాంత్రీకరణ పెరిగితే రైతులకు శ్రమ తగ్గడంతో పాటు ఉత్పత్తిని పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. పెట్టుబడి తగ్గించి రైతులను అప్పుల ఊబి నుండి బయటకు తీసుకొచ్చి ఉపశమనం కలిగించడంతో పాటు ఆదాయం పెంచాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ తనిఖీల్లో రైతుల నుంచి ధాన్య సేకరణ ఎలా చేస్తున్నారో సీఎంకు రైతు సేవాకేంద్రం సిబ్బంది వివరించారు. అనంతరం తాము ధాన్యం ఎలా అమ్ముతున్నది సీఎంకు రైతులు వివరించారు. గతేడాది కంటే ఈ ఏడాది పంట ఎక్కువగా వచ్చిందని, మిషన్ కోత వల్ల ఎకరానికి అయిదారు వేలు కలిసి వచ్చిందని రైతులు చెప్పారు. కోసిన గడ్డిని బయోఫ్యూయల్ ప్లాంట్ వాళ్ల తీసుకుంటే మరో రూ.5 వేల వరకూ వస్తుందని రైతులకు సీఎం తెలిపారు. ధాన్యం కొన్న 48 గంటల్లోనే డబ్బులు జమ అవుతున్నాయా అని సీఎం అడగ్గా...డబ్బులు కరెక్టుగానే వస్తున్నాయని రైతులు సమాధానమిచ్చారు. ప్రొక్యూర్మెంట్‌కు షెడ్యూలింగ్ మొత్తం ఒకటిగా లేదా... వేర్వేరుగా పంట కోత కోస్తే పార్ట్ షెడ్యూలింగ్ ఇస్తామని సిఎంకు సేవా కేంద్రం సిబ్బంది వివరించారు. సాగు చేస్తున్న పొలాన్ని బట్టి రైతుకు దిగుబడి ఎంత వస్తుందో కూడా నమోదు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. అనంతరం ధాన్యం తేమశాతాన్ని ఎలా గణిస్తారో స్వయంగా సీఎం చంద్రబాబు పరిశీలించారు. తేమశాతంలో సేవాకేంద్రం వద్ద ఎంత రీడింగ్ వస్తే మిల్లులో కూడా అంతే రావాలని, మార్పు వస్తే చర్యలు తీసుకుంటామని సీఎం అన్నారు. రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం తేమశాతం పరిశీలించిన అనంతరం మిల్లుకు చేరిన వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు వేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నాం. ఒకరోజు ముందుగానే రైతులకు ధాన్యం డబ్బులు ఇస్తే మరింత సంతోషిస్తారు. క్షేత్రస్థాయిలోకి నేను వచ్చింది రైతులతో మాట్లాడటానికే. మీ సూచనలు, సలహాలు కూడా తీసుకునేందుకు వచ్చాను. ఏ పంట పండిస్తే ఎక్కువ ఆదాయం వస్తుందో రైతులు ఆలోచించుకోవాలి. భూమి, వాతావరణ పరిస్థితులు అంచనా వేసుకుని పంట సాగు చేయాలి. నీళ్ల సరైన సమయంలో ఇవ్వక పోవడంతోనే రైతులు నష్టపోతున్నారు. అకాల వర్షాలతో అప్పులపాలవుతున్నారు. గత 5 సంవత్సరాలు కాలువల్లో పూడిక తీయలేదు. పట్టిసీమ ద్వారా సకాలంలోనే వరినాట్లకు నీరందిస్తాం. వ్యవసాయం మన సంస్కృతి, వ్యసనం. రైతుకు ఒక్కరోజు పొలం చూడక పోయినా నిద్రరాదు. సొంత భూమిలో చేసినా, కౌలుకు చేసినా రైతులకు ఆదాయం రావాలి. ధాన్యం ఆరబెట్టేందుకు రైతులు కోరిన విధంగా డ్రయర్ మిషన్లు పొలం వద్దకే పంపే ఏర్పాటు చేస్తాం అని సీఎం సీఎం అన్నారు. కాలువలపై ఎంక్రోచ్ మెంట్ ఉండటం వల్ల నీరు సరిగా రావడం లేదని అధికారులు సీఎంకు తెలపగా... వాటిని తీసేయాలని ఆదేశాలు జారీ చేశారు. రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం తేమశాతం పరిశీలించిన అనంతరం మిల్లుకు చేరిన వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు వేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నాం. అనంతరం రైతులకు సీఎం చంద్రబాబు టార్పాలిన్ పరదాలు పంపిణీ చేశారు. రైతుల ధాన్యం కళ్లం దగ్గర నుంచి మిల్లుకు చేరే విధానాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన మిల్లులో దాన్యంలోని తేమశాతం లెక్కింపును పరికరం ద్వారా స్వయంగా పరిశీలించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్, కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర కార్మిక కర్మాగారాలు బాయిలర్లు, వైద్య బీమా సేవలు శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, పెనమలూరు, పామర్రు, గుడివాడ, పెడన నియోజకవర్గాల శాసనసభ్యులు బోడె ప్రసాద్, వర్ల కుమార్ రాజా, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కార్యదర్శి వీర పాండ్యన్, కమిషనర్ జిలాని, రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారిణి వి పార్వతి, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ డి షర్మిల, జిల్లా మేనేజర్ పద్మ దేవి, తదితర శాఖల అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వీరయ్య పిన్నమనేని, రైస్ మిల్ యజమాని వి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 21-12-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
షష్ఠి మ.12.22
పుబ్బ తె.6.13
వర్జ్యం : మ.12.35-2.21
దు.ఉ.6.41-8.13
శుభసమయం : ఉ.8.10-8.40,
2) సా.3.35-4.20
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** మీ పరిధులు మరింతగా విస్తరిస్తారు. అదే స్థాయిలో ఫలితాలు సాధిస్తారు.

**వృషభం :**వివిధ రకముల వృత్తుల వారికి, వ్యాపారస్థులకు వ్యక్తిగత నైపుణ్యమును నిరూపించుకొంటారు.

**మిథునం:** చెవి, ముక్కు, గొంతు సంబంధిత ఇబ్బందులు ఏర్పడతాయి. ఋణబాధలు తప్పవు.

**కర్కాటకం :** ఇరువర్గములతో సఖ్యత మంచిది కాదని తెలిసినా పరిస్థితుల ప్రాబల్యానికి లోబడరు.

**సింహం:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కన్య :** ప్రత్యర్థులు మీపై వేసే ఎత్తులను చిత్తు చేయగలుగుతారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**తుల :** ఆభరణాలు, స్థలాలు కొనుగోలు యత్నాలు సాగిస్తారు. ఉన్నత ఉద్యోగావకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** మిత్రుల కష్టాలను కూడా మీవిగా భావించి కష్టపడతారు. పోటీ పరీక్షలలో విజయం.

**ధనుస్సు:** వ్యాపారపరమైన చర్చలు ఊపందుకుంటాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మకరం:** అంతంత మాత్రముగానే ఉన్న పరిచయములను గట్టిపరుచుకునే యత్నాలు ఫలిస్తాయి.

**కుంభం:** మిత్రుల నుండి మందలింపులను ఎదుర్కొంటారు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**మీనం :** రానిబాకీ వసూలు తలకు మించిన భారం అవుతుంది. వివాహ యత్నాలు ఫలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## తాడిపత్రి మునిసిపాలిటీకి గోల్డ్‌మెడల్

>> ఎస్‌పిడిసిఎల్ సిఎండి పాతశెట్టి, రాష్ట్ర ఎనర్జీ కన్వెన్షన్ మిషన్ సిఇఒ బిఎవిపి కుమార్‌రెడ్డి చేతుల మీదుగా గోల్డ్‌మెడల్ అవార్డును తాడిపత్రి మున్సిపల కమిషనర్ శివరామకృష్ణ అందుకున్నారు. వీధి దీపాలు, నీటి సరఫరా, మోటర్ల ఉపయోగంలో విద్యుత్ ఆదా చేసినందుకు ఈ గోల్డ్‌మెడల్ అవార్డు దక్కింది. ఈ అవార్డు పొందినందుకు మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బందికి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిలు శుభాకాంక్షలు తెలియచేశారు. అవార్డు రావడానికి సహకరించిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మీ అందరి సహకారంతో మరింత అభివృద్ధి వైపు అడుగులు వేసేందుకు ఈ అవార్డు మరింత ఉత్తేజాన్ని నింపిందన్నారు. మరింత కష్టపడి తాడిపత్రి మున్సిపాలిటీని దేశవ్యాప్తంగా ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని జె.సి పిలుపునిచ్చారు.

## THE GOVERNMENT OF BODOLAND

Results of 20/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 894818
2nd Prize Rs.7000/- 60986
3rd Prize Rs.3500/-
01063 03846 07556 21447 28315
36796 56114 75227 80076 80788
4th Prize Rs.200/-
0500 2065 3888 5077 6116
6261 7620 8067 9259 9355
5th Prize Rs.100/-
1376 1974 1992 2946 6050
7471 7662 7703 8047 9182
6th Prize Rs.50/-
0018 2148 3855 5832 6980 8643
0043 2160 4094 5858 7119 8659
0132 2181 4213 5911 7161 8794
0331 2182 4235 5931 7203 8795
0393 2606 4398 6080 7241 8842
0548 2671 4448 6290 7327 8895
0662 2798 4559 6352 7448 8982
0679 2815 4645 6363 7586 9012
0717 2835 4725 6374 7651 9014
0970 2919 4756 6435 7797 9323
0971 3018 4779 6535 7881 9558
1404 3026 4794 6612 8062 9707
1493 3215 4795 6822 8144 9725
1591 3312 5113 6889 8187 9823
1647 3436 5495 6927 8214 9902
1879 3763 5538 6939 8512
2032 3852 5659 6956 8609

SINGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 366507
2nd Prize Rs.7000/- 42104
3rd Prize Rs.3500/-
01272 09735 09983 11877 29278
34880 58076 58206 76652 85955
4th Prize Rs.200/-
1435 2907 2986 3840 4527
7064 7938 8207 9185 9441
5th Prize Rs.100/-
0770 1385 3595 4784 5290
6405 7461 8771 9128 9554
6th Prize Rs.50/-
0023 1495 2935 4179 5766 8371
0026 1497 3012 4250 5947 8584
0121 1554 3064 4586 6107 8656
0132 1558 3104 4609 6363 8824
0221 1561 3150 4739 6941 9079
0245 1771 3208 4742 7051 9081
0830 2109 3297 4887 7117 9168
0853 2112 3384 4902 7214 9208
0920 2143 3462 4905 7296 9439
0962 2234 3628 5074 7411 9465
1043 2364 3635 5171 7748 9499
1146 2407 3700 5341 7777 9515
1190 2449 3776 5436 7836 9649
1277 2526 3822 5563 7842 9874
1460 2894 3964 5620 8072 9891
1488 2908 4033 5674 8104
1489 2927 4082 5753 8222

KUIL SERIES Dr No:25
1st Prize Rs.100000/- 410489
2nd Prize Rs.7000/- 35969
3rd Prize Rs.3500/-
02273 02949 14693 19009 25431
31884 57331 58077 58647 65138
4th Prize Rs.200/-
1169 2462 4076 4941 5755
6134 6907 7194 7477 7864
5th Prize Rs.100/-
0797 2673 4050 4903 5042
5861 5863 7253 7833 8999
6th Prize Rs.50/-
0018 1292 2778 4542 7006 8574
0049 1419 2902 4765 7144 8696
0100 1598 2994 5047 7196 9017
0152 1615 3398 5173 7241 9095
0184 1832 3457 5197 7392 9103
0203 1842 3591 5299 7412 9139
0205 1909 3606 5370 7471 9140
0264 1946 3641 5476 7482 9179
0332 1976 3749 5565 7694 9216
0397 2077 3807 5704 7755 9260
0595 2244 3918 6160 7834 9277
0618 2251 3997 6185 7904 9395
0853 2266 4063 6299 8103 9591
0872 2272 4178 6332 8133 9766
0886 2382 4285 6384 8169 9790
0942 2433 4325 6454 8239
1168 2675 4409 6684 8347

ROSA SERIES Dr No:25
1st Prize Rs.100000/- 224482
2nd Prize Rs.7000/- 94127
3rd Prize Rs.3500/-
06629 19514 38251 54376 68629
69652 76098 93351 94115 99133
4th Prize Rs.200/-
2704 2933 3413 3706 4359
4436 5339 7342 7546 9126
5th Prize Rs.100/-
2177 2267 4294 5208 5914
6244 8383 9458 9899 9984
6th Prize Rs.50/-
0080 1438 3081 4634 7056 8886
0149 1532 3136 4756 7181 8937
0213 1558 3223 4821 7188 8998
0373 1589 3400 5007 7208 9106
0395 1699 3401 5101 7293 9312
0442 1707 3735 5167 7584 9361
0464 1799 3783 5302 7843 9364
0515 1908 3863 5634 7926 9479
0657 1953 3974 5655 8322 9521
0738 2320 4213 5750 8395 9654
0763 2400 4366 5921 8538 9717
0922 2452 4457 5926 8561 9747
0988 2546 4485 5975 8604 9831
1153 2627 4492 6339 8661 9834
1174 2786 4498 6589 8773 9849
1210 2979 4628 6708 8803
1415 3004 4630 6959 8818

DEAR SERIES Dr No:25
1st Prize Rs.100000/- 765396
2nd Prize Rs.7000/- 75298
3rd Prize Rs.3500/-
02039 13352 21149 22902 35909
48917 54349 56522 62214 85480
4th Prize Rs.200/-
3343 3500 4036 4453 4863
6754 7970 8695 9763 9994
5th Prize Rs.100/-
0345 1455 1915 3011 4591
4976 8108 8274 8962 9416
6th Prize Rs.50/-
0210 2770 4001 5521 6806 8537
0249 2778 4006 5528 7231 8577
0269 2927 4513 5548 7291 8586
0311 2934 4523 5611 7336 8750
0376 3032 4538 5640 7389 8818
0401 3195 4840 6050 7627 8871
0461 3225 4859 6085 7668 9394
0629 3345 4989 6149 7690 9500
1295 3351 5079 6199 7764 9539
1465 3377 5086 6351 7877 9540
1903 3478 5111 6356 7890 9553
1947 3561 5183 6445 7977 9649
2026 3577 5214 6490 8019 9835
2313 3647 5254 6604 8336 9836
2342 3665 5368 6608 8340 9876
2381 3920 5390 6674 8388
2519 3948 5465 6700 8421

THANGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 132112
2nd Prize Rs.7000/- 85709
3rd Prize Rs.3500/-
01514 17643 39599 39731 54215
56085 56304 63420 79870 87686
4th Prize Rs.200/-
0103 1337 2678 2971 4365
5393 5409 6711 6933 7357
5th Prize Rs.100/-
0022 1652 3728 3942 5394
5766 6095 6418 7093 9351
6th Prize Rs.50/-
0041 1562 3366 5584 7759 8998
0134 1602 3379 5624 7950 9037
0166 1605 3447 5672 7978 9246
0181 1733 3491 5794 8265 9308
0224 1745 3899 5842 8312 9326
0248 1765 4011 6231 8320 9371
0278 1907 4247 6408 8357 9384
0282 1961 4299 6667 8362 9394
0399 2239 4328 6749 8450 9395
0491 2343 4446 6768 8494 9584
0630 2367 4453 6821 8525 9842
0739 2408 4526 7124 8671 9896
0742 2432 4616 7153 8713 9905
0827 2726 4656 7231 8756 9938
0852 3113 4660 7373 8796 9941
1283 3317 4708 7374 8897
1472 3328 4957 7721 8990

## THE GOVERNMENT OF BODOLAND

Results of 20/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 682351
2nd Prize Rs.7000/- 42802
3rd Prize Rs.3500/-
03783 25971 41424 42933 49442
57888 63941 68929 96477 99367
4th Prize Rs.200/-
0295 0542 2321 3672 4606
4856 5706 5964 9313 9475
5th Prize Rs.100/-
0861 1811 5504 6963 7119
7537 8506 8600 9246 9574
6th Prize Rs.50/-
0026 1189 2640 4207 6372 8011
0047 1283 2707 4356 6706 8078
0091 1295 2893 4457 6738 8084
0175 1391 2897 4643 6753 8162
0233 1414 3036 4695 6892 8493
0321 1846 3050 4781 7002 8521
0451 1871 3087 4853 7102 8529
0499 1978 3209 5264 7168 8876
0531 2029 3212 5401 7222 9022
0625 2051 3254 5404 7240 9119
0643 2137 3338 5439 7295 9169
0768 2179 3682 5500 7451 9360
0802 2227 3708 5505 7675 9412
0863 2303 3879 5531 7692 9624
0954 2327 4138 5559 7837 9976
1014 2562 4149 5624 7986
1144 2613 4190 5897 7988

NALLANERAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 398780
2nd Prize Rs.7000/- 88356
3rd Prize Rs.3500/-
16482 24038 27002 32128 49064
66522 67684 85906 95535 98546
4th Prize Rs.200/-
0721 1908 2643 4645 5071
5205 5324 5471 5984 8548
5th Prize Rs.100/-
0037 0844 0970 1354 2164
2674 3132 5660 7835 8472
6th Prize Rs.50/-
0083 2005 3487 6009 7796 9060
0224 2199 3559 6052 7857 9092
0274 2239 4023 6236 8068 9288
0637 2280 4544 6320 8156 9296
0720 2335 4703 6616 8261 9317
0754 2428 4812 6862 8345 9429
0943 2442 4824 6901 8503 9444
1012 2545 4905 6916 8522 9484
1093 2713 5095 7001 8527 9500
1132 2813 5129 7184 8543 9547
1261 2822 5149 7236 8618 9594
1412 2934 5171 7306 8622 9599
1708 3135 5353 7356 8683 9722
1795 3206 5464 7440 8761 9774
1821 3245 5795 7563 8846 9965
1826 3277 5876 7588 8938
1930 3341 5949 7613 9002

KUMARAN SERIES Dr No:25
1st Prize Rs.100000/- 225203
2nd Prize Rs.7000/- 57482
3rd Prize Rs.3500/-
09174 39586 54813 57871 58810
64233 70338 85465 87277 89192
4th Prize Rs.200/-
0287 0840 0903 1174 2487
3456 7046 7251 7727 8842
5th Prize Rs.100/-
0758 1741 2266 3565 3898
4992 6845 7063 7202 9508
6th Prize Rs.50/-
0073 1513 3398 4973 6711 8900
0085 1642 3468 5032 6881 8970
0117 1677 3594 5192 7055 9050
0159 2044 3812 5213 7081 9070
0168 2137 3965 5225 7220 9206
0315 2160 4259 5237 7456 9236
0335 2471 4295 5503 7765 9312
0683 2576 4357 5542 7848 9373
0693 2658 4431 5799 7938 9396
1014 2677 4547 6027 7946 9478
1156 2726 4700 6041 8012 9584
1163 2830 4710 6055 8263 9745
1280 2835 4754 6152 8300 9789
1312 2919 4777 6241 8406 9886
1352 2925 4805 6256 8429 9972
1459 3034 4877 6326 8490
1484 3115 4936 6332 8675

VISHNU SERIES Dr No:25
1st Prize Rs.100000/- 936362
2nd Prize Rs.7000/- 67286
3rd Prize Rs.3500/-
14403 17040 21001 34305 48583
71795 74754 76054 91863 95671
4th Prize Rs.200/-
1059 2030 2216 3311 3622
6667 6720 8365 9083 9510
5th Prize Rs.100/-
0288 1481 1824 1857 1898
3375 4795 4895 5857 7528
6th Prize Rs.50/-
0029 1396 3367 5001 7273 8767
0151 1459 3376 5017 7491 8808
0181 1472 3413 5103 7514 8832
0322 1754 3570 5346 7574 8838
0478 2086 3754 5416 7874 8917
0495 2109 4088 5507 7932 9005
0625 2146 4112 5587 8251 9117
0837 2243 4124 5696 8331 9147
0887 2458 4129 5989 8340 9275
0927 2782 4138 6239 8370 9452
1020 2818 4170 6514 8380 9515
1029 2964 4177 6580 8402 9556
1178 3085 4492 6607 8417 9680
1190 3137 4516 6670 8448 9711
1220 3194 4576 6892 8495 9800
1317 3334 4609 7026 8663
1359 3355 4899 7234 8700

SWARNALAXMI SERIES Dr No:25
1st Prize Rs.100000/- 468399
2nd Prize Rs.7000/- 79828
3rd Prize Rs.3500/-
13268 24204 35824 46486 57414
68754 79527 81409 81871 92939
4th Prize Rs.200/-
0577 2728 2744 4517 4674
5358 6066 6491 7483 9044
5th Prize Rs.100/-
0603 1152 1755 1972 3521
4154 5585 6773 7507 9204
6th Prize Rs.50/-
0072 1649 3373 4822 7591 8759
0276 1738 3476 4909 7682 8968
0328 1807 3489 5198 7719 9002
0392 2105 3677 6506 7720 9021
0616 2124 3795 6610 7782 9124
0668 2132 3826 6617 7815 9165
0795 2237 3944 6659 7927 9178
0996 2262 4014 6689 7998 9221
1069 2280 4035 6830 8034 9254
1159 2480 4064 6887 8217 9463
1221 2500 4217 6984 8226 9545
1326 2565 4249 7360 8290 9599
1332 2775 4456 7394 8328 9672
1382 3108 4678 7426 8332 9941
1420 3113 4713 7453 8379 9967
1542 3199 4762 7490 8401
1597 3208 4813 7538 8480

LION SERIES Dr No:25
1st Prize Rs.100000/- 612663
2nd Prize Rs.7000/- 34337
3rd Prize Rs.3500/-
12200 12841 23298 23930 45419
45766 56505 67576 78631 89899
4th Prize Rs.200/-
2289 3480 4369 5263 5416
5610 5821 7780 8311 9235
5th Prize Rs.100/-
0031 0750 2224 4262 5796
6351 6589 6898 7836 8023
6th Prize Rs.50/-
0060 1158 2598 4967 7000 8609
0079 1398 3072 5173 7115 8918
0189 1416 3394 5223 7173 8974
0306 1429 3402 5308 7203 8995
0348 1573 3475 5357 7258 9051
0355 1729 3601 5581 7458 9075
0356 1776 3682 5593 7646 9270
0375 1819 3737 6179 7655 9416
0822 1884 3799 6284 7741 9483
0889 1979 3849 6375 7767 9535
0921 2187 3918 6420 7875 9581
0927 2462 4014 6429 7982 9629
0970 2500 4391 6435 8201 9668
0986 2505 4468 6538 8258 9886
0994 2531 4752 6617 8313 9976
1064 2555 4773 6791 8317
1074 2580 4810 6848 8343

21-12Pg3exHMNWJQERLK.qxd:21-12Pg3exHMNWJQERLK.qxd 1/1/02 7:45 AM Page 1



# రాష్ట్రానికి మరో వందేభారత్ రైలు

**విజయవాడ డిసెంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో రైలు ప్రయాణికులకు మరో శుభవార్త రైల్వే శాఖ తెలిపింది. మరో వందేభారత్ రైలు త్వరలో పట్టాలెక్కనుంది. అమరావతి రాజధాని ప్రాంతం నుంచి రాయలసీమ కనెక్టివిటీని పెంచే పనిలో ఉన్నారు. ఈ మేరకు విజయవాడ బెంగుళూరు మధ్య వయా అనంతపురం కొత్త వందేభారత్ రైలును నడపాలనే ప్రతిపాదనలు వచ్చాయి. ఈ సర్వీసును త్వరలోనే ప్రారంభించేదుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే అధికారిక ప్రకటన వస్తుంది అంటున్నారు. రాయలసీమ లో ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాలతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజల ప్రయాణాలకు ప్రయాణం సౌకర్యంగా ఉంటుందంటున్నారు.

# చేనేత చిరుగులను పట్టించుకోరా?

## వైఎస్సార్సీ నేత మిద్దెల హారి



సమావేశంలో మాట్లాడుతున్న చేనేత కార్మికుల నాయకులు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 20 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో చేనేతి పరిస్థితి దయనీయంగా మారిందని వైకాపా నేత మిద్దెల హరి ఆవేదన వ్యక్తం చేసారు. చేనేత అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరినట్లు వివరించారు. శుక్రవారం నగరి వీధిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆప్‌కో మాజీ డైరెక్టర్ ఎపియస్‌ఆర్‌టిసి మాజీ వైస్ చైర్మెన్ మిద్దెల హరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో 2025 యూనియన్ క్యాలండర్‌ను ముద్రించటానికి అలాగే చేనేత రంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. చేనేత రంగంలో కార్మికులు పెట్టుబడులకు తిప్పలు పడుతున్నారని హరి వివరించారు. నానాతిప్పలు పడి ఉత్పత్తి చేసిన వాటికి మార్కెటింగ్ సదుపాయాల్లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక ముడిసరకుల ధరల నియంత్రణ లేదన్నారు. తయారైన చేనేత వస్త్రాలకు తగిన గిట్టుబాటు ధరలేకపోవటంతో కార్మికులు పని లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రభుత్వం ప్రతినియోజకవర్గంలో మంగళగిరి తరహాలో వీవర్ శాలను ఏర్పాటు చేసి చేనేతలకు పని కల్పించటానికి పట్టు సబ్సీడీ ఆదరణ పథకం కింద పని ముట్లు పంపిణి, 50శాతం సబ్సీడీలతో బిసి ఎస్ సి కార్పోరేషన్ తరహాలో రుణాలు చేనేతలకు ఇప్పించేందుకు యువ నాయకుడు నారాలోకేష్ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకుడు అధ్యక్షుడు ఆకుల వాసు, ఉపాధ్యక్షుడు వెంకటముని, కార్యనిర్వాహాక కార్యదర్శి గుత్తి త్యాగరాజు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమల పవిత్రతకు భంగం కలిగించేలా రాజకీయ వ్యాఖ్యలు సహించం !

- బిఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్‌పై చట్టరీతా చర్యలు
- టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు



**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల పుణ్యక్షేత్రం తిరుమల ఆలయ పవిత్రతకు భంగం కలిగించినా, ప్రశాంతతను దెబ్బతీసేలా ఎవరైనా రాజకీయ వ్యాఖ్యలు చేస్తే చూస్తూ సహించేదిలేదని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు మరోసారి స్పష్టం చేశారు. గురువారం ఉదయం తిరుమలలో ఆలయం ముందు హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీనేత శ్రీనివాస్‌గౌడ్ రాజకీయ వ్యాఖ్యలు చేయడంతో సంచలనం కలిగించింది. దీనిపై సామాజికమాధ్యమాల వేదికగా టిటిడి ఛైర్మన్ నాయుడు స్పందించారు. తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రం, ఇది రాజకీయ వేదిక కాదని, రాజకీయంగా తిరుమలను వేదికగా చేసుకుంటే చర్యలు తప్పవని గతంలోనే నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్ వ్యాఖ్యలపై చర్యలకు వెనుకడుగువేయబోమని, కొండపై రాజకీయ వ్యాఖ్యలు చేస్తే ఎంతటివారైనా ఉపేక్షించబోమని , గౌడ్‌పై చర్యలకు ఆదేశించారు. మరీ ఈ ఘటనపై ఎలాంటి మలుపులు తిరుగుతాయో చూడాల్సిందే.

**- తొలిసమావేశంలోనే కీలక నిర్ణయం:** వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వచ్చి తమ కోర్కెలు చెప్పుకుని, కష్టాలు తీర్చమని సామాన్య భక్తుల నుండి వివిఐపిలు వేడుకోవడం పరిపాటి. తిరుమల పవిత్రతను కాపాడాలనే ఉద్దేశ్యంతో రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని దశాబ్ధకాలం క్రిందటే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి ప్రతిపాదనలు చేసింది. అయితే ఇది కార్యరూపాం దాల్చలేదు. గత దశాబ్ధంగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న ప్రజాప్రతినిధులు, రాజకీయనేతలు, ప్రముఖులు ఆలయం వెలుపల రకరకాల రాజకీయ వ్యాఖ్యలు చేయడం, ఆరోపణలతో ఆలయ పవిత్రతను మంటగలుపుతున్నారు. రాష్టంలో ఎన్‌డిఎ కూటమిలోని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండటంతో పవిత్రతను కాపాడూతామని, ఇక్కడ గోవింద నామస్మరణ తప్ప మరో పదం వినిపించకూడదని స్పష్టంగా ఆదేశించారు. టిటిడి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు(బిఆర్‌నాయుడు)నేతృత్వంలోని బోర్డు గతనెల 18న తొలిసమావేశంలోనే నిర్ణయం తీసుకుంది.

# గంజాయి అమ్మకం స్థావరాలపై పోలీసుల దాడులు

## రెండున్నర కిలోల గంజాయి స్వాధీనం.. 7 గురు అరెస్ట్ : కావలి డిఎస్పీ శ్రీధర్




**కావలి (నెల్లూరు), డిసెంబర్ 20, ప్రభాతవార్త :** గంజాయి అమ్మకాలను తుదముట్టించి యువతను కాపాడాలన్న సంకల్పంతో కావలి టూటౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వి.గిరిబాబు పోలీసుసిబ్బందితో గంజాయి స్థావరాలపై ఆకస్మికదాడులు నిర్వహించారు. 55వేల రూపాయాలపైచిలుకు విలువ కలిగిన రెండు కిలోల ఐదువందల ముప్పైగ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 7 మందిని అరెస్ట్ చేశారు. రెండు మోటార్ సైకిళ్లు, ఐదు సెల్‌ఫోన్స్ స్వాధీనపర్చుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కావలి డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో కావలి డీఎస్పీ పి.శ్రీధర్ వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాలమేరకు తన పర్యవేక్షణలో టూటౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గిరిబాబు సిబ్బందితో కలిసి గంజాయి అమ్మకాల స్థావరాలపై ఆకస్మికదాడులు నిర్వహించారు. ఇటీవల కాలంలో యువత, విద్యార్థులు గంజాయి తదితరవాటికి బానిసలై జీవితాలు నాశనం చేసుకుంటున్నారని డీఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. గంజాయిని పూర్తిస్థాయిలో తుదముట్టించాలని జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు పోలీసు నిఘావేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా కావలి పెద్దపవనిరోడ్డు పి.జి కళాశాల ఎదురుగా, వైకుంఠపురం రైల్వేబ్రిడ్జికింద గంజాయి అమ్మకందారులను నిఘావేసి వలపన్ని పట్టుకున్నారన్నారు. పశ్చిమగోదావరి జిల్లా దొరకొండ ప్రాంతంనుండి గంజాయి కొనుగోలు చేసినట్లు ముద్దాయిలు తెలిపారన్నారు. ఈ దాడుల్లో పట్టుబడ్డ 7 మంది గత కొంతకాలంగా గంజాయిని అక్ర మంగా కొనుగోలుచేయడం, అమ్మ డం వంటి చట్టవ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడుతూ అక్రమలాభాలు ఆర్జిస్తున్నారన్నారు. ప్రజలు, యువత ఆరోగ్యానికి హానికల్గించే చర్యలకు పాల్పడుతున్నారన్నారు. గంజాయిని పూర్తిస్థాయిలో అరికడతామని డీఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. గంజాయిని అక్రమంగా అమ్ముతూ యువతను బానిసలుగా చేస్తున్న 8 మందిని గుర్తించగా, వారిలో 7 మందిని అరెస్ట్‌చేయడం జరిగిందని కావలి డీఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. కావలి పి.జి కళాశాల ఎదురుగా పెద్దపవని రోడ్డులో నివసిస్తున్న షేక్.మస్తానమ్మ, అదే ప్రాంతంలో నివసిస్తున్న షేక్.గౌస్‌బాషా, వైకుంఠపురంలో నివసిస్తున్న షేక్.మీరాబీ, లింగసముద్రం మండలం అన్నెబోయినపల్లి గ్రామానికి చెందిన దగ్గు చిన్నఅబ్బయ్య, ప్రకాశంజిల్లా నేకునాంపురం గ్రామానికి చెందిన కారంశెట్టి సుధాకర్, పొన్నలూరు మండలం మాలేపాడు గ్రామానికి చెందిన షేక్.గౌస్‌బాషా, అదే గ్రామానికి చెందిన షేక్.రసూల్‌బీలను అరెస్ట్‌చేయడం జరిగిందన్నారు. తూర్పు గోదా వరిజిల్లా కొటానందూరు మండలం, దొరకొండ గ్రామానికి చెందిన గంజాయి సరఫరా చేసిన వ్యక్తిని గుర్తించడం జరిగిందన్నారు. వీరితోపాటు రెండుకిలోల ఐదువందల ముప్పైగ్రాముల గంజాయిని స్వాధీనపర్చుకున్నామన్నారు.

# మార్చినెల శ్రీవాణి, ఎస్ఇడి దర్శనాల విడుదల తేదీలో మార్పు

## -23న వైకుంఠద్వార దర్శనాల టిక్కెట్లు

**తిరుమల,డిసెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని మరింత సులభంగా దర్శించుకునేందుకు 90రోజుల ముందు ఆన్‌లైన్‌లో విడుదల చేసే రానున్న మార్చినెల శ్రీవాణి, ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్ల విడుదల తేదీల్లో టిటిడి మార్పుచేసింది. రానున్న జనవరి నెల 10నుండి 19వతేదీ వరకు తిరుమల ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి శ్రీవాణి, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు విడుదల చేస్తుండటంతో మార్చినెల కోటా టిక్కెట్లు విడుదలలో మార్పుచేసినట్లు టిటిడి తెలిపింది. జనవరిలో వైకుంఠద్వార దర్శనాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు ఈనెల 23వతేదీ ఉదయం 11గంటలకు, ఎస్ఇడి టిక్కెట్లు 24వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తున్నారు. ఈ కారణంగా మార్చినెల ఆన్‌లైన్‌లో దర్శనాల టిక్కెట్లు విడుదల తేదీలు మార్పుచేసింది. డిసెంబర్ 25వతేదీ ఉదయం 11గంటలకు మార్చినెల శ్రీవాణి టిక్కెట్లు, 26వతేదీ ఉదయం 11 గంటలకు ఎస్ఇడి దర్శనాలు టిక్కెట్ల కోటా విడుదల చేస్తున్నారు. అదేరోజు సాయంత్రం తిరుపతిలోని వసతిగదుల బుకింగ్‌కు గదుల కోటా విడుదలచేస్తారు. భక్తులు ఈ మార్పును గమనించాలని, తమ దర్శనాలు, వసతిని "టిటిదేవస్థానమ్స్. ఎపి,జిఓవి,ఇన్" వెబ్‌సైట్‌లో మాత్రమే టిక్కెట్లు బుక్‌చేసుకోవాలి.

# అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ మనుగడ కోల్పోతోంది: మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు ఉపయోగపడే విధంగా రాజ్యాంగ బద్ధంగా పార్లమెంట్ సమావేశాలు జరుగుతాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో సమయాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు ఉన్నట్టుండి రాజ్యాంగం, అంబేద్కర్ మీద ప్రేమ పుట్టుకువచ్చిందని విమర్శించారు. ఇవాళ విజయవాడలో మంత్రి సత్యకుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మీడియా మాట్లాడుతూ.. రాజ్యాంగంలో 24వ సవరణ తీసుకువచ్చి ప్రజలకు ఉన్న ప్రాథమిక హక్కులు హరించే విధంగా కాంగ్రెస్ పాలన చేసిందని అన్నారు. రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ భ్రష్టు పట్టించిందని విమర్శించారు. రాజ్యాంగం రచించ్చేటప్పుడు అంబేద్కర్‌ని అవమానపరిచేలా కాంగ్రెస్ పార్టీ కార్టూన్స్‌ని విడుదల చేశారని ఫైర్ అయ్యారు. అంబేద్కర్‌ని నెహ్రు చాలా విధాలుగా అగౌరవపరిచారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ని ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడించారని చెప్పారు. అంబేద్కర్ పోటీ చేసినప్పుడు బీజేపీ అభ్యర్థిని పోటీకి దించకుండా ఆయన్ని బీజేపీ గౌరవించింది. అంబేద్కర్ స్మారకాన్ని నిర్మించటానికి నెహ్రు అడ్డుపడ్డారు. అంబేద్కర్ సేవలకు భారతరత్న ఇవ్వకుండా నెహ్రుకు మాత్రం ప్రకటించుకున్నారు. అంబేద్కర్ సేవలు గుర్తించి బీజేపీ భారతరత్న ఇచ్చి గౌరవించింది. అంబేద్కర్ నడయాడిన ఐదు ప్రదేశాల్లో పంచ తీర్థ్ కార్యక్రమంతో బీజేపీ శ్రీకారం చుట్టింది. ఏపీలో కూడా కొత్త పిచ్చగాళ్ళు తయారయ్యారు. పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం అయ్యింది. అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ మనుగడ కోల్పోతుంది. కాంగ్రెస్ తప్పు తెలుసుకుని అసత్య ప్రచారాలు చేయటం మానుకుంటే మంచిది. జమిలి ఎన్నికలు ఈ దేశానికి కొత్త కాదు. గతంలో చూసుకుంటే దేశంలో ఒకేసారి ఎన్నికలు జరిగాయ్ అని మంత్రి సత్యకుమార్ తెలిపారు.

# రైల్వే కార్మికుల విశ్వాసాన్ని నిలుపుకుంటాం

## విజయోత్సవాల్లో అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 20,ప్రభాతవార్త** రైల్వే కార్మిక లోకం అఖీల భారత రైల్వే కార్మిక సమాఖ్య, అనుబంధ సంస్థలపై ఉంచిన నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలుపుకుంటామని అఖీల భారత రైల్వే కార్మిక సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి శివ గోపాల్ మిశ్రా, కోశాధికారి/దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావులు ప్రకటించారు. రైల్వే కార్మిక సంఘాల గుర్తింపుకై ఇటీవల నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో రైల్వే కార్మికులు తమపై నమ్మకం, విశ్వాసంతో మరోసారి విజయం చేకూర్చి పట్టం కట్టారని తెలిపారు. ఈ సందర్భంగా విజయోత్సవ ర్యాలీ సభను మజ్దూర్ యూనియన్ నిర్వహించింది. ఏర్పాటు చేసిన సమావేశంకు మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ కామ్రేడ్ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి శివగోపాల్ మిశ్రా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ శివగోపాల్ మిశ్రా మాట్లాడుతూ నేడు రైల్వే కార్మికులు 8వ వేతన సంఘం కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొంటు ఎన్నికల విజయంతో పాటు కేంద్ర 8వ వేతన సంఘా న్ని సాధించి అమలు చేసే వరకు పోరా టాన్ని సాగిస్తా మన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పనిచేసాం కాబట్టి దేశం లోనే అత్యధిక జోన్ లలో కార్మికులు తమ ను గెలిపించారన్నారు. దేశం లో రైల్వే కార్మికుల హక్కు లకై పోరాటాలు, ఉద్య మాలు చేసే ఏకైక కార్మిక సంఘంగా ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్‌కు పట్టం కట్టారని అన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని వారు ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. క్యాడర్ రిస్ట్రక్షరింగ్‌లో కార్మికులకు మెరుగైన పదోన్నతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. యునైటెడ్ పెన్షన్ స్కీంలో మార్పులు వచ్చేలా చేస్తామని పాత పెన్షన్ స్కీం తరహాలో ఇంకా మెరుగైన ప్రయోజనాలు కలిగేలా కృషి చేస్తామని అన్నారు. జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ రైల్వే యాజమాన్య, కార్మిక సంఘాల సమన్వయంతో కార్మికులకు న్యాయం చేకూర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ ప్రశాంతంగా, సజావుగా నిర్వహించిన ఎన్నికల అధికారులకు ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు, గుంతకల్లు డివిజనల్ కార్యదర్శి యస్ విజయకుమార్‌లు ఘనంగా సత్కరించారు.




రైల్వే ఎన్నికల అధికారిని సత్కరిస్తున్న మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శంకర్‌రావు, గుంతకల్లు డివిజనల్ కార్యదర్శి యస్ విజయ్‌కుమార్‌లు

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 25.12.2024న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం #13-1-190, PAPPULA KONDAYYA STREET, Jangareddygudem (V) (M), Eluru District, Pin Code - 534447. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయుచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
JANGAREDDYGUDEM Arvog : JANG-62626.
For More Details, Please Contact : Katepalli Mohan Pavan Sai Kishore, Mob. : 9550365550
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 25.12.2024న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం #24-29, Opp. Masid, Above Jio Office, Narasannapeta, Srikakulam Dist - 532421. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
NARASANNAPETA VIZAG ARVOG BRANCH : NARA-96438, NARA-93419, NARA-14535.
For More Details, Contact : Veera Bhararao, Mob. : 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 25.12.2024న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం # Door No. 12-60-6, First Floor, Upstair Manikanta Jewellers, B.C Road, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530026. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
DWARAKANAGAR VIZAG Arvog Doorstep : DWAR-81909. VIJAYANAGARAM Arvog Branch : VIJA-17540, VIJA-40881, VIJA-94773, VIJA-58531, VIJA-37832, VIJA-98633. VIZAG Arvog Branch : VIZA-80706, VIZA-67426, VIZA-11386, VIZA-24040, VIZA-61683, VIZA-63246, VIZA-22335, VIZA-21896, VIZA-93859, VIZA-86754, VIZA-43528, VIZA-65939, VIZA-72058. RAJAHMUNDRY Arvog Doorstep : RAJA-79890.
For More Details, Please Contact: VEERA BHADRARAO, Mobile : 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 25.12.2024 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం # Kapileswarapuram Road, Ground Floor, 19-1-13, Ravulapalem Road, Mandapeta, Konaseema, Andhra Pradesh - 533308. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
MANDATPETA ARVOG F : MAND-51758, MAND-15993, MAND-92782, MAND-16345, MAND-86163, MAND-58735, MAND-58369, MAND-63102, MAND-35817, MAND-06477, MAND-39858, MAND-69005, MAND-79645, MAND-26706, MAND-32486, MAND-85698, MAND-88739, MAND-76334, MAND-13517, MAND-18175, MAND-11304.
For More Details, Please Contact : JOGESWARARAO NAVARA, Mobile : 7416735560
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
OPERATION CIRCLE : VISAKHAPATNAM
TENDER NOTICE No. 25/2024-25/D.No.340/24, Date: 20.12.2024
Tenders are invited from the registered contractors for work of TSP.No. 25/2024-25, Name of the work: Providing of labour charges towards loading of Indoor & Outdoor materials/ devolutions against field requisitions at District Stores Simhachalam to various operation sections/sub-divisions in Operation Circle, Visakhapatnam for the period from 01.02.2025 to 31.03.2025 sanctioned vide DR.No.105/2024-25. For detailed Tender Notice explore website www.tenders.apeprocurement.gov.in and www.apeasternpower.com last date for receipt of tenders online is: 28.12.2024 at 15:00 Hrs.
Ph : 0891-2718091, 2562258 Advt-66 Sd/- Superintending Engineer

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నిట్ నెం.209/2024-25, తేది: 18.12.2024
(R&B) డివిజన్‌లో 1 పని కొరకు మొత్తం రూ.1.54 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. ఆన్‌లైన్ బిడ్స్ జారీ కొరకు తేదీ: 23.12.2024 మ.3.00గం. నుండి 26.12.2024 మ.3.30గం. వరకు. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా http://www.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (R&B) డివిజన్, అనకాపల్లి.
DIPR.NO. 14927/CL/ADVT/1/1/2022-23 తేదీ: 20.12.2024

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 25.12.2024న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం 22-10-18/3, 1st Floor, Thatavarthy Vari Street, Opp. IDBI Bank, Bhimavaram - 534201. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
BHIMAVARAM ARVOG BRANCH: BHIM-14313, BHIM-80614, BHIM-73454, BHIM-46182, BHIM-32723.
TADEPALLIGUDEM ARVOG BRANCH: TADE-46532, TADE-21684, TADE-32707, TADE-05271.
For More Details, Call : VEERA BHADRARAO, Mob.: 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202/A, Kamala Mill Compound, Lower Parel (W), Mumbai, Maharashtra - 400013
**PUBLIC NOTICE**
ఫిన్‌కుర్వే ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ద్వారా తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల వేలం 25.12.2024 న 10:00 గంటలకు Finkurve Financial Services Limited లోనిర్వహించబడుతుందని ప్రజలకు తెలియజేయడం # D. No. 4-4-6, Beside Vijaya Ganpati Temple , Near Income Tax Office, Palakonda Road, Srikakulam - 532001. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.
SRIKAKULAM OBS ARVOG DOORSTEP : SRIK-29521.
SRIKAKULAM VIZAG AROVG BRANCH : SRIK-96430, SRIK-71098
For More Details, Contact: VEERA BHADRARAO, Mob.: 8106610946
(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

भारतीय विमानपत्तन प्राधिकरण
ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా
!!!జాగ్రత్త : మోసపు ఉద్యోగ నియామకాల గురించి హెచ్చరికగా ఉండండి!!!
AAIలో ఆకర్షణీయమైన వృత్తి, ఉద్యోగాలు, మొబైల్ ఫోన్ కాల్స్/మెసేజ్‌లు/నకిలీ నియామకపు నోటీస్‌ల ద్వారా అబద్ధపు వృత్తి అవకాశాలు ఆఫర్ చేస్తూ ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నియామకదారులుగా వారే నటిస్తూ కపట ప్రయత్నాలతో మోసపు గుర్తింపులతో ఘోర వంచక శక్తులు/దగాకోర్లు/వంచకులు/ఏజెంట్‌లుగా వ్యవహరిస్తున్నట్లు AAIకు తెలియ వచ్చింది.
ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సమర్ధవంతమైన ఉద్యోగ అన్వేషకులు, ఏ ఇతర వెబ్‌సైట్ కాకుండా, AAI వెబ్‌సైట్ www.aai.aero యొక్క కెరీర్స్ సెక్షన్‌పై మాత్రమే ఏ ఉద్యోగ ప్రకటనలు/మెసేజ్‌లు/కాల్ లెటర్స్/నియామక పత్రాలు యొక్క అధీకృతను రూఢీ చేసుకోవడంలో శ్రద్ధా జాగరూకతతో వ్యవహరించవలసినదిగా కోరుతోంది.
దరఖాస్తు ఫీజుల చెల్లింపు, ఆన్‌లైన్ దరఖాస్తు దాఖలు సమయంలో మాత్రమే చెల్లించవలసి ఉంటుందని స్పష్టంగా ప్రకటనలో పేర్కొనబడింది మరియు అది రిజర్వేషన్ లేని మరియు OBC (NCL) కేటగిరీలకు చెందిన పురుష అభ్యర్థులు మాత్రమే చెల్లించవలసి ఉంటుంది. AAIచే రిక్రూట్‌మెంట్ యొక్క ఏ స్టేజీలలోనూ ఏ ఇతర చెల్లింపులు అవసరం లేదు.
అటువంటి అవినీతి దుర్మార్గ మోసపూరిత వంచకులతో వ్యవహరించేవారు/ఏజెంట్‌లు/మెసేజ్‌లు/మొబైల్ ఫోన్ కాల్స్ చేసేవారు స్వంత ప్రమాదం మరియు విపరీత వ్యయ భారానికి వారే బాధ్యత వహించవలసి ఉంటుంది. ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆ వంచనలకు సంబంధించిన ఆపై పరిణామాలకు ఏ విధంగాను బాధ్యత వహించదు.
ఎవరైనా అటువంటి మోసగాళ్ల/నకిలీ నియామకాల రాకెట్ ఉచ్చుకు బలి అయినట్లయితే వారు వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో FIRను అటువంటి మోసగాళ్లకు వ్యతిరేకంగా తప్పక ఫైల్ చేయించవలసి ఉంటుంది. హిందీలో ఈ వృత్తాంతం కోసం దయచేసి క్రింద పేర్కొన్న వెబ్ లింక్ దయచేసి క్లిక్ చేయండి: https://www.aai.aero/sites/default/files/aaiupload/AAI_NIT %20No-03_Hindi_Dec_12_2024_0.pdf
NIT No-03/2024-25 CBC 03111/12/0003/2425 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (HR)

# 1.14% మందికి ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్

**విజయవాడ డిసెంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఇంటింటికి క్యాన్సర్ వ్యాధులను గుర్తించే సర్వే నిర్వహిస్తోంది.దాదాపు ప్రతి కుటుంబసభ్యుని స్క్రీనింగ్ టెస్ట్ చేస్తోంది.ఆధునీక పద్దతుల్లోను వ్యాధి నిర్ధారణ చర్యలు తీసుకుంది.ఒక వేళ వ్యాధిని గుర్తిస్తే వెంటనే చికిత్స చర్యలు చేనట్టింది.ఈ క్రమంలో క్యాన్సర్ కేసులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సర్వేలో ఇప్పటివరకు 1.14% అనుమానిత కేసులు బయటపడ్డాయి. గత నెల 14 నుంచి ఈ నెల 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా 30.27 లక్షల మందిని పరీక్షించగా వారిలో 34653 మందిలో క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. రాష్ట్రంలో 18 ఏళ్ల దాటిన వారు 4 కోట్ల మంది ఉన్నారు.వీరిలో మహిళలు 2 కోట్ల మంది. 18 ఏళ్ల దాటిన యువతులకు రొమ్ముక్యాన్సర్ స్వీయపరీక్షపై అవగాహన కల్పిస్తున్నారు. 30 ఏళ్లదాటిన మహిళలకు సర్వైకల్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. మలివిడత పరీక్షల్లో పీహెచ్‌సీ వైద్యులు క్యాన్సర్ కేసులను గుర్తిస్తారు. రాష్ట్రంలో ఏటా 73 వేల కొత్త క్యాన్సర్ కేసులు, 40 వేల వరకు మరణాలు సంభవిస్తున్నాయి. దేశంలో ఇలా ఇంటింటి సర్వేతో క్యాన్సర్ లక్షణాలు గుర్తిస్తున్న మొదటి రాష్ట్ర ఏపీనే కావడం గమనార్హం. జీవనశైలి వ్యాధుల సర్వే- 3 క్రింద ప్రతి ఒంటికీ ఏఎన్ఎం సీహెచ్ఓలు వెళ్లి వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన ప్రశ్నావళి ద్వారా బీపీ, మధుమేహం, కిడ్నీ , టీబీ కుష్ఠు, ఇతర వ్యాధుల వివరాలు సేకరిస్తున్నారు. ఈ సర్వేలో క్యాన్సర్ లక్షణాలు కలిగినవారిని ఇంటివద్దే పరీక్షిస్తున్నారు. అత్యధికంగా మహిళల్లో గర్భాశయ ముఖద్వారా ఓరల్ బ్రెస్ట్ క్యాన్సర్లు ఎక్కువగా ఉంటున్నాయి. ఈ కేసులు ఆందోళన కలిగిస్తున్నందున 18 ఏళ్ల దాటిన మహిళల్లో ఓరల్ బ్రెస్ట్ సర్వైకల్ క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఎలా గుర్తించాలన్న దానిపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. టార్చిలైట్ ద్వారా నోటి లోపల భాగాన్ని పరిశీలిస్తున్నారు. ఈ పరీక్షను పురుషులకూ చేస్తున్నారు. సేకరించిన వివరాల అధారంగా మహిళలకు సర్వైకల్ క్యాన్సర్ పరీక్షను పీహెసీల్లో చేస్తున్నారు. రొమ్ము చర్మం రంగు మారిందా? రొమ్ముల పరిమాణంలో ఏవైనా తోడాలున్నాయి? కణితులు ఉన్నాయా? లేవా అని పరిశీలిస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు రెండుసార్లుజీవనశైలి వ్యాధులపై సర్వే చేశారు. ఈసారి అదనంగా క్యాన్సర్ పరీక్షలను చేర్చారు.

వైద్యులకు విశాఖలోని హోమీబాబా క్యాన్సర్ నిపుణులు శిక్షణ ఇచ్చారు. వీరి దగ్గర శిక్షణ పొందినవారు మిగిలినవారికి శిక్షణ ఇచ్చారు. పట్టణాలు,గ్రామాల్లో కలిపి 15 వేల బృందాలు పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్నాయి. ఈ పరీక్షలు ఇంటికి వచ్చి చేస్తున్నందున ఎవ్వరు వ్యతిరేకించవద్దని స్క్రీనింగ్ చేయించుకోవాలని ప్రభుత్వం కోరుతుంది.



"జాతీయస్థాయిలో ప్రఖ్యాత శిఖర్ పురస్కార అవార్డును అందుకుంటున్న కార్తీక్ అమరనేని

# జాతీయస్థాయిలో ప్రఖ్యాత శిఖర్ పురస్కార అవార్డు

## చైతన్య కార్తీక్‌కు ప్రదానం

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి::** దేశంలోనే ప్రఖ్యాత అడ్మిషన్స్ ఆరో సంస్థ ఆధ్వర్యంలో ఐఐటి, ఎన్ఐటి సీట్ల సాధనలో ముందుండే ప్రఖ్యాత విద్యాసంస్థలకు ఇచ్చే ప్రైడ్ అవార్డుకు నందిగామ చైతన్య ఐఐటి అకాడమీ ఎంపికైంది. విజయవాడలో అత్యంత భారీ స్థాయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ కార్తీక్ అమరనేని , శాంతి ప్రత్యూషలకు శాసనసభ్యుడు గద్దె రామ్మోహన్ గారి చేతుల మీదుగా అవార్డు అందుజేసారు. ఈ సందర్భంగా సంస్థ వారు మాట్లాడుతూ నందిగామ లోనే కాకుండా రాష్ట్రస్థాయిలోనే ఎన్ఐటి ఐఐటి సీట్ల సాధనలో చైతన్య ఐఐటి అకాడమీ ముందువరుసలో ఉందని, ఎన్నో గణాంకాల ఆధారంగా చైతన్య ఐఐటి అకాడమీని ఈ అవార్డుకు ఎంపిక చేసామని తెలియజేశారు. అవార్డు గ్రహీత కార్తీక్ అమరనేని మాట్లాడుతూ గ్రామీణ స్థాయి అయిన నందిగామలో ఐఐటి,ఎన్ఐటి,నీట్ సీట్ల సాధన కొరకు ప్రారంభించబడిన చైతన్య ఐఐటి నీట్ అకాడమీ ఈ ప్రఖ్యాత అవార్డుని గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉందని దీనికి ప్రధాన కారణం విద్యార్థుల తల్లిదండ్రులు తనపై పెట్టుకున్న నమ్మకం వారి పూర్తి సహాయ సహకారాలే కారణమని అలాగే విద్యార్థుల కఠోర శ్రమ అధ్యాపక బృందం యొక్క సమిష్టి కృషి ఫలితమే ఈ అవార్డు అని అన్నారు. ఈ అవార్డుతో తనపై బాధ్యత మరింత పెరిగిందని రాబోయే రోజుల్లో ఇంతకన్నా మెరుగైన ర్యాంకులు సాధించి మన విద్యార్థులను దేశంలోనే టాప్ పొజిషన్ లో నిలబెట్టడమే ప్రధాన లక్ష్యం అని, దీనికి తల్లిదండ్రుల ప్రోత్సాహం మరింత కావాలని కోరారు.కార్పొరేట్ కళాశాలకు దీటుగా అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తూ గత తొమ్మిది సంవత్సరాలుగా దేశంలోనే ప్రతి ఎన్ఐటీల్లో నందిగామ చైతన్య విద్యార్థులు ఉండే విధంగా చేస్తూ వచ్చామని రాబోయే రోజుల్లో ప్రతి ఐఐటీలో నందిగామ చైతన్య విద్యార్థి ఉండే విధంగా ప్రయత్నం చేస్తున్నామని దీనికి విద్యార్థులు తల్లిదండ్రుల సహాయ సహకారాలు కోరుతున్నామని ఆయన అన్నారు. మట్టిలో మాణిక్యాల వెలికితీస్తూ గ్రామీణ విద్యార్థులను జాతీయస్థాయిలో నిలబెట్టడమే తమ ఆకాంక్ష, ఐఐటి, ఎన్ఐటీ సీట్ల సాధనే మా ప్రధాన లక్ష్యమని తెలియజేశారు.

# సిఎం చంద్రబాబుపై నమ్మకంతోనే రాష్ట్రానికి పరిశ్రమలు

### - మహిళలు ఆర్థికంగా ఎదగాలి: సిఎం చంద్రబాబు సతీమణి భువనేశ్వరి



కుప్పం మండలం వానగుట్టపల్లిలో మహిళలనుద్దేశించి ప్రసంగిస్తున్న భువనేశ్వరి

**కుప్పం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :** సిఎం చంద్రబాబునాయుడుపై నమ్మకం తోనే రాష్ట్రాన్ని పారిశ్రామికవేత్తలు, పరిశ్రమలు వస్తున్నాయని సిఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. కుప్పం పర్యటనలో భాగంగా శుక్రవారం కుప్పం మండలం వానగుట్టపల్లి, గుండ్లమడుగు, అడవిబూదుగూరు గ్రామాల్లో నారా భువనేశ్వరి పర్యటించి మహిళలు, ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలనుద్దేశించి ఆమె ప్రసంగించారు. గత వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రానికి వచ్చిన పారిశ్రామికవేత్తలు పారిపోయేలా చేశారన్నారు. నేడు సిఎం చంద్రబాబును చూసి ఫుడ్‌ప్రాసెసింగ్, ఇతర పరిశ్రమలు పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నాయన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీ రాక్షస పాలనలో అభివృద్ధి ముప్పై ఏళ్ల వెనక్కు వెళ్లిందన్నారు. రాష్ట్రాన్ని లూటీ చేసి తమ జేబులు నింపుకుని అప్పుల ఊబిలో నెట్టేశారని పేర్కొన్నారు. కనీసం గ్రామాలకు ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. ప్రజలకు హామీ ఇస్తే వాటిని తప్పక అమలు చేసే నైజం సిఎం చంద్రబాబుది అని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. పేదరికం లేని సమాజం చంద్రబాబు కల అని ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నదే ఆయన కోరిక అని తెలిపారు. రాష్ట్రంలో పేదల నోటినుంచి ఆకలి అనే పదం వినబడకూడదనే అన్న క్యాంటీన్లను రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారన్నారు. రాష్ట్రంలో కరువు అనే మాట ఉండరాదని విజన్ 2047 లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు. గత వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడి చేశారన్నారు. మహిళలకు సైతం గంజాయి అలవాటు చేయించి మహిళలపై అత్యాచారాలకు పాల్పడిన సంఘటనలు వైఎస్సార్సీ పాలనలో చోటు చేసుకున్నాయన్నారు.

రాష్ట్రంలో గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు సిఎం చంద్రబాబు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారన్నారు. ఇందులో హోంమంత్రి అనిత, మంత్రి లోకేష్ సభ్యులుగా ఉన్నారని రాష్ట్రంలో గంజాయిని తప్పక నిర్మూలిస్తారని పేర్కొన్నారు. మహిళలు ఎవరికీ భయపడొద్దు.. ఆర్థికంగా ఎదగండి : మహిళలు ఎవరికీ భయపడాల్సిన పనిలేదని తమ కుటుంబాల సంతోషం కోసం తమ కాళ్లపై తాము నిలబడాలని నారా భువనేశ్వరి సూచించారు. ప్రభుత్వం పది రూపాయలు ఇస్తే దాన్ని వంద రూపాయలు చేసే దిశగా ఆలోచించి పైకి రావాలని పేర్కొన్నారు.

# భవానీల దీక్ష విరమణకు ఇంద్రకీలాద్రి సిద్ధం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 20, ప్రభాత'వార్త' :** భవానీ మాలలు విరమణలకోసం దుర్గమ్మవారి ఆలయానికి వచ్చే భక్తజనానికి మెరుగైన సౌకర్యాల కల్పించామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. శుక్రవారం భవానీ దీక్షల విరమణలకు సంబంధించిన ఏర్పాట్లపై రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణతో కలిసి భవానీ దీక్షలకు చేసిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇరుముడి పాయింట్లు, కేశఖండనశాల, క్యూలైన్లు, ప్రసాదాల కౌంటర్లు, అన్నప్రసాద వితరణ తదితర ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఇఓ మాట్లాడుతూ కనకదుర్గానగర్‌లోని కౌంటర్లతో పాటు రైల్వేస్టేషన్, బస్టాండ్లలో 3 షిఫ్టుల్లో ప్రసాదాల కౌంటర్లు పనిచేస్తాయని భక్తులకు కావాల్సినన్ని ప్రసాదాలు అందాబాటులో వుంచుతామని వివరించారు. అధికారులు, సిబ్బంది అందరూ కమాండ్ కంట్రోల్‌రూం నుండి వచ్చే సమాచారం మేరకు చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం దుర్గమ్మ ఆలయం యాప్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. దర్శనాల క్యూలైన్లు, మంచినీటి పంపిణీ, మాలవిరమణలకు సంబంధించిన ఏర్పాట్లు, కేశఖండనశాలలు, చెప్పుల స్టాండ్‌లు, క్లోక్‌రూంలు, ఫస్ట్‌ఎయిడ్, రవాణా సౌకర్యాలు, ప్రసాదాల కౌంటర్లు, వ్రాజా వి ధా నా లు, పార్కింగ్, అత్యవసర ఫోన్ నెంబర్లు, స్నానాల ఏర్పాట్లు అన్ని పకడ్బందీగా ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు సౌ వ ా చా ర ా ం అందించడానికి ప్రతిచోట సూచిక బోర్డులు ఏర్పాటు చే సా వ ు న్నా ర ు . కార్యక్రమంలో డిప్యూటి ఇఓ ఎం రత్నరాజు, ఆలయ ఇంజనీరింగ్, వైదిక కమిటీ, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మవారికి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించిన అనంతరం 21వ తేదీన భక్తులను దుర్గమ్మవారి దర్శనానికి అనుమతిస్తామని ఇఓ తెలిపారు. ఈనెల 21 నుండి 25 వరకు జరిగే భవానీ దీక్షల విరమణలకు సంబంధించిన ఏర్పాట్లనీ పకడ్బందీగా చేస్తున్నామన్నారు. 22 వ తేదీ నుండి ఉదయం 3 గంటల నుండి రాత్రి 11గంటల వరకు దుర్గమ్మవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. అన్ని క్యూలైన్లు ఉచితమేనని, టికెట్లన్నీ రద్దు చేశామన్నారు.



అశోక గజపతిరాజుకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

అంతరాలయ దర్శనంతో పాటు ఆర్జిత సేవలన్నింటిని నిలిపివేస్తా మన్నారు. దుర్గమ్మ వారిని శుక్రవారం మాజీ కేంద్ర మంత్రి పూసపాటి అశోక గజపతిరాజు దర్శించు కున్నారు. ఆయనకు దుర్గ మ్మ ప్రసాదం, శేష వస్త్రం, జ్ఞాపికలను అందిం చారు. వేద పండితులు వేదాశీర్వ చనాలు పలికారు. దుర్గ మ్మ వారికి విజయ వాడకు చెందిన వేమూరి వేంకట విశ్వనాథ్ బృందం శుక్ర వారం భక్తిసంగీత నీరాజ నాలర్పించి భక్తుల మన్ననలందుకున్నారు. వాతాపి గణపతి, కామాక్షి సరస్వతి, మరకతవల్లీ, సుందరీ నీ దివ్య రూపం, మాతంగి, మహాలక్ష్మి కరుణ వంటి భక్తి గీతాలను హృద్యంగా ఆలపించి నీరాజనాలర్పించారు.

# సంచలన కేసుల్లో బాధిత కుటుంబాలకు సత్వర పరిష్కారానికి టాస్క్ ఫోర్స్ కోర్టు

### - న్యాయశాఖ మంత్రి ఎండి ఫరూక్, హోం మంత్రి అనిత వంగలపూడి



హాల్లో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టుల పనితీరు పై ముఖ్య అధికారులతో మంత్రులు

**విజయవాడ,డిసెంబరు 20,ప్రభాత వార్తప్రతి నిధి:**పెండింగ్ కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టిపోలీస్, న్యాయశాఖ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఫాస్ట్ ట్రాక్, ప్రత్యేక కోర్టులపై న్యాయశాఖ మంత్రి ఎండీ ఫరూక్, హోం మంత్రి అనిత వంగలపూడి స్పష్టం చేసారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టుల పనితీరు పై ముఖ్య అధికారులతో మంత్రులు సమీక్ష చేశారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న వివిధ రకాల కోర్టు కేసుల పరిష్కారంపై న్యాయశాఖ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని రాష్ట్ర న్యాయ, మైనారిటి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు ఫరూక్, అనిత మాట్లాడారు. కేసుల తీవ్రతను బట్టి, ఏ ఉద్దేశ్యంతో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టులు పనిచేస్తున్నాయో అందుకు అనుగుణంగా ఆయా కోర్టుల్లోని కేసులు ఎక్కువ కాలం కొనసాగకుండా వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేటట్లుగా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.అవసరమైతే రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లి వారి ఆదేశానుసారం సమన్వయం తో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా సంచలన కేసుల్లో బాధిత కుటుంబాలకు సత్వర న్యాయ పరిష్కారానికి టాస్క్ ఫోర్స్ కోర్టు, ప్రత్యేక కోర్టులు మరింత వేగంగా పనిచేయాలని సూచించడం జరిగింది. సమీక్ష సమావేశంలో న్యాయశాఖ కార్యదర్శి జి ప్రతిభా దేవి, హోం శాఖ కార్యదర్శి తదితర ముఖ్యమైన అధికార బృందం పాల్గొన్నారు. విజయవాడలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 23వ తేదీన ప్రభుత్వం తేనేటి విందు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. లబ్బీపేట ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్ లో సోమవారం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు దుర్మరణం

**తవణంపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేస్తూ ఎదురుగా వస్తున్న ప్యాసింజర్ ఆటోను ఢీకొనడంతో మోటర్ సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు విద్యార్థులు దుర్మరణం పాలైన సంఘటన మండలంలోని అరగొండ-చిత్తూరు రహదారిలోని ముత్తరపల్లి వద్ద శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి వివరాలిలా వున్నాయి. మండలంలోని మైనగుండ్లపల్లికి చెందిన ప్రసాద్‌రెడ్డి కుమారుడు హర్ష(17), ముత్తరపల్లి అరుంధతి వాడకు చెందిన సాయితేజ(18)లు చిత్తూరు సీతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారు. వీరిద్దరు శుక్రవారం ఉదయం మోటర్ సైకిల్‌పై కళాశాలకు ఉదయం 10 గంటలకు బయలుదేరారు. ఈ నేపథ్యంలో ముత్తరపల్లి వద్ద ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న ప్యాసింజర్ ఆటోను వేగంగా వెళ్ళి బలంగా ఢీకొన్నారు. దీంతో వీరిద్దరు రోడ్డుపై పడటంతో తలకు తీవ్ర గాయాలై ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ మేరకు తవణంపల్లి పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు. ఇద్దరు విద్యార్థులు మృతి చెందడంతో వారి తల్లిదండ్రులు సంఘటనా స్థలంలో కన్నీరుమున్నీరుగా విలపించారు.

# పరిశ్రమల యాజమాన్యాలు, కార్మికులు ప్రభుత్వానికి రెండు కళ్లు

### మంత్రి వాసంశెట్టి సుభాష్

**విజయవాడ, డిసెంబర్ 20,ప్రభాతవార్తప్ర తినిధి:** కర్మాగారాలలో భద్రతా చర్యలతో పాటు కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్ మరియు వైద్య బీమా సేవల శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈమేరకు రాష్ట్ర సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో శుక్రవారం ఫ్యాక్టరీస్ మరియు బాయిలర్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రివర్యులు దిశా నిర్దేశం చేస్తూ.. సదరు శాఖల్లో ఒకే చోట ఏళ్ళ తరబడి పనిచేస్తున్న అధికారులతో పాటు అవినీతి ఆరోపణలు ఎదురుకొంటున్న అధికారులను గుర్తించి లిస్ట్ తయారు చేయాలని ఆదేశించారు. వారిని వీలైనంత త్వరగా బదిలీ చేసే చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రానికి కర్మాగారాల యాజమాన్యాలు మరియు కార్మికులు రెండు కళ్ళు అని, ఫ్యాక్టరీలలో భద్రత సరిగ్గా అమలు అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇకపై ప్రతి మూడు నెలలకొకసారి రివ్యూ మీటింగ్ కండక్ట్ చేస్తానని, తనిఖీలలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని మంత్రి సుభాష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి. చంద్రశేఖర వర్మ, డైరెక్టర్ ఆఫ్ బాయిలర్స్, ఉమామహేశ్వరావు మరియు జిల్లా, రీజినల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఇంధన పొదుపులో రాష్ట్రానిదే ప్రథమ స్థానం



ఇంధన పరిరక్షణ అవార్డులు అందుకున్నవారు

**వి జ య ు వా డ , డి సె ం బ ర ు 20,ప్రభాతవార్తప్రతినిధి:**ఇంధన పొదుపు మన దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని లేకపోతే భవిష్యత్ తరాలకు అంధకారమేనని ఇంధనశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్, ఇంధన శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా విజయవాడ పట్టణంలోని ఓ హోటల్ లో శుక్రవారం రాష్ట్ర ఇంధన పరిరక్షణ అవార్డు గ్రహీతలకు అవార్డుల ప్రధానోత్సవం అత్యంత వేడుకగా నిర్వహించారు. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎనర్జీ శాఖ జాయింట్ సెక్రటరీ, ఏపీఎస్ఈసీఎం సీఈవో బి.ఏ.వి.పి. కుమార రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కె. విజయానంద్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మన రాష్ట్రం ఇంధన పొదుపులో ప్రథమ బహుమతి సాధించడం గర్వకారణమన్నారు. వరుసగా మూడో ఏడాది కూడా మన రాష్ట్రం అవార్డు సాధించడంలో అందరి సహకారం, సమన్వయం ఎంతో ఉందన్నారు. ఇలాగే మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గతేడాది జాతీయ స్థాయిలో 83 పాయింట్లు సాధించి మొదటి స్థానంలో నిలిచామని, ఈ ఏడాది 87 పాయింట్లు సాధించి మరోసారి మొదటి స్థానం కైవసం చేసుకున్నామని స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ వివరించారు.మనం ఒక యూనిట్ ఇంధనం ఆదా చేస్తే ఒక యూనిట్ ఉత్పత్తి చేసినట్టే అని స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ అన్నారు. ఇంధన పొదుపుతో పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఇంధన పొదుపుపై రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉదాహరణకు ఇంటి పై భాగంగా కూల్ సర్ఫేస్ పెయింట్ వేస్తే ఇంట్లో వేడి వాతావరణం తగ్గి మార్పు కనిపిస్తుందని తెలిపారు. కర్బన ఉద్గారాల తగ్గింపులో మనందరం భాగస్వాములమవుదామని పిలుపునిచ్చారు. రాష్ట్రం గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు వేస్తుందని, విజన్2047 లో భాగంగా 5060 శాతం గ్రీన్ ఎనర్జీ రాష్ట్రంగా మనం ముందుకు వెళ్లాలని దిశానిర్ధేశం చేశారు.కరెంట్ ఆదా చేద్దాం.. భావి తరాలకు భరోసానిద్దామని స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్ అన్నారు.

# జీసస్ ప్రభోదించిన ప్రేమ, దయ అందరూ అలవర్చుకోవాలి

### - నిర్మలా కళాశాల సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,డిసెంబర్ 20,ప్రభాతవార్త :** ఏసుక్రీస్తు ప్రభోదించిన ప్రేమ,దయ,కరుణ అందరూ అలవర్చుకోవాలని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.మంగళగిరి పరిధిలోని ఆత్మకూరులోని నిర్మల ఫార్మసీ కళాశాల్లో నిర్వహించిన సెమీక్రిస్మస్ వేడుకల్లో మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.మంత్రి రాకను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.అనంతరం కేక్ కట్‌చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతం మంత్రి మాట్లాడుతూ అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి,అందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు.

సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని,సిస్టర్స్ నన్ను కలసినప్పుడు నాకు చిన్నప్పటి పాఠశాల రోజులు గుర్తుకువచ్చాయన్నారు.2019నుంచి మంగళగిరి లో నా ప్రయాణాన్ని ప్రారంభించాను.అప్పటి ఎన్నికల్లో ఓటమి చెందాను, ఓటమి నుండే పాఠాలు నేర్చుకున్నా,వైఫల్యం విజయానికి సోపానం అందుకు నేనే ఉదాహరణ, దేవుడు ప్రతి ఒక్కరికి శక్తినిస్తాడు,మన గురించి కూడా సమాజం గురించి ఆలోచించాలన్నారు.వందేళ్ళ స్వాతంత్ర భారత్ దిశగా పయనిస్తున్న సమయంలో 2047నాటికి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధ చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు.నిర్మల ఫార్మసీ కళాశాల్లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఆద్యంతం అహ్లాదభరిత వాతావరణంలో కొనసాగాయి. కళాశాల ఆవరణలోనికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు నిర్వాహకులు, విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది ఘనస్వాగతం పలికారు.ప్రార్థనా గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు,నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.అకడమిక్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ బహుమతులు అందజేశారు.అనంతరం కళాశాల నిర్వాహకులు మంత్రి లోకేష్‌కు దుశ్శాలువా,జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.




కార్యక్రమంలో ఫాదర్,ఆంధ్ర లయోల కాలేజి వైఈఎస్-జే ఫౌండర్ డైరెక్టర్ బాల బొల్లినేని,రెవ.సిస్టర్,కళాశాల డైరెక్టర్ డాక్టర్ యు.శౌరీలు,రెవ.సిస్టర్ కళాశాల కరస్పాండెంట్ జి.నిర్మలజ్యోతి,ప్రిని ్సపాల్ డాక్టర్ బి.పాములరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీకి ఆడారి ఆనంద్ కుమార్ రాజీనామా

**విశాఖపట్నం, డిసెంబర్ 20,ప్రభాతవార్త :** వైకాపాకు ఆడారి ఆనంద్ కుమార్ రాజీనామావైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి విశాఖపట్నంకు చెందిన ఆడారి ఆనంద్ కుమార్ తన ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి శుక్రవారం పంపించారు.

విశాఖ డైరీ అభివృద్ధి కొరకు పూర్తిస్థాయి సమయాన్ని కేటాయించేందుకు ఆడారి ఆనంద్ కుమార్ వైకాపాకు రాజీనామా చేసినట్లు తెలిసింది. ఇదే రీతిలో డైరెక్టర్లుగా కొనసాగుతున్న 9 మంది వైఎస్సార్ పార్టీకి రాజీనామా చేశారు. వీరిలో 1. శరగడం వరాహ వెంకట శంకర్రావు 2. పిల్లా రమా కుమారి 3. శీరంరెడ్డి సూర్యనారాయణ 4. కోళ్ల కాటమయ్య 5. దాడి పవన్ కుమార్ 6. ఆరంగి రమణబాబు 7. చిటికెల రాజకుమారి 8. రెడ్డి రామకృష్ణ 9. సుందరపు ఈశ్వర్ పరదేశి గంగాధర్ లు ఉన్నారు. వీరంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయానికి రాజీనామా పాత్రలు పంపించారు.

# జైలు నుంచి తిరిగి వచ్చిన లగచర్ల రైతులకు బిఆర్ఎస్ నేతల పరామర్శ

### ఫోన్‌లో రైతులు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

దుద్యాల, డిసెంబరు 20, ప్రభాతవార్త: భూమి కోసం.. భుక్తి కోసం.. జీవనం కోసం అడవులను నమ్ముకుని జీవనం సాగించే గిరిజనుల జోలికి వస్తే ఎంతకైన తెగిస్తామని బీఆర్ఎస్ నాయకుడు నర్సింహనాయక్, గిరిజన సంఘాల నాయకులు రాజేందర్ నాయక్, జైపాల్ నాయక్‌లు అన్నా రు. శుక్రవారం మండల పరిధిలోని రోటిబండ తండా, పులిచర్లకుంట తండా, లగచర్ల గ్రామాలకు చెందిన రైతులు లగచర్ల ఘటనలో నిందుతులుగా 37 రోజులు జైలు శిక్షను అ ఌభవించి బెయిల్ పై విడుదలైన రైతులను పరామ ర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ భూముల కోసం పోరాటం చేస్తున్న రైతులను అక్రమంగా అన్యాయంగా అరెస్టు చేసి జైలు పాలు చేశారని అన్నారు. ముఖ్యమంత్రికి ఓట్లు వేసినందుకు గిరిజనులపై అక్రమ కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. అరెస్టు చేసిన రైతులను పోలీసులు విచక్షణారహితంగా కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన 37 మందిలో 10 మంది వారి పొలాల్లో పనుల్లో ఉన్నారని, వారిని కూడ అరెస్టు చేయడం విడ్డురంగా ఉందన్నారు. కోడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సైతం రెతులను ఫోన్లో మాట్లాడి పరామర్శించారు.

21-12Pg5.qxd:21-12Pg5.qxd 1/1/02 6:26 AM Page 1



# దేశంలో పెరుగుతున్న మందిర్ మసీదు వివాదాలు

## ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహాన్ భగవత్ ఆందోళన



**పూణె, డిసెంబరు 20:** దేశంలో పెరుగుతున్న మందిర్ మసీదు వివాదాలపై రాష్ట్రీయస వ్యయం సేవక్ సంఘ్ చీఫ్ మోహాన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేసారు. ఆయోధ్య రామ్‌మందిరం నిర్మాణం తర్వాత కొందరు ప్రత్యేక వ్యక్తులు తాము హిందువులకు నాయకులుగా చెలామణి అవుతున్నట్లు భావిస్తున్నారని చురకలు వేసారు. ఇండియా విశ్వగురు అన్న థీమ్‌తో జరిగిన సదస్సులో కీలక ప్రసంగం చేస్తూ సమ్మిళిత సమాజంగా దేశం కొనసాగాలని, ప్రపంచం ఒక సమ్మిళిత సమాజంగాను, సామరస్య వాతావరణంలోను కొనసాగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ తన ప్రసంగంలో క్రిస్‌మస్‌ను కూడా ప్రస్తావించారు. రామకృష్ణ మిషన్‌లో కూడా క్రిస్మస్‌ను వేడుకగా జరుపుతారని, హిందువులం కావడం వల్లనే సర్వమత సమానత్వంతో మనం ఈ పండుగలు జరుపుతామని భగవత్ పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా సామరస్య వాతావరణంలో మనం జీవిస్తున్నామని, ప్రపంచానికి ఇదే సందేశం మనం పంపించగలిగితే భారత్ ఒక మోడల్‌గా మారుతుందన్నారు. రామమందిరం నిర్మాణం తర్వాత కొందరు వ్యక్తులు తాము హిందువులకు నాయకులుగా మారగలమని భావిస్తున్నారని, ఇలాంటి మరికొన్ని వివాదాలనే ఇపుడు తెరపైకి తెస్తున్నారన్నారు. హిందువులకు ఉన్న ప్రగాఢ విశ్వాసం కోసం రామమందిరాలు నిర్మించామని మోహాన భగవత్ పునరుద్ఘాటించారు. ప్రతిరోజూ ఒక కొత్త వివాదం తెరపైకి వస్తోందని, ఇలాంటివాటిని మనం ఎలా అనుమతించగలమని, ఇకపై ఎంత మాత్రం కొనసాగకూడదని, భారతప్రజానీకం సర్వమత సమానత్వంతో జీవిస్తామన్న భావన పెంపొందాలన్నారు. ఇటీవలికాలంలో అనేక చోట్లనుంచి మసీదులు సర్వేచాలయని, మసీదుల కింద దేవాలయాలున్నాయన్న వాదనలతో కోర్టులకు న్యాయం కోసం దాఖలవుతున్న పిటిషన్లను కూడా ఆర్ఎస్ఎస్ చీఫ్ ప్రస్తావించారు. బయటినుంచి వచ్చిన కొన్ని గ్రూపులు వారి పాతకాలం బూజుపట్టిన విధానాలు కొనసాగించాలని కోరుకుంటున్నాయని ఇది ఎంతమాత్రం కొనసాగకూడదని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగం ప్రకారం దేశం నడుస్తుందని ఈక్రమంలో ప్రజలు తమ ప్రతినిధులను ఎంపికచేసుకుంటారన్నారు. ఆధిపత్యం నియంతృత్వధోరణుల కాలం చెల్లిందని, మొఘల్ చక్రవర్తి ఔరంగజేబ్ ఇలాంటి విధానాలతోనే వెళ్లిపోయారన్నారు. గోవధ నిషేధాన్ని ఆనాటి బహదూర్‌షా జఫర్ అమలు చేసినా ఔరంగజేబు కొనసాగించారన్నారు. మైనార్టీలు, మెజార్టీలు సమస్య కాదని అందరూ ఒకటేనని అన్నారు. ఈదేశంలో ఎవరికి నచ్చినవారు వారి దేవుళ్లను కొలుస్తారని, ఆరాధించుకోవచ్చని అన్నారు. చట్టాలను గౌరవిస్తూ మత సామరస్యాన్ని కొనసాగించాలని సూచించారు.

# రష్యా దాడులతో ఉక్రెయిన్ ఉక్కిరిబిక్కిరి

**కీవ్, డిసెంబరు 20:** రష్యా అధ్యక్షుడు పుతిన్ వార్షిక విలేకరుల సమావేశం ముగిసిన 24 గంటల్లోనే ఉక్రెయిన్‌పై భారీగా క్షిపణి, సైబర్ దాడులు జరిగాయి. ముఖ్యంగా కీవ్ ఆధీనంలోని ప్రభుత్వ రిజిస్ట్రీలనే హ్యాకర్లు లక్ష్యంగా చేసుకున్నారు. ఈ విషయాన్ని ఉక్రెయిన్ డిప్యూటీ ప్రధాని ఓలాహ్ స్టెఫలిష్నా వెల్లడించారు. ఈ దాడుల కారణంగా చాలా సేవలను నిలిపివేయాల్సి వచ్చిందన్నారు. ఈ రిజిస్ట్రీల్లో ప్రజల జనన మరణాలు, పెళ్లిళ్లు, ఆస్తులకు సంబంధించిన కీలక వివరాలు ఉన్నట్లు పేర్కొన్నారు. 'ఇటీవల కాలంలో ఎన్నడూ చూడని స్థాయిలో బయటి నుంచి సైబర్ దాడి జరిగింది. దీంతో జస్టిస్ శాఖ ఆధీనంలోని ఏకీకృత రిజిస్ట్రీలను మూసివేసి.. సేవలను సస్పెండ్ చేశాం. వీటిని పునరుద్ధరించడానికి కనీసం రెండు వారాల సమయం పడుతుంది. ఆయా కార్యాలయాల్లో మాత్రం ఈ సేవలు అందుతాయి. దేశాన్ని ఇబ్బంది పెట్టడానికే రష్యా ఇలా చేసింది' అని స్టెఫలిష్నా పేర్కొన్నారు.



**అమెరికా క్షిపణులు ప్రయోగించినందుకు ప్రతీకారం : రష్యా:** జెలెన్‌స్కీ సొంత ఊరు క్రైవీ రిహ్‌పై మాస్కో గురిపెట్టింది. ఇక్కడి రెండంతస్తుల భవనంపై క్షిపణి దాడి చేసింది. అదే సమయంలో రాజధాని కీవ్‌పై మరోదాడి జరిగింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ స్పందిస్తూ బుధవారం కీవ్ దళాలు చేసిన దాడికి ఇది ప్రతిస్పందన అని పేర్కొంది. అమెరికా తయారీ ఎటిఎసిఎం క్షిపణులు ఆరు, బ్రిటన్ తయారీ స్ట్రామ్ షాడో మిసైల్స్ నాలుగు రోస్టోవ్ ప్రాంతంపై ప్రయోగించినట్లు వెల్లడించింది. దీనికి ప్రతిగానే తాము ఈ దాడి చేసినట్లు వెల్లడించింది.

**దౌత్య ఆస్తుల వాపస్‌కు డొనాల్డ్ ట్రంప్‌పై ఒత్తిడి:** అమెరికా అధ్యక్షుడిగా దొనాల్డ్ ట్రంపన అధికారం చేపట్టగానే తమ దౌత్య భవనాలను తిరిగి ఇచ్చేలా ఒత్తిడి తెచ్చేందుకు రష్యా సిద్ధమవుతోందని ఆ దేశ డిప్యూటీ విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంలో పలు ఆస్తులను వాషింగ్టన్ స్వాధీనం చేసుకుంది.

ముఖ్యంగా 2016 ట్రంప్ ఎన్నిక వేళ రష్యా జోక్యం ఉందన్న ఆరోపణలపై పలు భవనాలను అమెరికా స్వాధీనం చేసు కుంది. న్యూయార్క్, మేరీల్యాండ్‌లోని దౌత్య వేత్తల విడిది ఇళ్ల వంటివి వీటిల్లో ఉన్నాయి. శాన్‌ఫ్రాన్సిస్కో, సియాటెల్ దౌత్య భవనాలు కూడా అమెరికా స్వాధీనం చేసుకుంది.

# యుద్ధకాలంనాటి సమస్యలన్నీ పరిష్కరించండి

## పాక్ ప్రధాని షరీఫ్‌తో బంగ్లా కేర్‌టేకర్ చీఫ్ యూనస్



**కైరో, డిసెంబరు 20:** పాకిస్తాన్‌తో తమ దేశానికి ఉన్న 1971నాటి సమస్యలన్నింటినీ పరిష్కరించాలని బంగ్లాదేశ్ కేర్‌టేకర్ ప్రధాని మహ్మద్ యూనస్ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు స్పష్టం చేసారు. ఒకప్పుడు ఒకే దేశంగా ఉన్న బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లు 1971యుద్ధంతో బంగ్లా ప్రత్యేక దేశంగా విడిపోయింది. అప్పటినుంచి భారత్‌తో సత్సంబంధాలు నెరపుతున్న బంగ్లాదేశ్ హటాత్తుగా విద్యార్థి రిజర్వేషన్ల ఉద్యమంతో ఇపుడు హాసీనా ప్రభుత్వాన్ని గద్దెదించి పాకిస్తాన్‌కు చేరువ అయ్యేందుకు తహతహలాడుతోంది. ఈక్రమంలోనే పాక్ ప్రధానితో భేటీ అయిన యూనస్ ఆనాటినుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. బంగ్లాదేశ్ ఇపుడు భారత్‌తో సంబంధాలను కొనసాగించలేని స్థితిలో ఉంది. గత ఏడాది ఆగస్టులో కొనసాగిన విద్యార్థి విప్లవం హాసీనాను గద్దెదించడం,ఆ పై ఎక్కడో ఆశ్రయం పొందుతున్న యూనస్‌కు బాధ్యతలు అప్పగించడం వంటివి జరిగిన సంగతి తెలిసిందే. ఈజిప్టులో జరిగిన ఒక సదస్సులో పాక్‌ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో యూనస్ భేటీ అయ్యారు. 1971నాటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఈసమస్యలు పదేపదే మళ్లీ ఎదురవుతున్నాయని యూనస్ షరీఫ్‌కు చెప్పారు. మరింతముందుకు వెళ్లేందుకు వీలుగా ముందు ఆ సమస్యలు పరిష్కరించాలని కోరారు. పాక్ ప్రధాని షరీఫ్ కూడా యూనస్‌తో అత్యంత సామరస్యపూర్వకమైన చర్చలు జరిగాయని వెల్లడించారు. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక బహుపాక్షిక సహకారం మరింత పెంచుకోవాలన్న నిర్ణయంతో ఉన్నట్లు సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టులు పెట్టారు. వాణిజ్యం, క్రీడలు, సాంస్కృతిక బృందాలను పంపించుకోవడం వంటి వాటితో రెండువైపులా సంబంధాలు పెంచాలని భావిస్తున్నట్లు యూనస్ కార్యాలయం ప్రకటించింది. గత నెలలోనే మొట్టమొదటి కార్గోనౌక పాకిస్థాన్‌నుంచి బంగ్లాదేశ్‌కు విజయవంతంగా వెళ్లింది. చిట్టగాంగ్ ఓడరేవులో కంటైనర్లను అన్‌లోడ్ చేసింది. ఎనిమిదిముస్లింమెజార్టీ జనాభా ఉన్న దేశాలు డి-8 దేశాల కూటమిగా ఆవిర్భవించాయి. ఈ దేశాలమధ్య ఆర్థికపరస్పర సహకారం కోసం ఈకూటమి ప్రారంభం అయింది. సార్క్‌దేశాలతోకూడా తమ సంబంధాలను పునరుద్ధరించుకోవాలనుకుం టున్నట్లు యూనస్ తెలిపారు. పాకిస్థాన్ ఇం డియాలమధ్య పెద్ద ఎత్తున వాగ్వాదాల వల్లనే తమ సంబందాలు నిలిచిపోయాయయన్నారు. వెంటనే సార్క్ నేతలతో సమావేశం నిర్వహించాలని, కనీసం ఒక ఫోటో సెషన్‌గా జరిగినా అది శక్తివంతమైన సందేశం ప్రజల్లోకి వెళ్లినట్లవుతుందని యూనస్ అన్నారు.

# నా మనవడిని నాకు అప్పగించండి: సుప్రీంను ఆశ్రయించిన అతుల్ తల్లి

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** తన ఆత్మహత్యకు గల కారణాలను వివరిస్తూ 40 పేజీల లేఖరాసి మరీ ఆత్మహత్యచేసుకున్న బెంగళూరు టెక్కీ తల్లి ఇపుడు తన మనవడికోసం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నాలుగేళ్ల తన మనవడి బాగోగులు తానే చూసుకుంటానని చెపుతూ అంజుమోడీ హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలుచేసింది. ఇప్పటికీ తన మనవడి ఆచూకీ తనకు తెలియనీయడంలేదని సుభాష్‌తో విడాకులు తీసుకున్న భార్య నికితా సింఘానియా కానీ ఆమె కుటుంబసభ్యులు కాని ఎవ్వరూ చెప్పడంలేదని ఆమె వాపోయింది. అయితే మాజీ భార్యతోపాటు అత్త బావమరిదిలను కూడా అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. ఫరీదాబాద్ బోర్డింగ్ స్కూలులో చేర్పించామని నికితా పోలీసులకు తెలిపింది. ఆమె మామ సుశీల్ సింఘానియావద్ద ఉన్నాడని చెప్పిన సింఘానియా వాస్తవం కాదని తేలింది. సుశీల్ ఈమె చెప్పిన వివరాలను తిరస్కరించారు. బాలుడి వివరాలు తనకు తెలియవని వివరించారు. జస్టిస్ బివినాగరత్న, జస్టిస్ ఎన్ కోటీశ్వర్‌సింగ్‌లతో కూడిన బెంచ్ యుపి, హర్యానా, కర్ణాటక ప్రభుత్వాలకు నోటీసులు జారీచేసి స్పష్టత ఇవ్వాలని ఆదేశించింది. వచ్చే జనవరి 7వ తేదీకి వాయిదా వేసింది. ఈకేసులో ఇప్పటికే అనేకమందిని అరెస్టు చేసారు. నిఖితా సింఘానియాతోపాటు ఆమె తల్లి నిషా సింఘానియా,సోదరుడు అనురాగ్ సింఘానియాలను ఈనెల 16వ తేదీ కర్ణాటక పోలీసులు అరెస్టు చేసారు. స్యూసైడ్‌నోట్, విడియోలు ఆధారంగా వీరిని అరెస్టుచేసారు. వారు ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. ఇపుడు అతుల్ తల్లి అంజుమోడి దాఖలు చేసిన పిటిషన్ మేరకు సింఘానియా కుటుంబం బాలుడి వివరాలు తెలియకుండా చేస్తోందని ఆరోపించారు. సుభాష్ తండ్రి పవన్‌కుమార్ కూడా బాలుడు తమ కస్టడీలోనే ఉండాలని డిమాండ్ చేసారు. ఈలోపు నికిత కుటుంబం ముందస్తు బెయిల్‌కోసం చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయి. 69 ఏళ్ల తనకు ఆరోగ్యపరిస్థితి సక్రమంగా లేదని, తనపై ఆరోపణలు భూతద్దంలో పెద్దవిచేసి చూపిస్తున్నారని న్యాయవాది మనిష్ తివారి వాదించారు. జస్టిస్ అశుతోష్ శ్రీవాస్తవ సుశీల్ ముందస్తు బెయిల్ మంజూరుచేస్తూ కఠినమైన షరతులు విధించారు.





రూ.50 వేల పూచికత్తుతోపాటు పోలీస్ విచారణకు అందుబాటులో ఉండాలని, పాస్‌పోర్టునున అందచేయాలని ఆదేశించింది. సుభాష్ కుటుంబం తన వాదనల్లో నికితా ఆమె కుటుంబసభ్యులు తప్పుడు కేసులతో వేధించారని, సొమ్ములు దండుకున్నారని ఆరోపించారు. సుభాష్ తండ్రి పవన్‌కుమార్, సోదరుడు వికాస్ కుమార్‌లు మాట్లాడుతూ తమకు న్యాయం జరిగేంతవరకూ తమ బిడ్డ అస్తికలను కూడా నిమజ్జనం చేయమని ప్రకటించారు. తమపై నమోదుచేసిన తప్పుడు కేసులన్నీ విత్‌డ్రా అయ్యేంతవరకూ తమకు న్యాయం జరగదని, మా పోరాటం కొనసాగుతుందని బికాస కుమార్ అన్నారు. ఇపుడు ఆబాలుడి భద్రతపై కుటుంబం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# అల్లుడిపై మామ యాసిడ్ దాడి



**థాణె, డిసెంబరు 20:** హనీమూన్‌కు ఎక్కడికి వెళ్లాలనే అంశంపై కొత్త అల్లుడితో గొడవ పడ్డ ఒక మామ తీవ్రస్థాయిలో స్పందించాడు. అల్లుడి ఇంటివద్ద కాపుకాచి యాసిడ్ దాడి చేసాడు. మహారాష్ట్రలోని థాణె జిల్లాలో జరిగిన ఈ ఘటనలో అల్లుడు ఆసుపత్రిలో చేరగా మామ పరారీలో ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అసలేం జరిగిందంటే థాణె జిల్లా కల్యాణ్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న జకీగులామ్‌ముర్తజా ఖోటాల్(65) ఇటీవల తన కుమార్తెను ఇబాద్ అతీక్ ఫాల్కే(29)కి ఇచ్చి వివాహం చేసాడు. హనీమూన్‌వెళ్లేవిషయమై మామా అల్లుళ్లమధ్య వివాదం రేగింది. కాశ్మీర్‌కు వెళతామని ఫాల్కే చెప్పగా వద్దు విదేశాల్లోని ఆధ్యాత్మిక ప్రాంతాలకు వెళ్లాలని ఖోటాల్ సూచించాడు. ఈ విషయమై ఇద్దరిమధ్య మాటామాటా పెరిగింది. ఘర్షణ పెద్దదవుతుండటంతో ఇంట్లోవాళ్లు జోక్యం చేసుకున్నారు. దీనితో ఖోటాల్ తాత్కాలికంగా వెనక్కి తగ్గాడు. అయితే ఖోటాల్‌కు అల్లుడిపై కోపం మాత్రం తగ్గలేదు. సాయంత్రం యాసిడ్ ను సంపాదించి అల్లుడి ఇంటి దగ్గర కాపుకాచాడు. తన కారులో కూర్చుని అల్లుడు వచ్చే వరకూ ఎదురు చూసాడు. ఆఫీసునుంచి ఇంటికి చేరుకున్న ఫాల్కే రోడ్డుపక్కన తన స్కూటర్‌ను పార్క్‌చేసి ఇంట్లోకి వెళుతుండగా ఖోటాల్ సడెన్‌గా ఎదురువచ్చి యాసిడ్ చల్లిపారిపోయాడు. చుట్టు పక్కలవాళ్లు ఫాల్కేను ఆసుపత్రికి తర లించారు. ఈ ఘటనపై ఫాల్కే కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఖోటాల్ కోసం గాలిస్తున్నారు.

# క్రిప్టో కరెన్సీని దోచేస్తున్న ఉత్తర కొరియా హ్యాకర్లు

## సగానికి పైగా వీరే మాయం చేశారని వెల్లడించిన చైనాలసిస్ పరిశోధన గణాంకాలు



**ప్యాంగ్యాంగ్, డిసెంబరు 20:** ఉత్తర కొరియాకు చెందిన హ్యాకర్లు క్రిప్టో కరెన్సీని దోచేస్తున్నారు. ఈ యేడాది మొత్తం 2.2 బిలియన్ డాలర్లు క్రిప్టోలు దొంగతనానికి గురికాగా, వీటిల్లో సగానికి పైగా ఉత్తరకొరియాకు చెందినవారే మాయం చేసినట్లు చైనాలసిస్ అనే సంస్థ పరిశోధన గణాంకాలు చెబుతున్నాయి. ప్యాంగ్‌యాంగ్‌కు చేరిన మొత్తం 1.3 బిలియన్ డాలర్లు ఉంటుందని ఇది పేర్కొంది. చాలామంది రిమోట్ ఐటి ఉద్యోగుల ముసుగులో క్రిప్టో, ఇతర టెక్నాలజీ సంస్థల్లోకి చొరబడుతున్నట్లు వెల్లడించింది. ఇక గతేడాదితో పోలిస్తే క్రిప్టోల చోరీ 21 శాతం వృద్ధి చెందింది. కానీ 2021,22 మధ్యకాలంలో జరిగిన చోరీలతో పోలిస్తే మాత్రం కొంత తక్కువగానే ఉంది. క్రిప్టో ప్లాట్‌ఫాంలపై వినియోగదారులు వాడే ప్రైవేటు కీలోని లోపాల కారణంగానే ఇది చోటు చేసుకుంది. ముఖ్యంగా కేంద్రీకృత ఎక్స్ఛేంజీలు భారీ మొత్తంలో నిధులను నిర్వహిస్తుండటంతో వీటిపై ప్రైవేట్ కీలు ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. ఈ యేడాది జపాన్‌లోని ఎక్స్ఛేంజీ బిఎంఎం బిట్‌కాయిన్‌లో జరిగిన 300 మిలియన్ డాలర్ల విలువైన హ్యాకింగ్ అతి తీవ్రమైంది. ఒక భారత్‌లోని మరో క్రిప్టో ఎక్స్ఛేంజీలో 253 మిలియన్ డాలర్ల విలువైన సొమ్మును దారి మళ్లించారు. ఉత్తరకొరియా ఈ రకమైన దొంగతనాలకు అడ్డాగా మారిందని అమెరికా ప్రభుత్వం పేర్కొంది. ఈ యేడాది అమెరికాలోని 14 మంది ఉత్తరకొరియా వాసులు అమెరికా కంపెనీల నుంచి నిధులను ప్యాంగ్ యాంగ్‌లో ఆయుధ కొనుగోళ్లకు మళ్లించినట్లు సెయింట్ లూయిస్ న్యాయ స్థానం తేల్చింది. ఈ క్రిప్టో స్కాంలకు సంబంధించి ఎవరైనా సమాచారం ఇస్తే 5 మిలియన్ డాలర్లు నజరానా ఇస్తానని అమెరికా ప్రభుత్వం ఇటీవలె ప్రకటిం చింది. ఓ వైపు అమెరికాలో ట్రంప్ రాకతో బిట్‌కాయిన్ ధర లక్ష డాలర్లు దాటేసిన ఈ నివేదిక ఆందోళనకరంగా మారింది. అమెరికాలో క్రిప్టో అనుకూల చట్టాలు వస్తాయని బలంగా ప్రచారం జరుగుతోంది. అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ కమిషన్ చైర్మన్‌గా పాల్ అట్కిన్‌కు ట్రంప్ బాధ్యతలు అప్పగించడం వంటివి కలిసొచ్చాయి.



# ప్రధాని మోడీతో మంచి స్నేహానుబంధం

## రష్యా అధ్యక్షుడు పుతిన్

**మాస్కో, డిసెంబరు 20:** భారత ప్రధాని నరేంద్ర మోడీతో తనకు మంచి అనుబంధం ఉందని రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడించారు. ప్రపంచ నేతల్లో తనకున్న స్నేహితుల్లో ఆయనొకరని తెలిపారు. వార్షిక విలేకరుల సమావేశంలో భాగంగా అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. ఈ సందర్భంగా ఆసక్తికర సంభాషణ చోటు చేసుకుంది. ప్రపంచనేతలోలన ఎవరితో నాలుగు మాటలు పంచుకుంటూ కప్ టీ షేర్ చేసుకోవాలనుకుంటున్నారని పుతిన్‌కు ప్రశ్న ఎదురైంది. దానికి బదులిస్తూ తన మిత్రుల పేర్లు తెలియజేశారు. 'జర్మనీ మాజీ ఛాన్సలర్ హెల్ముట్ కోల్ , ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు జాక్వెస్ చిరాక్, ఇటలీమాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోనీతో నాకు మంచి అనుబంధం ఉంది. అలాగే ఆసియాలో భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ నాకు మిత్రులు' అని వెల్లడించారు. బ్రిక్స్ గ్రూప్ గురించి పశ్చిమదేశాలు వ్యక్తం చేస్తోన్న ఆందోళనను ఉద్దేశించి ఓ సందర్భంలో భారత విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ చేసిన వ్యాఖ్యను పుతిన్ ప్రస్తావించారు. 'బ్రిక్స్ పశ్చిమదేశాలను వ్యతిరేకించే గ్రూప్ కాదు. అలా అని వాళ్ల గ్రూప్ కూడా కాదు. అది మంచి వ్యాఖ్య. అది ఏ దేశానికి వ్యతిరేకంగా పనిచేయడం లేదు. సభ్యదేశాల ప్రయోజనం కోసం మాత్రమే పనిచేస్తోంది'అనిపుతిన్ అన్నారు. ఆ గ్రూప్‌లో బ్రెజిల్, చైనా,దక్షిణాఫ్రికా,రష్యా, ఇండియా సభ్యదేశాలు. పుతిన్ సందర్భం వచ్చినప్పుడల్లా ప్రధాని మోడీతో ఉన్న స్నేహం, భారత్ అనుసరిస్తోన్న విధానాలను ప్రశంసిస్తుంటారు. ఈ యేడాది రెండుసార్లు మోడీ రష్యాకు వెళ్లారు. ఈ అక్టోబరులో బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న ఆయన దౌత్యం, చర్చలకు భారత్ మద్దతిస్తుందని, యుద్ధానికి కాదని పునరుద్ఘాటించారు. ఇదిలా ఉంటే భారత్ పంపిన ఆహ్వానం మేరకు పుతిన్ కూడా త్వరలో మన దేశంలో పర్యటించనున్నారు. దీనికి సంబంధించి 2025 ప్రారంభంలో తేదీలు ఖరారు చేస్తామని క్రెమ్లిన్ వెల్లడించింది. ప్రతియేటా ఒకసారి సమావేశం కావాలని ఇరువురు నేతలు అంగీకారానికి వచ్చారని, ఇందులో భాగంగా ఈసారి పుతిన్ భారత్‌కు రానున్నారని తెలిపింది.

# సంభాల్ ఎంపిపై రూ.1.91కోట్ల విద్యుత్ జరిమానా

## తండ్రి పైనా మరో కేసు నమోదు



**సంభాల్, డిసెంబరు 20:** యుపిలోని సంభాల్ విద్యుత్‌శాఖ అధికారులు లోక్‌సభ ఎంపి జియా ఉర్ రెహమాన్‌పై 1.91 కోట్ల జరిమానా విధించారు. అంతేకాకుండా ఆయన నివాసానికి విద్యుత్‌కనెక్షన్‌ను కూడా కట్‌చేసారు. అక్రమంగా చట్టవిరుద్ధంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డారని ఆయనపై అభియోగాలు నమోదయ్యాయి. ముందురోజే సమాజ్‌వాది ఎంపిపై విద్యుత్‌చట్టం 135 పరిధిలో ఆయనపై కేసు నమోదుచేసారు. ఆయన తండ్రి మామ్లుకుర్ రెహమాన్ బార్క్‌పైనా విద్యుత్ అధికారులు కేసులు నమోదు చేసారు. దీపాసారాయ్ ప్రాంతంలో ఆయన నివాసంలో విద్యుత్ అధికారులు తనిఖీలు చేస్తుండగా వారిని బెదిరించారని కేసులు నమోదయ్యాయి. సంభాల్‌లో శుక్రవారం కూడా విద్యుత్ తనిఖీలు కొనసాగాయి. ఎంపిపై ప్రత్యేకించి 1.91 కోట్లు జరిమానా విధించారు. ఆయన నివాసానికి విద్యుత్ కనెక్షన్‌ను కూడా కట్ చేసినట్లు సంభాల్ ఎస్ఇ వినోద్‌కుమార్ తెలిపారు. మీటర్‌ను బైపాస్‌చేసి విద్యుత్ వినియోగిస్తున్నారని తనిఖీల్లో ఈ విషయం బయటపడిందన్నారు. సంభాల్ మసీదు సర్వే ఉద్రిక్తతలపరంగా పోలీసులు నమోదు చేసిన కేసుల్లో జియావుర్ రహమాన్‌పైనా కూడా ఒక కేసు ఉంది. కోట్‌గర్వి ప్రాంంలో జమా మసీదును సర్వేచేస్తున్న సమయంలో చెలరేగిన హింసకు సంబంధించి ఈ కేసులు నమోదయ్యాయి. ఆనాటి ఘర్షణల్లో నలుగురు చనిపోయిన సంగతి తెలిసిందే. సంభాల్ ఎస్పీ కృష్ణకుమార్ బిష్ణోయ్ మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ శాఖకు చెందిన సంతోష్ త్రిపాఠిని ఈప్రాంతంలో విద్యుత్ తనిఖీలు చేయాలని ఆదేశించారని, ఎంపి నివాసం తనిఖీ సమయంలో రెహమాన్ తండ్రి మామ్లుకుర్ రెహమాన్ బార్క్ ఇంజనీర్లు అజయ్‌కుమార్ శర్మ, వికె గంగాల్‌లను దూషించారని, విధులకు ఆటంకం కలిగించారని తెలిపారు. ఈ సంఘటన మొత్తం విడియో రికార్డింగ్ జరిగిందని తెలిపారు. నఖాసా పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసారు. బార్క్‌తోపాటు మరో ఇద్దరు వాసిమ్, సల్మాన్‌లపై కేసులు నమోదయ్యాయి. రెండు రోజుల తర్వాత ఎంపి నివాసంలో స్మార్ట్ మీటర్లను ఏర్పాటుచేసారు. గడచిన ఆరునెలల్లో మీటర్లు జీరో యూనిట్ వినియోగాన్ని చూపిస్తున్నట్లు అనుమానం రావడంతో వాటిపై తనిఖీలు చేసారన్నారు. 16.48 కిలోవాట్ లోడ్ ఉన్నట్లు గుర్తించారు. రెండు మీటర్లను ల్యాబ్‌కు పంపించామని, ఎంఆర్ఐ పరీక్షలో ఈ మీటర్లను ట్యాంపరింగ్ చేసారన్నారు. తనిఖీల్లో తమను ఎంపి తండ్రి బెదిరించారని అన్నారు.

# రెండు ట్రక్కులు ఢీ: 11 మంది మృతి

## సుమారు 40 మందికిపైగా తీవ్ర గాయాలు

**జైపూర్, డిసెంబరు 20:** నగరంలోని ఒక పెట్రోలు పంపు బయట రెండు ట్రక్కులు ఢీకొన్న ప్రమాదంలో 11 మంది చనిపోగా మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. అజ్మీర్ రోడ్డులోని పెట్రోలు పంపువద్ద ఉదయం 5.30 గంటలకు ఈ ప్రమాదం సంభవించింది. సిఎన్‌జి ట్యాంకర్ పెట్రోలు పంపు వద్ద పార్క్ చేసి ఉండగా మరోట్రక్కు వచ్చిన ఢీకొనడంతో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఫైర్ అధికారుల వివ రాలప్రకారం 40 మందికిపైగా తీవ్ర గాయాల పాలయ్యారని, వీరిలో 28 మంది పరిస్థితి విషమంగా ఉందన్నారు. ముందు మంటలను అదుపులోకి తెచ్చి పరిస్థితిని సాధారణ స్థితికి తెస్తున్నట్లు అగ్నిమాపక అధికారులు తెలిపారు. బాధితులందరినీ ఆసుపత్రులకు తరలించారు. 300 మీటర్ల పరిధిలో ఉన్న వాహనాలకు కూడా ఈ మంటలు వ్యాపించాయి. ఇవన్నీ కూడా పూర్తిగా కాలిపోయాయి. అనేకమంది డ్రైవర్లకు కూడా కాలిన గాయాలతో ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో కొందరిపరిస్థితి విషమంగా ఉంది. ఎగిసిపడిన మంటలతోపాటు దట్టమైన నల్లటిపొగ ఆ ప్రాంతం మొత్తం చుట్టుముట్టింది. స్థానికుల కథనం ప్రకారం ఈ పేలుడు సుమారు పది కిలో మీటర్లవరకూ విస్తరించిందని వెనువెంటనే మరి కొన్ని పేలుళ్ల శబ్దాలు కూడా వినిపించాయని, వీటిలో ఎక్కువ ఇంధన ట్రక్కులే ఉన్నట్లు తెలిపారు. కాగా ఢీకొన్న ట్రక్కుతోపాటు మిగిలిన ట్యాంకర్లలో కూడా రసాయనాలు నింపి ఉన్నట్లు ఎస్‌హెచ్ఒ మనిష్‌గుప్తా వెల్లడించారు. ఈ ప్రమాదంలో దగ్ధం అయిన వాహనాల సంఖ్య ఇప్పటికీ ఇదమిద్ధంగా తెలియడంలేదని భాంక్రోటా ఎస్‌హెచ్ఒ తెలిపారు. రాజస్థాన్‌ప్రమాదంపై ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మ, ప్రధానిమోడీలు వెంటనే స్పందించారు. పిఎం తన సహాయనిధినుంచి రెండులక్షలరూపాయలు మృతుల కుటుంబాలకు, గాయపడినవారికి 50 వేల వంతున పరిహారంప్రకటించారు. ప్రమాదం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తంచేసిన ప్రధాని క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకూడా ప్రమాదంపట్ల సంతాపం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్‌శర్మ ఆసుపత్రుల్లోని బాధితులను పరామర్శించారు. స్థానిక యంత్రాంగం అత్యవసర సర్వీసులన్నింటినీ ఈ ప్రమాదం కోసమే వినియోగించారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ముఖ్యమంత్రితో మాట్లాడి పరిస్థితిపై ఆరాతీసారు.




# రాయ్‌గఢ్‌లో బస్సు ప్రమాదం: ఐదుగురు మృతి, 27 మందికి గాయాలు



**రాయ్‌గఢ్, డిసెంబరు 20:** మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ హైవేపై ప్రయాణీకులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి బోల్తాపడటంతో ఐదుగురు స్పాట్‌లోనే చనిపోగా మరో 27 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రైవేటుబస్సు స్టీరింగ్ అదుపు తప్పడంతో ఒక్కసారిగా బస్సు బోల్తాపడింది. మృతుల్లో ముగ్గురు మహిళలు కూడా ఉన్నారు. జాదవ్‌కుటుంబానికి చెందిన వారు పూణెలోనిలోహేగాంవ్ నుంచి మహద్‌లోని బిర్‌వాడికి పెళ్లికి వెళుతున్నారు. మృతులను సంగీతా జాదవ్, గౌరవ్ దరాడే, శిల్పా పవార్, వందనా జాదవ్, మరొక గుర్తుతెలీని పురుషుడు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. రాయ్‌గడ్ ఎస్పీ సోమ్‌నాథ్ ఘార్గే మాట్లాడుతూ ఉదయం తొమ్మిదిన్నర గంటలకు పర్పుల్‌ట్రావెల్స్ ప్రైవేటు బస్సు ఈ ప్రమాదానికి లోనయిందని, తమ్హిని ఘాట్ ప్రాంతంలో జరిగిన ఈప్రమాదంలో 27 మందికి గాయాలయ్యాయని వారిని మాన్‌గాంవ్ గ్రామీణ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఎఫ్ఐఆర్ నమోదుచేసామని, బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే ఈప్రమాదంజరిగినట్లు భావిస్తున్నామని చెప్పారు.

## మహాస్వాప్నికుడు పుస్తకాన్ని ఖతార్‌లో ఆవిష్కరించిన గంటా

విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురించి సీనియర్ పాత్రికేయుడు విక్రమ్ పూల రచించిన మహాస్వాప్నికుడు పుస్తకాన్ని ఖతార్ పర్యటనలో ఉన్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం ఆవిష్కరించారు. కువైట్‌లో స్థిరపడిన రపవాసాంధ్రుడు వెంకట్ కోడూరి ప్రచురించిన ఈ పుస ్తకలంఓ చంద్రబాబు బాల్యం, విద్యాభ్యాసం, రాజకీయం తదితర వివరాలతోపాటు రాజకీయంగా ఆయన ఎదుర్కొన్న కష్ట సాదింపు పరిణామాలను కూడా ప్రస్తవించారు. ఎన్ఆర్ఐ టీడీపీ అధ్యక్షుడు రాధాకృష్ణ కూడా పుస్తకావిష్కరణలో పాల్గొన్నారు.

## శ్రీకాకుళంలో ఘనంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

విశాఖపట్నం. డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ, ఒడిశా, రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ సిఎంఆర్ టెక్స్‌టైల్‌స జ్యూయలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిఎంఆర్ షాపింగ్ మాల్‌ను మరింత పెద్దగా మరింత విశాలంగా జి టి రోడ్డు సూర్యమహల్ జంక్షన్ శ్రీకాకుళం లో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగాపశుసంవర్ధక , పాడిపరిశ్రమ అభివృద్ధి మత్స్యశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు స్థానిక మ్మెల్యే శాసనసభ్యులు కూన రవికుమార్, ఆముదాలవస శాసనసభ్యులు డా కె సోమేశ్వరరావు, గొండు శంకర్,ఆముదాలవలస ఎమ్మెల్యే డా. కె సోమేశ్వరరావు టెక్స్‌టైల్స్ విభాగం మొదటి కొనుగోలు చేశారు. ప్రముఖ వ్యాపారవేత్త పత్తి ఆనందరావు, ల్యాండ్ లార్డ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ సిఎంఆర్ అంటే తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణతో పాటు ఒడిస్సా రాష్ట్రాలలో కూడా అందరికీ తెలిసిన ఏకైక బ్రాండ్‌గా గుర్తింపు తెచ్చుకుందన్నారు. ఇక్కడ సామాన్యులకు అన్నీ అందుబాటు ధరలలో లభిస్తున్నాయన్నారు. సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ తమ సంస్థను గత 4దశాబ్దాలుగా ఏపీ తెలంగాణ ప్రజలు ఆదరిస్తున్నారని తెలుపుతూ సిఎంఆర్ షాపింగ్ మాల్ ను విశాలంగా జిటిరోడ్డు సూర్యమహల్ జంక్షన్ లో ప్రారంభించడం చాలా సంతోషంగా వుందన్నారు. తమ సొంత మగ్గాలపై నేయించిన వస్త్రాలను మార్కెట్‌లో మరెవ్వరూ ఇవ్వని ధరలకు అందిస్తుందన్నారు. సిఎంఆర్ మేనేజింగ్ మావూరి మోహన్‌బాలాజీ మాట్లాడుతూ సిఎంఆర్ అంటే ది వన్ స్టాప్ షాప్ అన్నారు. ఫ్యామిలీ అందరికీ నచ్చే విధంగా అన్ని రకాల వెరైటీలు, డిజైన్స్ లభిస్తాయన్నారు. తమ వద్ద అందరికీ అందుబాటు ధరలలో లక్షలలో డిజైన్లు వేలల్లో లభిస్తాయన్నారు. ప్రముఖ సినీతార శ్రీలీల ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం అన్ని సెక్షన్లు తిరిగి అన్ని రకాల వస్త్రాలను పరిశీలించి ఇక్కడ అన్ని రకాల వస్త్రాల క్వాలిటీ చాలాబాగుందన్నారు. రీజనబుల్ ప్రైస్‌లో లభిస్తున్నాయన్నారు. అభిమానులతో సెల్ఫీలు దిగి తమ డ్యాన్సుతో ఫ్యాన్సును ఉర్రూతలూగించారు.

## 27 నుంచి విశాఖలో నృత్య శిఖరాగ్ర సమావేశం

విశాఖపట్నం, డిసెంబరు 20, ప్రభాతవార్త

భారతీయ సాంస్కృతిక చరిత్రలో ఓ సరికొత్త సువర్ణాధ్యాయం ఆంధ్రప్రదేశ్‌లో మొదలైందని రాష్ట్ర సాంస్కృతిక శాఖామంత్రి కందుల దుర్గేష్ అభివర్ణించారు. ఈనెల 27 నుంచి విశాఖలో నృత్య శిఖరాగ్ర సమావేశం విశాఖలో ఏర్పాటు చేయటం ఎంతో ఆనందకరంగా ఉందని అన్నారు .శుక్రవారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఈ మేరకు మూడు రోజుల షెడ్యూల్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఐటీడీసీ వ్యవస్థాపకులు బత్తిన రంగ విక్రమ్ కుమార్(గౌడ్), రైటర్స్ అకాడెమీ చైర్మన్, ముఖ్య సలహాదారు వి.వి. రమణ మూర్తితో కలిసి రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ ను సర్క్యూట్ హౌస్‌లో మూడు రోజుల షెడ్యూల్ ను ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ తెలుగువారి సాంస్కృతిక రాజధాని విశాఖపట్నం ఖాతాలో ఈ ప్రతిష్ఠాత్మక ఘనత జమకానుండటం మరింత ఆనందదాయకమన్నారు. నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ, వ్యవస్థాపక అధ్యక్షుడు, ద డ్యాన్స్ ఇండియా ఆంగ్ల మాసపత్రిక సంపాదకుడు బత్తిన రంగ విక్రమ్ కుమార్(గౌడ్) సారథ్యంలో మూడు రోజులపాటు నగరంలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో శుక్ర,శని, ఆదివారాల్లో, గ్రాండ్ ఫినాలే ఎంజీఎం పార్కులో నిర్వహించతలపెట్టిన ఐటీడీసీ సంప్రదాయ నాట్య, సాంస్కృతిక రంగానికి తలమానికంగా నిలిచిపోతుందని మంత్రి దుర్గేష్ కితాబిచ్చారు. మూడురోజులపాటు నృత్య ఝరులతో ఉర్రూతలూగించే సభలు, సదస్సులు, చర్చలు, ప్రదర్శనలు డాబాగార్డెన్స్‌లోని అల్లూరి విజ్ఞానకేంద్రంలో ఏర్పాటు చేసినట్టు ఐటీడీసీ ఫౌండర్ బి.ఆర్. విక్రమ్ కుమార్ (గౌడ్) వివరించారు. మూడో రోజైన 29వ తేదీ ఆదివారం సాయంత్రం వుడాపార్కును ఆనుకొని ఉన్న ఎంజీఎం పార్కులో జరిగే గ్రాండ్ ఫినాలేకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడుముఖ్య అతిథిగా, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ హాజరయ్యే ఈ నృత్య శిఖరాగ్ర సమావేశాల ప్రణాళిక(షెడ్యూల్) ను హాజరై మూడురోజుల కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రముఖుల్ని, కళాకారుల్ని నిర్వాహకుల తరపున సత్కరించ నున్నట్టు వెల్లడించారు. ఈ వర్క్ షాప్ లో పశ్చిమ బెంగాల్, అస్సాం, తెలంగాణ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు వంటి వివిధ రాష్ట్రాలకు చెందిన నాట్య నిపుణులు, కళాకారులు ఈ మూడు రోజుల ఉత్సవంలో పాల్గొంటారు. యునైటెడ్ కింగ్‌డమ్(యూకే), యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), శ్రీలంక తదితర దేశాలకు చెందిన నాట్య నిపుణులు కూడా నృత్యాల ఈ వేదికపై ప్రదర్శించనున్నారు. అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఐటీడీసీ2024 మూడు రోజుల పాటు ప్రముఖ కళాకారుల నృత్య పోటీలు, ఎలైట్ ప్రదర్శనలు, సెమినార్లు, వర్క్‌షాపులతో అద్భుతంగా ఉల్లాసంగా ఉత్సాహ భరితంగా ఉండేలా నిర్వాహకులు సిద్ధం చేశారు.

## వైకాపాకు ఆడారి ఆనంద్‌కుమార్ రాజీనామా

7వ పేజీ తరువాయి..

ఆయన మాట్లాడుతూ విశాఖ డైరీ అభివృద్ధి కొరకు పూర్తిస్థాయి సమయాన్ని కేటాయించేందుకు ఆడారి ఆనంద్‌కుమార్ వైకాపాకు రాజీనామా చేసినట్లు తెలిపింది. ఇదే రీతిలో డైరెక్టర్లుగా కొనసాగు తున్న 9మంది వైఎస్సార్ పార్టీకి రాజీనామా చేశారు వీరిలో శరగడం పరమా వెంకట శంకర్రావు, పిల్లా రమణమూర్తి, శీరంరెడ్డి సూర్యనారాయణ, కోళ్ల కాటమయ్య, దాడి పవన్‌కుమార్, ఆరంగి రమణబాబు, చిటిరెల రాజుబాబు, రెడ్డి రామకృష్ణ , సుందరపు ఈశ్వర్ పరదేశి గంగాధర్‌లు వున్నారు. వీరంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయానికి రాజీనామా పత్రాలు పంపించారు.

## మతిస్థిమితం లేని మహిళపై అత్యాచారం..

నక్కపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

మతిస్థిమితం లేని ఒక మహిళపై (43) ఏళ్ల వ్యక్తి అత్యాచారానికి పాల్పడిన సంఘటన ..! ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి ఎస్. రాయవరం మండలం గుర్రాజుపేట కి చెందిన (21 )ఏళ్ల మతిస్థిమితం లేని మహిళ గురువారం ఉదయం సంత బొమ్మ సెంటర్ వద్దకు చేరుకొని అక్కడి నుంచి అమ్మమ్మ వాళ్ళు ఇంటికి వెళ్లాలని ప్రయత్నించగా అదే రహదారిలో వస్తున్న (45 )ఏళ్ల ఒక వ్యక్తి అమ్మ మీ ఇంటికి తీసుకెళ్తానని మాయమాటలు చెప్పి పక్కనే ఉన్న అంగన్వాడీ కేంద్రం ముందు నుండి ఒక రైతు ఇంటి వద్దకు తీసుకువెళ్లాడు. అక్కడ అత్యాచారానికి పాల్పడుతుండగా కేకలు వినబడడంతో అంగన్వాడీ కేంద్రం నిర్వాహకురాలు ఆ మహిళ తల్లికి సమాచారం అందజేయడంతో హుటాహుటిన అక్కడికి చేరుకొని చూసేసరికి ఆ వ్యక్తి అత్యాచారానికి పాల్పడుతున్నట్టు గుర్తించారు. తల్లి సంఘటన స్థలానికి చేరుకుంటే అక్కడి నుంచి కోర్టు నాగరాజు పరారయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ .రాయవరం సీఐ లచ్చు రామకృష్ణ , నక్కపల్లి సిఐ కె కుమార్ స్వామిల నేతృత్వంలో ఎస్సై విభీషణరావు చేరుకొని బాధితురాలు పరిస్థితిని గమనించి హుటాహుటిన వైద్య పరీక్షల నిమిత్తం అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అత్యాచారానికి పాల్పడిన నిందితుడు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ .రాయవరం ఎస్సై విభీషణరావు గురువారం కేసు నమోదు చేశారు. శుక్రవారం సాయంత్రం సంఘటనకు సంబంధించిన సర్కిల్ కార్యాలయంలో నర్సీపట్నం డిఎస్పి మోహన్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎస్. రాయవరం గుర్రాజుపేటకి చెందిన (25 )సంవత్సరాల వయసు కలిగిన ఒక మానసిక మహిళ మహిళపై అత్యాచారానికి పాల్పడినట్టు తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని చెప్పారు. అంగన్వాడీ కేంద్రం సమీపంలో ఉన్న విషయాన్ని గమనించి అదే గ్రామానికి చెందిన కోర్ని నాగరాజు మాయమాటలు చెప్పి అమ్మమ్మ వాళ్లింటికి తీసుకెళ్తానని ప్రయత్నం చేశాడని తీసుకెళ్లిన ఈ సంఘటనకు పాల్పడ్డాడని ఆయన చెప్పారు. అక్కడ నుండి పరారైన నాగరాజు కోసం సీఐలు రామకృష్ణ, కుమారస్వామి, ఎస్ఐ విభీషణరావు గాలింపు చర్యలు చేపట్టగా అడ్డరోడ్ సమీపంలో పట్టుబడ్డారని ఆయన చెప్పారు. పట్టుకున్న నిందితుడు నాగరాజును అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు ఆయన స్థానిక విలేకరులకు తెలిపారు. 24 గంటల్లో వరకైనా నిందితుడిని పట్టుకున్న విషయంలో పెద్ద ఎత్తున వారిని నక్కపల్లి ఎస్. రాయవరం సర్కిల్ సిఐలు లచ్చు రామకృష్ణ ,కే .కుమార్ స్వామి, ఎస్సై విభీషణరావు లతోపాటు పోలీసులను ఆయన అభినందించారు.

## విశాఖ ఆర్టీసి బస్సు కాంప్లెక్స్‌లో ..

విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం ఉదయం విశాఖపట్నంలోని ఆర్టీసి బస్సు కాంప్లెక్స్ ను రీజనల్ చైర్మన్ దొన్ను దొరతో కలిసి సందర్శించారు. కాంప్లెక్స్ లో ప్రయాణీకులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసు కున్నారు. నాణ్యమైన ఉత్పత్తులు ప్రయాణీకులకు అందించాలని పలు దుకాణాలు, హోటల్ నిర్వాహ కులకు మంత్రి సూచన చేశారు. హోటల్ లో అల్పాహారం సేవించి, టీ తాగారు. అనంతరం బస్సులో ప్రయాణికులతో ముచ్చటించారు. రీజనల్ చైర్మన్ దొన్ను దొర, ఆర్టీసి అధికారులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగకు అందుబాటులోకి అమెజాన్ ఫెస్టివ్ స్టోర్

విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఈక్రిస్మస్ సందర్భంగా ప్రత్యేకంగా ఇచ్చిపుచ్చుకున్న బహుమతులు ఇతరత్రా సామాగ్రి విభిన్న తరహా ఉప కరణాల ఒకే వోటు దొరికేలా ఫెస్టివల్ స్టోర్ ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అమెజాన్ డాట్ ఇన్ ప్రతినిధి చెప్పారు. వన్‌స్టాప్ షాప్ ఫెస్టివల్ స్టోర్ డిసెంబర్ 18నుండి డిసెంబర్ 25వరకు స్టోర్ ఉంటుందన్నారు. తప్పకుండా కలిగి ఉండవలసిన సామగ్రులు స్టైలిష్ హ్యాండ్ బ్యాగ్లు స్మార్ట్ టెక్ యాక్సెసరీలు క్రిస్మస్ దుస్తులతో సహా వివిధ ఎలక్ట్రానిక్స్ లో లక్షలాది ఉత్పత్తులను ఇంకా మరెన్నో సామాగ్రులు అన్నారు. అదనంగా ప్రజాదరణ పొందిన బ్రాండ్ల శామ్సంగ్ ఫాస్ట్రాక్ డ్యూరాసెల్ ఫాసిల్ జీవ, అమెజాన్ అలెక్సా ఫాస్ట్రాక్ ఎన్సెలైల్ మిల్టన్, లావి మగార్ అలెన్ సోలీ ఫిలిమినర్ 21 ఇంకా మరెన్నో బ్రాండ్ల కెందిన వివిధ విభాగాలలో విస్తృతశ్రేణి ఉత్పత్తులను బహూకరించేందుకు కస్టమర్ డీల్స్ ఆఫర్ల కోసం స్టోర్లో ఇక్కడ వెదకవచ్చునని చెప్పారు.

## నేడు విశాఖలో నూర్ భాషాల గర్జన



విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఏళ్ల తరబడి గుర్తింపు కోసం పోరాటం చేస్తున్న నూర్ బాషా దూదేకుల ముస్లిం సంఘాలు ఇప్పుడు జన గర్జనకు పిలుపునిచ్చాయి. ఈ నెల 21న శనివారం పెందుర్తి పోర్టు కల్యాణ మండపంలో చలో పెందుర్తి.. జై దూదేకుల ముస్లిం ఇండియన్, ముస్లిం మైనారిటీ, ఏపీ నూర్ భాషా ముస్లిం సంఘం ప్రతినిధుల ప్లీనరీ సమావేశం నిర్వహి0చనున్నారు. ఈ మేరకు ఆయా సంఘాల ప్రతినిధులు బుధవారం విశాఖలోని పబ్లిక్ లైబ్రరీలో మీడియాతో మాట్లాడారు. చట్టసభల్లో తమకూ ప్రాతినిధ్యం కల్పించాలని, దామాషా లెక్కల ప్రకారం తమకు దక్కాల్సిన సంక్షేమ పథకాలు అందేలా చూడాలని నేతలు డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ రెహమాన్ (గాజువాక), ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి, తాడి దేముడు, ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఇబ్రహీం, ఆహ్వాన కమిటీ చైర్మన్ షేక్ ఖాన్, ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు షేక్ బాబ్జీ (నూతన అధ్యక్షుడు), రాజమండ్రికి చెందిన నేత షేక్ సుభాన్, ఉత్తరాంధ్రా వర్కింగ్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక వేడుకలతో విద్యార్థుల్లో సృజనాత్మకత

విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త



తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో జ్ఞాన్ 2కె24 పేరుతో రెండు రోజులు పాటు జరగనున్న వైజ్ఞానిక వేడుకలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. అవంతి విద్యా సంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఈ కార్యక్రమానికి హాజరై అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అనేక రంగాలలో ఉద్యోగ అవకాశాలు విస్తృత స్థాయిలో అందుబాటులో ఉన్నాయి. పాఠ్య పుస్తకాల్లోని మూల సిద్ధాంతాలు వాటి ప్రయోగాత్మక నైపుణ్యంపై అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగ సాధనకు ప్రాక్టికల్ నాలెడ్జ్ ముఖ్యమైనది అని ఉద్ఘాటించారు. విద్యార్థులకు తరగతి గదిలో చెప్పే పాఠాలతో పాటు ప్రయోగశాల పరిజ్ఞానం కూడా కీలకం. ఈ ఉత్సవానికి వివిధ కళాశాలలు నుండి సుమారు 3000 మంది విద్యార్థులు పాల్గొని, సుమారు 102 ప్రాజెక్టలను ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టును వాటి ఉపయోగము గురించి అడిగి తెలుసుకున్నారు. ఇందులో ముఖ్యాముగా ట్విన్ సీలెండర్ పంప్ అనేది లిక్విడ్లు ఒకచోటనుండి ఇంకో చోటికి చేరవేయడానికి ఇది రెసిప్రొకెటింగ్ సిస్టమ్ ద్వారా సమర్థవంతంగా పనిచేస్తుంది. అలాగేపెడల్ ఆపరేటేడ్ ఫ్లోర్ గ్రైండర్ అనేది చాలా సులువుగా ఎటువంటి ఎలక్ట్రిసిటీ కానీ, ఇంధన ఖర్చు లేకుండా ఉపయోగపడుతుంది, సోలార్ ఈ ట్రైక్ అనేది సోలార్ ఎనెర్జీ ఉపయోగించుకొని నడిచే ముడు చక్రాల వాహనము గూర్చి ఇరుకైన ప్రదేశాలలో కూడా వెళ్ళడానికి వీలుగా డ్రోన్ ఉపయోగం నమూనా గురించి, ఏన్టి స్లీప్ అలారమ్ వలన ప్రయాణ సమయములో అనుకోకుండా డ్రైవర్ నిద్ర పోయినట్లయితే ఇది అలెర్ట్ చేస్తుంది అనే అనేక విషయాలు గురుంచి తెలుసుకొని విద్యార్థులను ప్రశంసించారు. ఈ సాంకేతిక ఉత్సవంలో టెక్నికల్ క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్పో, పేపర్ ప్రెజెంటేషన్, పోస్టర్ ప్రిజంటేషన్స్, ఎక్స్పర్ట్ టాక్స్, ఐడియాథాన్, హెకథాన్, కోడ్ తంత్ర వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి ప్రొఫెసర్ ఆర్.వి. రాజకుమార్ వాసన వస్తుంది అంట, ఫార్మర్ ఎమిరేట్స్ అండ్ ఫార్మర్ ప్రొఫెసర్, ఐ.ఐ.టి, ఖరగ్ పూర్, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రయోగాలపైన నైపుణ్యం, భవిష్యత్తుపై దిశా నిర్దేశం చేశారు. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజషన్ ఎన్నో శాస్త్ర సాంకేతిక రంగాలలో నైపుణ్యము సాధించిందని విద్యార్థులకు వివరించారు. మిస్టర్ నర్రా సురేష్ గారు, గ్రూప్ ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్ఫోసిస్, విశాఖపట్నం, ప్రతి ఒక్క విద్యార్థికి ఉద్యోగం పొందాలని కోరుకుంటుందని, రాబోయే రోజుల్లో ఇన్ఫోసిస్, విశాఖపట్నం సంస్థలో ఉద్యోగ అవకాశములు విస్తృత స్థాయిలో అందుబాటులో ఉన్నాయని వాటిని పొందెందుకు ప్రతి ఒక్కరు మారుతున్న పరిస్థితులను బట్టి నూతన సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చు కోవాలని చెప్పారు. మిస్టర్ ఎన్.నరేష్ కుమార్, సైంటిస్ట్–ఇ ఎట్ ఆంధ్రప్రదేశ్, మెడ్‌టెక్ జోన్ లిమిటెడ్, విశాఖపట్నం, కళాశాలలో వైజ్ఞానిక వేడుకలు నిర్వహించడం వల్ల విద్యార్థుల సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని, విద్యార్థులకు ఉద్యోగ సాధనే లక్ష్యంతో కృషి చేయాలనీ అని హితవు పలికారు. పరిశ్రమలకు తగిన విధంగా విద్యార్థులను సిద్ధంగా తయారుచేయాలని సూచించారు.

## 22న హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

మాధవధార, డిసెంబర్ 20, ప్రభాతవార్త

హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్ వెల్ఫేర్ అసోసియేషన్ 28వ సర్వసభ్య సమావేశం మరియు పిక్నిక్ ను ఈనెల 22వ తేదీ ఆదివారం మాధవధార మాధవస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చౌదరి అప్పారావు తెలిపారు. పోర్ట్ అండ్ డాక్ వాటర్ ఫ్రంట్ వర్క్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి మసీన్, విశాఖపట్నం పోర్టు అథారిటీ డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబె, కె.వి గుప్తా, రామకృష్ణ,ఇతర అధికారులు, మెడికల్ ఆఫీసర్లు పాల్గొని పెన్షనర్ లను ఉద్దేశించి పెన్షనర్ల సమస్యలపై ప్రసంగిస్తారని తెలిపారు. హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్ సంఘం లో సీనియర్ పెన్షనర్లను ఆత్మీయంగా సన్మానించడం జరుగుతుంది తెలిపారు. ఈ సమావేశంలో బిడబ్ల్యుఎన్‌సి ఒప్పందంపై పెన్షనర్లనకు రావలసిన పెన్షన్ ఏరియాస్, 65,70,75 సంవత్సరాల వారికి అదనపు పెన్షన్ చెల్లించుటకు కేంద్ర ప్రభుత్వంతో జరుగుతున్న సంప్రదింపులు,కేంద్ర ప్రభుత్వాలు పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ చేయడం,మొదలగు విషయాలపై చర్చ జరుగునన్నారు. కావున ఈనెల 28వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మాధవస్వామి ఆలయ ప్రాంగణంలో ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కావున ఈ సర్వ సభ్య సమావేశంలో హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొవాలని హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చౌదరి అప్పారావు కోరుతునట్లు తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న గోమాంసం..

నక్కపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

గుట్టుచప్పుడు కాకుండా జాతీయ రహదారి మీదుగా గోమాసాన్ని తరలిస్తుండగా నక్కపల్లి పోలీసులు కంటపడింది. పోలీసుల అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. విజయనగరం సమీపంలో ఉన్న సంతపాలెం వద్ద నుంచి రాజమండ్రి వైపు మినీ కంటైనర్ లో 5000 కేజీలు తో వస్తున్న వాహనాన్ని రాబడిన సమాచారం మేరకు కుమార్ స్వామి నేతృత్వంలో ఎస్సై సన్నీ బాబు తో పాటు మిగతా సిబ్బంది మండలంలోని వేంపాడు టోల్ ప్లాజా వద్ద పట్టుకున్నారు. ఈ మేరకు సీఏకే. కుమారస్వామి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ గోమాంసం ఎవరికి తెలియకుండా తరలిద్దామనుకున్నారని, కానీ వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం ఉదయం వాహనాలు తనిఖీ చేయగా 5000 కేజీలున్న సుమారు 15 లక్షల విలువచేసే గోమాంసాన్ని తరలిస్తున్నట్లు గుర్తించమని చెప్పారు. డ్రైవర్ మణికంతను విచారించగా 5 గురు వ్యక్తులు కలిసి ఈ మినీ కంటైనర్ లో ఈ మాంసాన్ని తరలించేందుకు సిద్ధమయ్యారని చెప్పినట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక వీఆర్వో రెవెన్యూ అధికారులు సమక్షంలో పంచిన నిర్వహించి 5000 కేజీల గోమాంసాన్ని ఎమ్మార్వో ఆఫీస్ సమీపంలో గల ఒక చెరువు వద్ద పాతి పెట్టడం జరిగిందని సీఐ కుమారస్వామి స్థానికులు తెలిపారు. ఈ మాంసాన్ని కొన్నవారు ఎవరు.. ఎక్కడికి పంపిస్తున్నారు. దీనిని ఎవరి ద్వారా కొన్నారు... వీటన్నిటి పైన పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నామని మణికంత ఇచ్చిన సమాచారం మేరకు ఐదుగురు వ్యక్తులను గుర్తించమని వారిపై కేసు నమోదు చేశామని విచారణ అనంతరం అరెస్ట్ చేయడం జరుగుతుందని చెప్పారు.

## సర్పంచ్ రెడ్డి వరహాలుకు..

నక్కపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఉత్తమ గ్రామ పంచాయతీగా అనకాపల్లి జిల్లాలోని న్యాయం పూడి తో పాటు అనకాపల్లి మండలం తగరంపూడి పంచాయతీలకు జాతీయ అవార్డు రావడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఆ సర్పంచులు రెడ్డి వరహాలతో పాటు మిగతా వారిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. రాష్ట్రం తరఫున ఒక్క అనకాపల్లి జిల్లాకే రెండు జాతీయ ఉత్తమ పంచాయతీ అవార్డు రావడం పట్ల మంత్రి అనితమ్మ పరిచయం చేసిన డిపిఓ శిరీష రాణి ఆయన శభాష్ అంటూ అభినందించారు. జిల్లాలో రెండు గ్రామ పంచాయతీలకు రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ పంచాయతీ అవార్డులు తీసుకున్నారంటూ హోంమంత్రి వంగలపూడి అనితమ్మ చంద్రబాబుకు ఆ అవార్డులను పంచాయతీలు కేటాయించిన కోటి రూపాయలు నిధులను ఆయనకు తెలియజేస్తూ ముఖ్యమంత్రి కార్యాలయంలో సోమవారం రాత్రి కలిసిన సందర్భంలో అవార్డులను చూపించారు. అవార్డులు తీసుకోవడం చాలా సంతోషకరవిషయమని అంటూ అది కూడా పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలోని న్యాయం పూడి రావడం మంచి పరిణామం అంటూ హోమ్ మంత్రి అనితమ్మను అభినందించారు. ఈ సందర్భంగా కృషిచేసిన డిపిఓ శిరీష రాణి, కోఆర్డినేటర్ నాగలక్ష్మి, ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఈవోపిఆర్డి మజ్జి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి నరసింహరాజుల కృషిని ఆయనకు అనితమ్మ తెలియజేశారు. సమిష్టి కృషి అనేది చాలా ముఖ్యమని ఆ విధంగా చేయడం వలన జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చారని ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి సూచించినట్లు తెలిసింది.! ఈ సందర్భంగా జాతీయస్థాయిలో ఉత్తమ పంచాయతీగా అనకాపల్లి జిల్లా నుంచి న్యాయంపూడి, తగరంపూడి లతోపాటు నక్కపల్లి మండలం డి ఎల్ పురం, అనకాపల్లి మండలం తుమ్మపాల పంచాయతీలకు నాలుగో స్థానంలో ఉత్తమ పంచాయతీలుగా ధ్రువపత్రాలు కూడా అందజేశారని, అవార్డులు పట్టికలో వీటిని కూడా చేర్చారని డిపిఓ శిరీష రాణి అవార్డులను చూపిస్తూ హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కి తెలియజేశారు. అనంతరం భారత రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ పంచాయతీ అవార్డులు (దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ శతత్ వికాస్ పురస్కారం - 2024) పొందిన అవార్డులను షీల్డ్ గ్రామానికి కేటాయించిన నిధులను ఆయనకు చూపించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలసిన వారిలో మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, కొప్పిశెట్టి బుజ్జి, గోసల శ్రీకాంత్, వంగలపూడి శ్రీను తదితరులు ఉన్నారు.

## ఎన్.ఆర్.ఐ.లకు అండగా ఉంటాం..

విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఎన్.ఆర్.ఐ.లకు ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందిస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఖతార్ పర్యటనలో ఉన్న ఆయన ఎన్.ఆర్.ఐ. టీడీపీ శుక్రవారం అక్కడ స్థానికంగా ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో మాట్లాడారు. ఒక దుర్మార్గ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రవాసాంధ్రులు పోలింగ్ రోజున వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవడం చారిత్రాత్మక విషయమని పేర్కొన్నారు. స్థానికంగా ఉంటూ కూటమికి మద్దతు ఇవ్వడం ఒక ఎత్తయితే విదేశాల నుంచి వచ్చి అండగా నిలబడడం అరుదైన ఘట్టంగా అభివర్ణించారు. ఇంతటి అభిమానం కారణంగానే కూటమికి చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో 164 సీట్లు వచ్చాయని తెలిపారు. జగన్ హయంలో అస్తవ్యస్తంగా మారిన రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పట్టాలెక్కించి, దేశంలో నెంబర్ వన్‌గా నిలబెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం పరిశ్రమిస్తున్నారని ప్రశంసించారు. ఖతార్ లోని ప్రవాసాంధ్రులు నివేదించిన అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, ఎన్.ఆర్.ఐ. టీడీపీ అధ్యక్షుడు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. గంటాను, సురేంద్రను స్థానిక టీడీపీ, జనసేన నాయకులు సన్మానించారు.

## తూఫాన్ ధాటికి నిండా మునిగిన అన్నదాత

ఆనందపురం డిసెంబర్ 20, ప్రభాతవార్త



బంగాళాఖాతంలో రైతులు ఆరుగాలం కష్టం నీటి పాలైంది. దీంతో అన్న దాతల ఆశలు అడి ఆశల య్యాయి. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది అన్న దాతలను దురదృష్టం వర్షం రూపంలో వెంటా డింది. తీవ్ర అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలు రైతులకు కంటిమీద కునుకు లేకుం డా చేస్తున్నాయి. మరో రెండు రోజులు పాటు వర్షాలు విస్తారంగా కురుస్తాయని తుఫాను హెచ్చరిక కేంద్రం చేస్తున్న హెచ్చరికతో అన్నదాతలు వెన్నులో వణుకు పుడుతోంది. ఆరుగాలం కష్టించి, వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన పంట ఆఖరి దశలో వర్షార్పణం కావడంతో అన్నదాతలు గుండెలు తల్లడిల్లుతున్నాయి. గతవారం రోజుల నుంచి ఆనందపురం మండలంలోని వివిధ గ్రామాలలో వరి కోతలు ఊపందన్నుకున్నాయి. కుసులవాడ, గొట్టుపల్లి, బోని, శిర్లపాలెం, పొడుగు పాలెం, ఆనందపురం, పెద్దిపాలెం, గిడిజాల, గంభీరం ముచ్చర్ల, బాకురుపాలెం తదితరు గ్రామాల్లో వరి కోతలు జరగగా వరి పనలన్నీ పొలం పైనే ఉన్నాయి. వరి పనలులో ఉన్న ధాన్యం పూర్తిగా మొలకెత్తి తీవ్ర నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల ఇంటిళ్ళపాది పొలాల్లోనే ఉండి పంటను రక్షించుకోవడానికి అష్టకష్టాలు పడుతున్నారు. ఫలితం లేకపోవడంతో లబోదిబో మంటున్నారు.

## మహిళలలో సంభవించు నేత్ర వ్యాధులపై అవగాహన

ఆరిలోవ, డిసెంబర్ 20, ప్రభాతవార్త



పురుషులలో కంటే స్త్రీలలో 50% నుండి 60 శాతం వరకు అనేక రకాల కంటి వ్యాధులకు గురవుతున్నారని, మహిళలను ప్రభావితం చేసే ప్రధాన కంటి లోపాలు, కారణాల పట్ల అవగాహన ఎంతో అవసరమని ఎల్ వి ప్రసాద్ కంటి వైద్యులు డాక్టర్ శివాని కొడాలి తెలిపారు. డ్రై ఐ సిండ్రోమ్ పురుషులతో పోలిస్తే మహిళలకు రెండింతలు ఉంటుందని, డ్రై హెూమ్ బారిన పడిన వారిలో 60 శాతం మంది మహిళలు హార్మోన్స్ మార్పులు కారణంగా సంభవిస్తాయని, రుతుక్రమం ఆగిపోయిన మహిళలలో ఈ పరిస్థితి సాధారణమని తెలిపారు. వయసు పెరిగే కొద్దీ మహిళలలో కంటి శుక్లాం కనిపిస్తుందని, మధుమేహం ఉన్న స్త్రీలు పురుషులు కంటే 1.3 రెట్లు ఎక్కువగా డయాబెటిక్ రోటినో పతిని అభివృద్ధి చేసి రెటీనా రక్తనాళాల్లో దెబ్బతీస్తూ దృష్టి నష్టానికి దారితీస్తుందని తెలిపారు. క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆరోగ్యమైన జీవనశైలిని నిర్వహించి యు వి రక్షిత సన్ గ్లాసెస్ ధరించడం, మధుమేహం రక్తపోటు వంటి పరిస్థితులను అదుపులో ఉంచడం ద్వారా మహిళలు కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని డాక్టర్ శివాని తెలిపారు.

## తుఫాను వర్షాలతో పద్మనాభం మండలంలో వరిపంటకు తీవ్ర నష్టం

పద్మనాభం, డిసెంబరు 20, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను వల్ల గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలు వల్ల పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో ఉన్న వరిపంటకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆంధోళన చెందు తున్నారు. గత ఖరీఫ్ సీజనులో వేసిన వరిపంట పలు గ్రామాలలో వేసిన గాలికుప్పలు, కోసినపనలు వర్షాలకు తడిసి ముద్దయ్యాయి. దీంతో రైతులు లభోదిభోమంటున్నారు. తిండిగింజలు, పశువులకు గడ్డి మిగులుతుందా లేదా అని రైతులు ఆంధోళన చెందుతున్నారు. ఉడుపుల నుండి కంటికి రెప్పలాగ కాపాడిన వరిపంట నేడు వర్షం పాలైందని రైతులు ఆవేదన చెందుతున్నారు. అలాగే పంటపొలాలు చెరువులను తలపిస్తున్నాయి. అయితే వ్యవసాయ శాఖ ఎడిఎ విజయకుమారు శుక్రవారం అయినాడ, బి.తాళ్లవలస గ్రామాలలో పర్యటించి వరిపంటను పరిశీలించి రైతులకు సూచినలు ఇచ్చారు.

## జోరుగా బిజేపి బూత్ కమిటీల ఆన్ లైన్ ప్రక్రియ

గాజువాక,డిసెంబర్20,ప్రభాతవార్త



నియోజకవర్గంలోని పాతకర్నవానిపాలెం బిజేపి కార్యాలయంలో శుక్రవారం సరల్ యాప్‌లో పోలింగ్ బూత్ కమిటీలను గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు నమోదు చేసారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర జిల్లా పార్టీ నాయకుల సూచనలు మేరకు గాజువాక నియోజకవర్గంలో వున్న 309 పోలింగ్ బూత్‌లలో ప్రతి బూత్‌కి 12 మందితో కూడిన కమిటీని ఆన్ లైన్లో సరల్ యాప్‌లో నమోదు చేసామని చెప్పారు. దీని ద్వారా డిల్లీ కేంద్ర కార్యాలయంలో వున్న పార్టీ పెద్దలు సైతం ఏఏ నియోజకవర్గాల్లో ఎన్ని బూత్ కమిటీలను ఏర్పాటు చేశారో వారికి తెలుస్తుందని అన్నారు. డిసెంబర్ నెల 25వ తేదీ లోగా మండల కమిటీలను కూడ ప్రకటిస్తామని అన్నారు. ఆయా మండలాల్లో జోరుగా బూత్ కమిటీల ఆన్‌లైన్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు.అశోక్ చేబ్రోలు, రంగనాయకులు, రాజశేఖర్, బొత్స జగదీష్, రామస్వామి, మనోహర్, పేర్ల అప్పారావు, రంజిత్, అనురాగ్ సింగ్,కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త



స్థానిక చినగదిలిలో ఉన్న ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శుక్రవారం తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా భీమిలి ఆర్డీవో, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి శుక్రవారం ఉదయం గోదాములను సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాము లోపల పరిస్థితిని సమీక్షించారు. పర్యటనలో భాగంగా విజిటింగ్ రిజిస్టర్లో సంతకం చేశారు. ఆయన వెంట భీమిలి ఆర్డీవో సంగీత్ మాథూర్ రెవెన్యూ, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI
సబ్బవరం బ్రాంచ్, అనకాపల్లి రోడ్డు, సబ్బవరం, అనకాపల్లి జిల్లా-531035. ఫోన్: 9912481787

బంగారు నగల వేలం ప్రకటన

ఈ దిగువ తెలిపిన ఋణగ్రహీత/లు, వారి చట్టబద్ధమైన వారసులకు మరియు యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ ఋణగ్రహీత/లు మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణమును సకాలంలో తిరిగి చెల్లించలేదు. అనేక పర్యాయములు అడిగనను/నోటీసులు పంపినా చెల్లించలేదు. కావున ఈ పత్రికాప్రకటన ద్వారా దిగువ మీకు తెలియజేయునది ఏమనగా తేది 06-01-2025, మధ్యాహ్నం 3.00 గం.ల లోగా బకాయి సొమ్ము, వడ్డీ & ఇతర ఖర్చులను కలిపి మొత్తంను బ్యాంకుకు చెల్లించి మీరు తాకట్టుగా ఉంచిన బంగారపు వస్తువులను విడిపించుకొనవచ్చును లేని యెడల సదరు బంగారు నగలను మా బ్యాంకు శాఖ ఆవరణలో "ఏది ఉందో అది అలాగే" అను ప్రాతిపదికన తేది. 06-01-2025, మ।। 3.00 - 3.30 గం।।లకు బహిరంగ వేలము వేసి మీ పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఖాతాదారునికి వివరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. వేలంలో పాల్గొనదల్చినవారు తప్పనిసరిగా బ్యాంకు నియమ నిబంధనలకు లోబడి బ్రాంచ్ మేనేజరు గార్కి షెడ్యూలు తేది/సమయంలోగా వారి KYC డాక్యుమెంట్లు మరియు ధరావత్తు రూ.5000/- సొమ్ము చెల్లించవలెను. వేలంలో హెచ్చు ధర పాడిన వారు 24 గంటలలోగా పూర్తి సొమ్ము చెల్లించి నగలను స్వాధీనం చేసుకొనవలెను లేనియెడల ధరావత్తు సొమ్మును కోల్పోవుదురు. ఆసక్తి ఉన్న వ్యక్తులు మాత్రమే వేలంలో పాల్గొనాలని మరియు మొత్తం బిడ్డింగ్ సమయంలో ఎవరైనా బిడ్డరు నామమాత్రంగా పాల్గొని, ఏ ఒక్క కోట్ చేయకపోతే, అటువంటి బిడ్డర్లు వారి ధరావత్తు సొమ్ము నుండి రూ. 1000/– కోల్పోతారని. మిగిలిన మొత్తం మాత్రమే వాపసు చేయబడుతుంది. బ్యాంక్ యొక్క రిజర్వు ధర నుండి వేలం ప్రారంభమగును. బిడ్డర్లు వారి ఆఫర్ ధరను రూ.500/-ల గుణింపుతో హెచ్చించవలెను. వేలం నిలుపుదల చేయుటకు, పూర్తి/పాక్షికంగా రద్దు చేయుటకు గాని తేది/ప్రదేశం/సమయం మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు.

| ఖాతా సంఖ్య | ఋణగ్రహీత పేరు | స్థూల బరువు | చెల్లించవలసిన మొత్తం బకాయి (రూ.లలో) | NPA తేది |
|---|---|---|---|---|
| 560677610020511 | కె. సూర్యనారాయణ మూర్తి | 5.8 గ్రాములు | 23,088/- + వడ్డీ, ఖర్చులు | 11-09-2024 |
| 560677610022753 | కె. సూర్యనారాయణ మూర్తి | 5.55 గ్రాములు | 23,848/- + వడ్డీ, ఖర్చులు | 11-09-2024 |

తేది.20-12-2024, ప్రదేశం: సబ్బవరం సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank
శివదేవుని చిక్కాల బ్రాంచ్ (13825) హెచ్.నెం. 1/45, సుబ్బరాజు కాంప్లెక్స్ పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా-534245

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

టు:
1. శ్రీ వాకాడ కృష్ణా రావు (ఋణగ్రహీత), తండ్రి: వాకాడ సింహాచలం, డి.నెం. 19-10-29, రెడ్డి కాలనీ, సెయింట్ ఆన్స్ స్కూల్ దగ్గర, భీమవరం, పిన్ కోడ్ -534201.
2. శ్రీ కరణం గోవింద రావు (హామీదారు), తండ్రి: శివాజి గణేష్, ఫ్లాట్ నెం. 101, విజయ రత్న రెసిడెన్సీ, ప్రశాంతి నగర్, శివాజిపాలెం, విశాఖపట్నం-530017.

డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.
మా కెనరా బ్యాంక్, శివదేవుని చిక్కాల బ్రాంచ్ నుండి శ్రీ వాకాడ కృష్ణా రావు, తండ్రి: వాకాడ సింహాచలం గారు పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & అకౌంట్ నెం. | లోన్ మొత్తం మరియు లోన్ తేది | బకాయి మొత్తం | వడ్డీ రేటు |
|---|---|---|---|
| సిండ్ మార్ట్‌గేజ్ లోన్ అకౌంట్ నెం. 38257830000026 | రూ. 12,00,000/- తేది: 04-02-2016 | రూ. 3,91,448.16 | 11.80% per annum |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 29-11-2024 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ. 3,91,448.16 (అక్షరాల మూడు లక్షల తొంభై ఒక్క వేల నాలుగు వందల నలభై ఎనిమిది రూపాయలు మరియు పదహారు పైసలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏదేని హక్కును మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధించబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏదేని ఇతర హక్కుకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.
SARFAESI చట్టం సందలి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి

పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మున్సిపాలిటీ, సుబ్బారెడ్డి కాలనీ, ఆర్‌యస్ నెం. 492/9, 7, డి.నెం. 19-26-2/2 నందు 267 చ।।గ।।ల స్థలంతో పాటు ఆర్‌సిసి రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు. హద్దులు: ఉత్తరం: లేఅవుట్ రోడ్డు, దక్షిణం: అప్పన్న విజయలక్ష్మి యొక్క భూమి, పడమర: రాసునామం సాయి వర లక్ష్మి కుసుమ కుమారి యొక్క భూమి, తూర్పు: ముచ్చకర్ల తాత అబ్బాయి యొక్క భూమి. టైటిల్ హోల్డర్: శ్రీ వాకాడ కృష్ణా రావు

తేది:03-12-2024, ప్రదేశం: భీమవరం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్





## వీఎంఆర్డీఏ ఉద్యోగులకు
# పదవీవిరమణ వయస్సు పెంపుచేయాలి
### వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్

విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

వీఎంఆర్‌డిఏ ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సు పెంపుదల విషయమై శుక్రవారం మంగళగిరిలో ఏపీ ప్రభుత్వ మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ని వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ భేటీ అయ్యారు అనంతరం ఆయన సమర్ధ మార్గదర్శకత్వంలో వీఎంఆర్గిఏ సిబ్బంది, అధికారులు సంఘం ఆఫీస్ బేర్లరు సమావేశమయ్యారు.

# వైకాపాకు ఆడారి ఆనంద్‌కుమార్ రాజీనామా



**రాజీనామా పత్రాన్ని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి..**

విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఇంఛార్జిగా ఆడారి ఆనంద్‌కుమార్ గతంలో పనిచేశారు. విశాఖపట్నంకు చెందిన ఆడారి ఆనంద్‌కుమార్ తన ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈమేరకు తన రాజీనామా పత్రాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి శుక్రవారం పంపించారు. అనంతరం మిగతా 6లో

# ఎడతెరిపి లేని వర్షాలు



**మరో 48 గంటల పాటు ఇదే పరిస్థితి**
**-విశాఖలో పలు చోట్ల భారీ వర్షపాతం నమోదు**
**-పెను కెరటాలకు విశాఖ గోకుల్ పార్కు వద్ద కూలిన బీచ్ రక్షణ గోడ**

విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. గడిచిన మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురియడంతో జనజీవనం అస్తవ్యస్తమైనది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం స్థిరంగా కొనసాగుతోంది. మధ్య బంగాళా ఖాతంలో 5.8 కిలోమీటర్లు ఎత్తున ఉపరితల ఆవర్తనం కొనసాగు తోందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం అధికారం తెలియజేశారు. దీని ప్రభావం వలన మరో రెండు రోజులు పాటు భారీ వర్షాలు కురుస్తాయని తెలియజేసింది. కళింగపట్నం విశాఖపట్నం పోర్టులలో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని హెచ్చరించింది. ఇదిలా ఉండగా ఉత్తరాంధ్రలో పలు ప్రాంతాలలో భారీ వర్షాలకు ఇళ్లు, చెట్లు నేల కూలుతున్నాయి. 24 గంటల్లో విశాఖ జిల్లాలో 387. 6 మిల్లీ మీటర్ల వర్షం పాతం నమోదయింది. విశాఖ జిల్లాలోని అనంత పురంలో 47. 8 మిల్లీమీటర్లు, పెదగంట్యాడలో 42. 6, ముల గాడలో 39. 4, భీమిలిలో 39. 2, గాజువాకలో 36. 4, పద్మ నాభంలో 35. 6, మహారాణి పేటలో 35. 2, విశాఖ గ్రామీణ ప్రాం తంలో 32. 6, పెందుర్తి 27. 8, గోపాలపట్నంలో 26. 8, సీతమ్మ దారుల 24.2 మీటర్ల వర్షపాతం నమోదయింది. ఇదిలా ఉండగా అల్పపీడన ప్రభావం వలన విశాఖలోని సముద్రతీరం అల్లకల్లోలంగా ఉంది. పెద్ద ఎత్తున కెరటాలు ఒడ్డుకు చేరడంతో శుక్రవారం గోకుల్ పార్కు వద్ద ఉన్న బీచ్ రక్షణ గోడ చాలా వరకు దెబ్బతింది.

# ఎన్.ఆర్.ఐ.లకు అండగా ఉంటాం
### ఖతార్ టీడీపీ శ్రేణుల సమావేశంలో గంటా




# 27 నుంచి విశాఖలో నృత్య శిఖరాగ్ర సమావేశం

**దేశ, విదేశీ నాట్య నిపుణుల అపూర్వ సమ్మేళనం**
**-మూడు రోజుల పాటు అనే కార్యక్రమాలు**
**-ఏపీ సాంస్కృతిక శాఖామంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**




# మతిస్థిమితం లేని మహిళపై అత్యాచారం..
**కేసు నమోదు.. నిందితుడు అరెస్టు.. పోలీసులకు ప్రశంసలు..**




## సర్పంచ్ రెడ్డి వరహాలుకు
# సీఎం చంద్రబాబు అభినందనలు
### శభాష్ డిపిఓ శిరీషరాణి అంటూ అభినందనలు




# అక్రమంగా తరలిస్తున్న గోమాంసం..
**పట్టుబడిన కంటైనర్.. పాతిపెట్టిన పోలీసులు... ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు!**




## విశాఖ ఆర్టీసి బస్సు కాంప్లెక్స్‌లో
# రాష్ట్ర మంత్రి ఆకస్మిక తనిఖీలు





**కాంప్లెక్స్‌లోని హోటల్, దుకాణాల పరిశీలన, ప్రయాణీకులకు అందిస్తున్న సేవల పట్ల మంత్రి అరా**
**- ఆర్టీసి కాంప్లెక్స్‌లో అల్పాహారంతో పాటు టీ తాగిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి**

## ట్రైబల్ వెల్ఫేర్ డి.ఈ. చైతన్యని
# తక్షణమే బదిలీ చేయాలి..
9లో

## జేపీసిలో రాజ్యసభ సభ్యులు
# విజయసాయి రెడ్డికి స్థానం

విశాఖపట్నం, డిసెంబర్ 20, ప్రభాతవార్త



దేశంలో జమిలి ఎన్నికలను నిర్వహించేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల సవరణల బిల్లుపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించేందుకు సంయుక్త పార్లమెంటరీ కమిటీ( జేపీసి)లో రాజ్యసభ సభ్యులు విజయసారెడ్డికి స్థానం లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేపీసీలో తాను ఒక సభ్యునిగా బాధ్యతమైన సేవలు అందిస్తానన్నారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని మరింత బలపరిచే విధంగా, పరిపాలన నైపుణ్యతను పటిష్టపరిచే కార్యాచరణలో తాను భాగస్వామిని కావటం గర్వంగా ఉందని అన్నారు. జేపీసీ ముందున్న కార్యాచరణకు ఒక ప్రజాప్రతినిధిగా తనవంతు సహకారం అందిస్తానని విజయ సాయి రెడ్డి వెల్లడించారు.

# శ్రీకాకుళంలో ఘనంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం






## ఆయా పోస్టుల భర్తీకి చర్యలు : సీడీపీవో నీలిమ



డుంబ్రిగుడ రూరల్, డిశంబర్ 20, ప్రభాతవార్త

మండలంలోని ఐసీడీఎస్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఆయా పోస్టుల భర్తీకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని సీడీపీవో నీలిమ తెలిపారు. మండలంలోని బలియగుడ, సాయినగర్, కాగువలస, కూడ, బుడ్డింగి కేంద్రాల్లో ఆయా పోస్టుల భర్తీకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఆయా పోస్టులకు అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు స్థానికులై ఉండాలన్నారు. పదో తరగతి అర్హత కలిగి ఉండి 35 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. వితంతువులు, అనాధ, వికాలాంగులకు వెయిటేజీ మార్కులు ఉంటాయని చెప్పారు. ఈనెల 31లోపు కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని ఆమె కోరారు.

## అంగన్వాడి ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

చింతపల్లి,డిసెంబర్ 20 ప్రభాతవార్త

చింతపల్లి మండల ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న ఎనిమిది అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ఐసిడిఎస్ సిడిపిఓ జి.వి.రమణి తెలిపారు. స్థానికవిలేకరులతో సిడిపిఓ మాట్లాడుతూ ప్రాజెక్టుపరిధిలో దేగలపాలెం(కొత్తపాలెం), సమర వీధి(చౌడుపల్లి), పెదగొంది(పెదబరుడా), రాళ్ల గడ్డ కొత్తూరు(కుడుంసారి సూర్తిపల్లి(బలపం), గొప్పు గుడిసెలు (కుడుంసారి), జడుగూరు(కుడుము సారి), పిన్నపాడు(కొత్తపాలెం), అంగన్వాడీ కేంద్రాల్లో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. స్థానిక మహిళ అయి ఉండి , 21 సంవత్సరాల వయస్సు కలిగి, పదవ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. ఆసక్తిగల మహిళలు ఈనెల 21 నుంచి 31 తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు ప్రాజెక్టు కార్యాలయంలో నేరుగా గాని పోస్ట్ ద్వారా గాని దరఖాస్తులను అందజేయాలని చేయాలని తెలిపారు.

## రెండు అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి..



రాజవొమ్మంగి, డిసెంబరు 20, ప్రభాతవార్త

రాజవొమ్మంగి ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు పరిదిలో నూతనంగా పి.యం.జన్ మన్ పథకంలో లోతావారివీధి, బొడ్లగొంది గ్రామాలకు మంజూరైన అంగన్వాడీ కేంద్రాల్లో హెల్పర్ పోస్టులకు ఈనెల 31 తేదీ లోపు దరఖాస్తులను రాజవొమ్మంగి కార్యాలయానికి అందించాలని సి.డి.పి.ఓ ఎల్.దేవమణి తెలియజేస్తున్నారు. కనీస విద్యార్హత పదవతరగతి ఉత్తీర్ణులై, జులై ఒకటో తేదీ నాటికి 21సం. వయస్సు దాటి 35 సం. లోపు ఉండాలన్నారు. స్థానిక స్థిర నివాసం కలిగిన వివాహిత స్త్రీ అయి ఉండి, దరఖాస్తు నందు నిర్వహించబడిన ప్రదేశంలో మండల రెవెన్యూ అధికారిచే నివాస ధ్రువీకరణ పొందాలన్నారు. విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు, కుల ధ్రువపత్రం, రేషన్ కార్డు, అన్ని జిరాక్స్ కాపీలు గెజిటెడ్ ఆఫీసర్ వారిచే అటస్టేడ్ చేయించి ఒక సెట్టు, ఒక ఫోటో, ఐదు రూపాయల పోస్టల్ కవరును కార్యాలయానికి సమర్పించాలన్నారు. మరింత సమాచారం కొరకు రాజవొమ్మంగి ఐ.సి.డి.ఎస్ కార్యాలయమునకు వచ్చి సంప్రదించవచ్చునని అన్నారు.

## సి.పి.ఎం జిల్లా కమిటీ సూరిబాబు ఎంపిక



రాజవొమ్మంగి, డిసెంబరు 20, ప్రభాతవార్త

సి.పి.యం.జిల్లా కమిటీ సభ్యులుగా కొండ్ల సూరిబాబు ఎంపికయ్యారని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు గురువారం తెలిపారు. చికిలింత గ్రామానికి చెందిన కోండ్ల సూరిబాబు, 2006 సం.లో సీపీఎం సభ్యులుగా చేరి నేటివరకూ ఉద్యమాలు చేశారు. రెండు సార్లు జైలుకి వెళ్లారన్నారు స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతిసారి బూర్జవ పార్టీలు పదవులపై ఎర్ర సూపిన ఏ రోజు కూడా పార్టీ లైన్ తప్పకుండా ప్రజా ఉద్యమంలోనే ఉన్నారన్నారు. చికిలింత గ్రామపంచాయతీ సర్పంచ్గా, సిపిఎం రాజవొమ్మంగి మండల కార్యదర్శిగా సూరిబాబు కొనసాగుతున్నారు. జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా రాజవొమ్మంగి మండల కమిటీ హర్షం వ్యక్తం చేసారు.

## అంగన్వాడి హెల్పర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం



కొయ్యూరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త

మండలంలోని వివిధ అంగన్వాడి కేంద్రాలలోని హెల్పర్ల పోస్టుల నియామకానికి గాను అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్టు కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓవిజయ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని బూదరాళ్ల పంచాయితీ, దప్పులగుంట/దవడగొయ్యి,, పోతురాజు గుమ్ములు/ రాజులపాడు, అలాగే ఆడాకుల పంచా యతీ, ఇర్లవాడ/ బి.కొత్తూరు, అలాగే రాజేంద్రపాలెం పంచాయతీ, జోగంపేట ఈ నాలుగు అంగన్వాడి కేంద్రాలలో హెల్పర్ల పోస్టులపై దరఖాస్తులు స్వీకరించనున్నట్టు వివరించారు. కాగా అభ్యర్థులైన గిరిజన మహిళలు స్థానిక స్థిర నివాసులై, వివాహితులై, పదో తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలన్నారు. పదో తరగతి అభ్యర్థులు లేని చోట, ఆ తరువాత పై చదువును పరిగణలోకి తీసుకోనున్నట్టు వివరించారు. తే.1-7-2024 ది. కల్లా 21 సం.లు వయసు నిండి 35సం.లు లోపు వారై ఉండాలన్నారు. దరఖాస్తులను ఈనెల 20 నుండి 31 సాయంత్రం ఐదు గంటల లోపు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయానికి స్వయంగా గాని, పోస్ట్ ద్వారా గాని అందజేయాలని వివరించారు. అటు పై వచ్చిన దరఖాస్తులు తిరస్కరించబడునని తెలిపారు.

## వర్షంలో అగని అన్న ప్రసాద కార్యక్రమం



పాడేరు, డిసెంబర్ 20, ప్రభాతవార్త

పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండ అమ్మవారి సన్నిధిలో తుఫాన్ ప్రభావంతో వర్షం పడుతున్నా ఆగని అన్నప్రసాద కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నప్రసాద కార్యక్రమం జరిగింది.వర్షం పడుతున్నప్పటికీ అన్న ప్రసాద కార్యక్రమానికి భారీగా భక్తులు వచ్చి అన్న ప్రసాద స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు బోనంగి వెంకటరమణ, గబలంగి శంకర్రావు, కిల్లు చంద్రమోహన్, కారం దేవుడు, దన్నేటి ఫలాసి రాము,కిల్లు రాధాకృష్ణన్ నాయుడు, కొమ్మోజి వెంకట రమణ,మహిళా సేవకులు పలాసి రమణమ్మ, కిల్లు అప్పలమ్మ,ఆలయ కమిటీ గుమస్తాలు గూడపు సూర్య ప్రకాష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాఫీ రైతులకు మద్దతు ధర ఇచ్చే బాధ్యత మాదే..



పాడేరు,డిసెంబర్20,ప్రభాతవార్త

కాఫీ రైతులకు అండగా ఉంటామని రాష్ట్ర మాజీ మంత్రి, రాష్ట్ర జిసిసి చైర్మన్ కిదారి శ్రావణ్ కుమార్ అన్నారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో చైర్మన్ కిదారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కాఫీ రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని కాఫీ రైతులు దళారుల నుండి మోసపోకుండా రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కాఫీ రైతుల వద్దకే వెళ్లి కాఫీ కొనాలని గతంలో పాచిపెంట కేజీ రెండు 285 ఉండేదని ప్రస్తుత ధర 320 రూపాయలని చెర్రీ పాత ధర రూ.150లని ప్రస్తుతం నూట డెబ్బై రూపాయలు చెల్లిస్తామని రో బెస్ట పాత ధర రూ.80 అని కొత్త ధర రూ.100 చెల్లిస్తామని కాఫీ రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రైతులు దళారుల దగ్గర మోసపోకుండా ఉండాలని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని భవిష్యత్తులో రైతులకు మేలు జరిగే విధంగా కూటమి ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయన్నారు. ఈ ఏడాది 1500 నుండి 2000 మెట్రిక్ టన్నులు కాఫీ కొనుగోలు లక్ష్యంగా పనిచేస్తున్నామని కాఫీ కొనుగోలులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఈ సందర్భంగా రాష్ట్ర జిసి చైర్మన్ కిదారి శ్రావణ్ కుమార్ అన్నారు.

## ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు..



పాడేరు, డిసెంబర్20,ప్రభాతవార్త:

ప్రమాదాలు నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పోలీసులు, ట్రాన్స్పోర్టు విభాగాల అధికారులతో రహదారి భద్రతా చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేయాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. రోడ్లపై విచ్చల విడిగా వాహనాలు పార్కింగ్ చేస్తే రూ.500 లు జరిమానా వేయాలని చెప్పారు. షాపుల యజమానులు సామాన్లు రోడ్లపై పెట్టడానికి వీలులేదన్నారు. ప్రయాణీకులు జీపులపై వేలాడుతూ ప్రయాణించకుండా అవగాహన కల్పించాలని సూచించారు. రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహించాలని చెప్పారు. లైసెన్సులేకుండా, వాహనాలకు బీమా చేయకుండా వాహనాలు నడిపితే జరిమానా వసూళ్లు చేయాలని చెప్పారు. అవసరమైతే వాహనాలు సీజ్ చేయాలని సూచించారు. వాహనాలు నడుపుతూ మృతి చెందిన వారి వివరాలపై ఆరాతీసారు. ప్రమాదాలకుగల కారణాలను గుర్తించి నివారణ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. అరకు వ్యాలీ, అనంతగిరి మండలాల్లో ట్రాఫిక్ నిబంధనలను పక్కాగా అమలు చేయాలని సూచించారు. ఆరెండు మండలాల్లో ప్రమాదాలు జరుతున్న ప్రదేశాలను, కారణాలను అడిగి తెలుసుకున్నారు. ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని జనరల్ ఆసుపత్రి సూపరిండెంటును ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా ట్రాన్స్పోర్టు అధికారి ఎస్. లీలా ప్రసాద్, ఎవిం వి ఐ కె. వాసు, సర్కిల్ ఇన్స్పెక్టర్ దీనబంధు, ఆర్టీసి డి.ఎం.టి. ఉమామహేశ్వర్ రెడ్డి, పర్యువల్ గా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ విశ్వామిత్ర తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయకుంటే అభివృద్ధి ఎలా..?



పాడేరు,డిసెంబర్20,ప్రభాతవార్త

గ్రామాలు అభివృద్ధికి నిధులు మంజూరు చేయకుండా అభివృద్ధి ఎలా సాధ్యం అని దారేలా సర్పంచ్, పాంగి పాండురంగ స్వామి ప్రశ్నించారు. పాడేరు ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో దారేలా సర్పంచ్, టీడీపీ డివిజన్ నాయకులు పాంగి పాండు రంగా స్వామి మాట్లాడు నాడు వైసీపీ ప్రభుత్వంలో గ్రామ పంచాయితీ అభివృద్ధి జరగలేదని అందుకే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకున్నారనీ ప్రజల కోరిక మేరకే ఆంధ్రప్రదేశ్లో టీడీపీ-జనసేన - కూటమి ప్రభుత్వం వచ్చిందని అయితే సర్పంచుల పదవి కాలం ఒక్క సంవత్రం మంత్రమే ఉందని గ్రామల అభివృద్ధి ఎప్పుడు జరుగు తుందని అభివృద్ధి కోసం అనేకసార్లు నిధులు కేటాయెంచాలని అధికారులకు కోరినా వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేదని సర్పంచులకు కేవలం సంవత్సరం మాత్రమే పదవి కాలం ఉందని ఉన్న సమయంలో అభివృద్ధి చేయకపోతే సర్పంచుల మీద ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి నిధులు లేవని అనేక ఆందోళనలు చేసిన మాకు నేడు నిధులు ఇవ్వకపోవడం చాలా దుర్మార్గమని అధికార పార్టీలో ఉండి పోరాటం చేయాలా లేక మౌనంగా ఉండాలా అర్థం కాని స్థితిలో ఉన్నామని సర్పంచ్ పాండురంగ స్వామి ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాల్లో తిరిగితే ప్రజలు అధికార పార్టీలో ఉన్నారు కదా నిధులు తెచ్చి సిసి రోడ్లు డ్రైనేజీలు రచ్చబండలు బీటి రోడ్లు వేయాలని డిమాండ్ చేస్తున్నారని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అభివృద్ధి చెందని మాలాంటి పంచాయతీలకు నిధులు కేటాయించాలని అధికార పార్టీలో ఉండి పోరాడుమంటే పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అభివృద్ధికి అధికారులు నిధులు మంజూరు చేయకుండా ప్రభుత్వంపై నెట్టేసే ప్రయత్నం చేస్తే ఏమాత్రం అది మంచిది కాదని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ,ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి స్పందించి సర్పంచుల పదవీకాలం ముగియకుండానే అధిక నిధులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని దారెల సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగస్వామి కోరారు. మీడియా సమావేశంలో టిడిపి నాయకులు గోపాలం, కిలో లైకోన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్న్ షిప్



చింతపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

స్థానిక డిగ్రీ కళాశాలలో ఈనెల 27వ తేదీన ఆరు నెలల ఇంటర్నె షిప్ ఉంటుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ భారతి తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ 20 24-2025 సంవత్సరానికి సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు ఇంటర్నెషిప్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటర్న్ షిప్ కొరకు శ్రీ సిటీ ఇండస్ట్రీస్ కంపెనీ వారు కళాశాలకు వస్తున్నారని, విద్యార్థిని విద్యార్థులు అందరూ తప్పని సరిగా కళాశాలకు హాజరు కావలసిందిగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ డా.ఎం.శ్రీనివాస్ పాత్రుడు, డాక్టర్ వి రమణ, రవీంద్ర నాయక్, జి గణేష్ బాబు, టీ.జగత్ రాయ్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## భూమి తరతరాల భవిష్యత్తుకు ఆసరా..



గూడెంకొత్తవీధి, డిసెంబరు 20 ప్రభాతవార్త

గ్రామస్థాయిలో భూ సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సు ద్వారా కృషి చేస్తున్నామని తహసిల్దార్ టి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వంచుల గ్రామ పంచాయతీలో జరిగిన రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు భూమితో ఉండే అనుబంధం విడదీయరానిదని భూమి ప్రతి కుటుంబానికి భరోసాగా వారి బిడ్డల భవిష్యత్తుకు ఆసరా అన్నారు. భూ సమస్యలపై రైతులు ప్రభుత్వం చుట్టూ తిరగకుండా ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్య పరిష్కరించే ఉద్దేశంతో తలపెట్టిన రెవెన్యూ సదస్సులో భాగంగా మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల ద్వారా భూ సమస్యలపై అర్జీలు స్వీకరించి పీజిఆర్ఎస్ పోర్టల్లో తీర్చి దిద్దిన విండో నందు నమోదు చేసి సమస్య పరిష్కరిస్తున్నామన్నారు. భూ కొలతలులో తేడాలు, సర్వే నెంబర్లలో మార్పులు, వారసత్వం పేర్ల నమోదు,భూ సరిహద్దు సమస్య,భూ విస్తీర్ణంలో తేడాలు,వంటి వాటిపై వినతులు తీసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. వంచుల పంచాయితీలో పట్టాదారులు భూ సమస్యలపై ఇచ్చిన అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డీటి దుమ్మంతి సత్యానారాయణ,సీనియర్ అసిస్టెంట్ చిన్నయ్య పడాల్, మండల సర్వేయర్ శ్రీను, వీఆర్వో అచ్చిబాబు, గ్రామ సర్వేయర్ ఆదినారాయణ,సర్పంచ్ వనపల కాసులమ్మ,వైస్ సర్పంచ్ చల్లంగి శ్రీధర్,ఎంపీటీసీ జోరంగి సరస్వతి, కూటమి నాయకులు కొండబాబు,ముర్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హుడైన తనకు పెన్షన్, త్రిచక్ర వాహనం ఇప్పించండి..



వి.ఆర్.పురం,డిశంబర్ 20, ప్రభాతవార్త

అర్హుడైన తనకు రూ.15వేల పెన్షన్, త్రిచక్ర వాహనం ఇప్పించాలని, లక్ష్మీనగర్ (శబరి రాయిగూడెం) గ్రామానికి చెందిన కుకునూరి రామారావు వేడుకుంటున్నాడు. శుక్రవారం మండలంలోని రామవరం గ్రామ పంచాయతీ పరిదిలో గాల కొప్పుల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు జరిగింది. సదస్సుకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, యూనిట్ ఇన్చార్జి బీరకా సూర్యప్రకాష్ రావు హాజరయ్యారు. విషయం తెలుసుకున్న వికలాంగుడు కుకునూరి రామారావు ప్రకాష్ రావును కలుసుకొని, తన ఆవేదన వ్యక్తం చేశాడు. 70% అంగవైకల్యం కల్గిన దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం రూ.15.వేలు పెన్షన్ ఇస్తుండగా, 90% అంగవైకల్యంతో బాధపడుతున్న తనకు మాత్రం రూ.6.వేలు పెన్షన్ మాత్రమే వస్తుందని వాపోయాడు. తన దీన పరిస్థితిని అధికారులు అర్థం చేసుకోవటం లేదని కన్నీటి పర్యంతమయ్యాడు. బాధితుడి పరిస్థితిని గమనించిన యూనిట్ ఇన్చార్జి సూర్యప్రకాష్ రావు చలించిపోయారు. విషయాన్ని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి దృష్టికి తీసుకొని వెళ్తానని అన్నారు. తద్వారా రూ.15.వేల పెన్షన్ ఇప్పించటంతో పాటుగా, త్రిచక్ర వాహనం సైతం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని సూర్యప్రకాష్ రావు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మడకం రాజు, ఎం.ఆర్.పి.ఎస్ నియోజక వర్గ కన్వీనర్ బింగి.విష్ణుమూర్తి తదితర పాల్గొన్నారు.

## పీసా కమిటీ వీరే..



రాజవొమ్మంగి, డిసెంబరు 20, ప్రభాతవార్త

అమినాబాద్ గ్రామ పీసా కమిటీ ఎన్నికల గ్రామ సభ సర్పంచ్ కించు వెంకటలక్ష్మి అధ్యక్షతన ఎన్నికల అధికారి తహసీల్దారు ఏ. సత్యనారాయణ పర్యవేక్షణలో జరిగింది. పీసా కమిటీ ఉపాధ్యక్షులుగా నెసం నాగేశ్వరరరావు, కార్యదర్శిగా ముంగారి నానీ సురేష్ను ఎన్నుకొన్నారు. లోదొడ్డి పంచాయితీలో సర్పంచ్ లోతా రామారావు అధ్యక్షతన ఎన్నికల అధికారి చక్రధర్ పర్యవేక్షణ లో కేశవరం ఉపాధ్యక్షులుగా మెలిన రమేష్, కార్య దర్శిగా లోతా వెంకటలక్ష్మి, పూదేడు గ్రామ ఉపాధ్యక్షులుగా వెలుసూరి సత్యనారాయణ, కార్యదర్శిగా వెలు సూరి రామలక్ష్మిని ఎన్నుకోవడం జరిగింది. కొండపల్లి గ్రామంలో సర్పంచ్ కుంజం జగన్నాధం అధ్యక్షతన ఎన్నికల అధికారి ఎల్.దేవమణి పర్యవేక్షణలో ఉపాధ్యక్షులుగా కోటం వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా కుంజం హరికృష్ణలు ఎన్నికయ్యారు. డి.మల్లవరం గ్రామంలో తంటికొండ సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి అధ్యక్షతన కాదుల గంగరాజు, కాదుల ప్రవీణ్ కుమార్ లను ఎన్నుకొవడం జరిగింది. దూసరపాము గ్రామంలో సర్పంచ్ చీడి శివ అధ్యక్షతన ఎన్నికల అధికారి టి.సూరయ్యరెడ్డి పర్యవేక్షణలో కనిగిరి పరం జ్యోతి రాజు, చిన్నయ్యపాలెం, రెవటిపాలెం గ్రామాల్లో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన టి.సూర య్యరెడ్డి పర్యవేక్షణలో పీసా గ్రామసభలు జరిగాయి. చిన్నయ్యపాలెంలో పంది సింహాచలం, గూడెం కృష్ణ, రేవటిపాలెం గ్రామంలో వడుగుల దిలీప్ కుమార్, మంత్రిప్రగడ రాజారావులను ఎన్నుకోవడం జరిగింది. తహసీల్దారు ఏ.సత్యనారాయణ, ఇ.ఓ పి.ఆర్.డి కోటేశ్వరరావు, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి, యంపీటీసీ కానెం అచ్చియ్యమ్మ, లోతా దుర్గ, విఆర్వో నానాజీ, రామదాసు, భారతి, చెక్కా రమేష్, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

## చీడిపాలెంలో ప్రశాంతంగా రెవెన్యూ సదస్సు



కొయ్యూరు డిసెంబర్ 20 ప్రభాతవార్త

మండలంలోని చీడిపాలెం గ్రామ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సు ప్రశాంతంగా ముగిసింది. ఈ రెవెన్యూ సదస్సులో మొత్తం 56 ఫిర్యాదులు రాగా, వీటిలో మ్యుటేషన్ 29, ఎఫ్ లైన్ 13, ఆర్ఓ ఎఫ్ ఆర్ 4, వెబ్ ల్యాండ్ కొరకు 4, రీప్లేసెమెంట్ అఫ్ పాస్బుక్ 2, డి-పట్టా 2, ఎల్టిఆర్ 1 ఉన్నాయని వివరించారు. ఈ రెవెన్యూ సదస్సులో సర్పంచ్ నత్తూరు సోమన్న దొర, ఎంపీటీసీ పిల్లా గంగాభవాని, మాజీ ఎంపీపీ గొలిసింగి సత్యనారాయణ, తాసిల్దార్ ఎస్ ఎల్ వి ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి, ఆర్ ఐ రాజన్నదొర, మండల సర్వేయర్ మోహన్ పాల్గొన్నారు.




## మీ కోసం 62 అర్జీలు



పాడేరు,డిసెంబర్20, ప్రభాతవార్త

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికనకు 62 ఫిర్యాదులు అందాయి. జిల్లా కలక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, జాయింట్ కలక్టర్ డా.ఎం.జె.అభిసేఖ్ గౌడ, ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేఖ్, సబ్ కలక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ కె.పద్మలత సంయుక్తంగా వివిధ మండలాలు నుండి అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. పెదబయలు మండలం పర్రెడ పంచాయతి చెరువు గ్రామం నుండి గ్రామస్తులు బొండా బొజ్జన్న, దొర నాగరాజు, ఎల్. రాజారావు కొత్త అంగన్వాడి భవనం మంజూరు చేయాలని కోరినారు. పెదబయలు మండలం బంగారు పంచాయతి దోసల బండ గ్రామము నుండి అరడ పెంటమ్మ రేషన్ కార్డు మంజూరు చేయమని అర్జీ పెట్టారు. హుకుంపేట మండలము పాతకోట గ్రామ పంచాయతి, పాతకోట గ్రామస్తుడు బి.అబ్బాయి పడాల్ రోడ్డు వేశారు గాని ఇళ్ళకు కొత్తగా రక్షణ గోడ నిర్మించాలని వినతి పత్రం సమర్పించారు. చింతపల్లి మండలం కొమ్మంగి పంచాయతి కే. గెంజిగడ్డ గ్రామస్తులు కె.చిరంజీవి, వి.అప్పారావు, పి.సూరిబాబు త్రాగునీరు టాంకు నిర్మించమని అర్జీ పెట్టారు. హుకుంపేట మండలం తీగలవలస పంచాయతీ సరళం గ్రామస్తులు వి.సింహాచలం, వి.రాజబాబు, టి.నూకరాజు కొత్తగా స్కూల్ బిల్డింగు నిర్మించమని వినతిపత్రం సమర్పించారు. కొయ్యూరు మండలం చిట్టింపాడు పంచాయతి చిట్టింపాడు గ్రామస్తులు పి.మల్లేశ్వర రావు కొత్తగా స్కీము ఇల్లు నిర్మించమని అర్జీ పెట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టరు మాట్లాడుతూ రెడ్ క్రాస్ మెంబర్ షిప్ అన్ని శాఖలకు డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. దీనికి అన్ని శాఖల హెచ్ ఓడిలు బాధ్యత వహించాలని చెప్పారు. రక్తదాన శిబిరాలు అన్ని శాఖల హేచ్ ఓడిలు సహకారంతో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తేది 19-12-2024న కలక్టరేట్ మినీ విసి హాలులో రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గంను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఇందుకుగాను లైఫ్ టైం సభ్యత్వ రుసుము రూ.1160 రుసుము చెల్లించి సభ్యత్వం పొందాలన్నారు. విరాళాలు ఇచ్చే వారు ముందుకు రావాలన్నారు. మండలానికి 100- మంది చొప్పున జనవరి 2025 చివరి నాటికల్లా 1000- మందికి సభ్యత్వం టార్గెట్ చెయ్యాలన్నారు. మూడు మాసములకు ఒకసారి రెడ్ క్రాస్ సొసైటీ కు సంబంధించి సమీక్షా సమావేశము నిర్వహించాలని ఆదేశించారు. అన్ని శాఖల ఉన్నతాధికారులు చొరవ తీసుకుని రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు. స్వచ్ఛంద సంస్థలు ఉద్యోగులు వ్యాపారస్తులు రెడ్ క్రాస్ సొసైటీకి సహకరించాలని అన్నారు.

### ఉద్యోగుల గ్రీవెన్స్కు 11 ఫిర్యాదులు

శుక్రవారం సాయంత్రం 4 గంటలు నుండి కలక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలక్టరు ఉద్యోగుల గ్రీవెన్స్ నిర్వహించారు. వివిధ మండలాలు నుండి వచ్చిన ఉద్యోగుల నుండి 11 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సమస్య పరిష్కారానికి శాఖాధిపతులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి డిడి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఎల్.రజని, ఏడి వ్యవసాయ శాఖ ఎస్.బి.ఎస్. నందు, హౌసింగ్ డిఎం బి.బాబు, ఆర్టీసి డిఎం టి.ఉమామహేశ్వర రెడ్డి, సివిల్ సప్లైస్ జిల్లా సరఫరా అధికారి బి.గణేష్, ఐసిడిఎస్ పిడి ఎన్.సుర్యలక్ష్మి, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ లేబర్ జిల్లా ఇంచార్జి టి.సుజాత, టూరిజం అధికారి జి.దాసు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతో సమస్యలు పరిష్కారం..



రాజవొమ్మంగి, డిసెంబరు 20, ప్రభాతవార్త


రెవిన్యూ సమస్యలు కోసం కార్యాలయాలకు వెళ్లకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న మీ భూమి.మీ హక్కు సదస్సులను వినియో గించుకోవాలని మండల ప్రత్యేకాధికారి, డిప్యూటీ కలెక్టర్ జాన్ రాజు అన్నారు. శుక్రవారం రెవటిపాలెం, గింజర్తి గ్రామాల్లో జరిగిన రెవిన్యూ సదస్సులల్లో ఆయన పాల్గొని అర్జీలను స్వీకరించారు. రెవటిపాలెం లో ఇ.పాస్ పుస్తకాలు, మ్యుటేషన్ కలిపి నాలుగు అర్జీలు వచ్చాయని ఆర్.ఐ చెల్లయ్యమ్మ తెలిపారు. కొమరాపురంలో సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆరు అర్జీలు వచ్చాయన్నారు. గింజర్తి, సింగంపల్లి గ్రామాల్లో సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్ రాజు పాల్గొన్నారు. రెండు ప్రాంతాల్లో ఏడు అర్జీలు వచ్చాయని విఆర్వో భారతి తెలిపారు. ప్రత్యేకాధికారి జాన్రాజు, వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి, సర్పంచులు భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, ఆగూరి సుబ్బ లక్ష్మి, డిప్యూటీ తహసీల్దారు కరీముల్లా, ఆర్.ఐ చెల్లయ్యమ్మ, విఆర్వోలు సీతారపు నానాజీ, భారతి, వెంకట రెడ్డి, సర్వేయర్లు, దుర్గాదేవి, అప్పన్నరెడ్డి, శివ, అప్పన్నబాబు, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

## ట్రైబల్ వెల్ఫేర్ డి.ఈ చైతన్యని తక్షణమే బదిలీ చేయాలి..

రంపచోడవరం, డిసెంబర్,19 ప్రభతావార్త

రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో ఆకు మామిడి కోట నుండి గుత్తెడు వరకు వెట్ మిక్స్ వేసి, రోడ్డు వేయకుండా డబ్బులు ఎలా డ్రా చేస్తారు అని సొంత కాంట్రాక్టర్ల కోసం ఆదివాసులు తిరిగే 12 కోట్ల గుడిసె రోడ్డు ను అనుమతులు పేరుతో క్యాన్సిల్ చేయిస్తారా అని గత వైసిపి ప్రభుత్వం నుండి ట్రైబల్ వెల్ఫేర్ ఎస్సీ మరియు ఈ.ఎస్సీ ఒక్కరే కొనసాగుతున్న ఎందుకు తెలుగుదేశం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, సొంత కాంట్రాక్టర్లతో ఇష్టను సారంగా నాణ్యత లేకుండా పనులు చేయిస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ పై విచారణ జరిపించాలని, అధికారులు మంత్రులు కమిషనర్లు పేరు చెప్పి పర్సెంటేజ్లు వసూలు చేస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ డి.ఈ చైతన్యపై చర్యలు తీసుకోవాలనీ, ఇప్పటివరకు రంపచోడవరం ఐ.టి.డి.ఏ పరిధిలో డి.ఇ చైతన్య ఎగ్జిక్యూట్ చేసిన ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్స్ వర్క్స్ పై కొలిటి కంట్రోల్, విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ ఎంక్వయిరీ నిర్వహించాలని, ఏజెన్సీ ప్రాంతంలో రోడ్ల అభివృద్ధికి ఆటంకంగా మారిన చైతన్యను బదిలీ చేయకపోతే ఆందోళన తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోత రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంపచోడవరం, ఐ.టి.డి.ఏ పరిధిలో మారు మూల గిరిజన ప్రాంతాలకు ప్రభుత్వం నుండి మంజూరైన రోడ్లను సక్రమంగా పూర్తి చేయకుండా వేట్ మిక్స్ వేసి వదిలేసి డబ్బులు డ్రా చేస్తున్నారని, అధికారులే దగ్గరుండి అవినీతికి పాల్పడుతున్నారని, రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో కొంతమంది కాంట్రాక్టర్లను అధికారులే దగ్గరుండి తీసుకువచ్చి బినామీ పేర్లతో పనులు చేస్తున్నారని దీనికి ముఖ్య సూత్రధారిగా డి.ఈ చైతన్య కీలకంగా వ్యవహరిస్తున్నాడని దీనిమీద కలెక్టర్, పి.ఓ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. రంపచోడవరం ఐటీడీఏ కేంద్రంగా ఉన్నతాధికారులు, మంత్రులు, కమిషనర్లు, పేర్లతో కాంట్రాక్టర్ల నుండి పర్సెంటేజ్ వసూలు చేస్తున్నడని తక్షణమే వీటి మీద కూడా ఉన్నతాధికారుల విచారణ చేపట్టాలని ఆయన కోరారు. ఒకపక్క ప్రభుత్వం మారుమూల గిరిజన ప్రాంతాల రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని చెప్తుంటే మరోపక్క నిధులను సక్రమం ఖర్చు చేయకుండా అధికారులే దుర్వినియోగానికి పాల్పడుతుంటే ప్రభుత్వం ఎందుకు చూస్తూ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. నియోజకవర్గ పరిధిలో మంజూరైన రోడ్లను తక్షణమే పనులు మొదలు పెట్టకపోతే ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. మంజూరైన రోడ్లను పూర్తి చేయకుండా తమ అవసరాల కోసం అధికారులు అడ్డుపడుతున్నారని సరైన పద్ధతి కాదని ఆయన హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాం తంలో రోడ్లు వేయడానికి ఆటంకంగా మారిన పరిస్థితులపై కలెక్టర్ జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

## సభ్యత్వాల నమోదు వేగవంతం చేయండి..



గూడెంకొత్తవీధి డిసెంబర్ 20 ప్రభాతవార్త

సభ్యత నమోదు ప్రక్రియ ముగుస్తుండడంతో సభ్యత నమోదు వేగవంతం చేయాలని టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు సూచించారు. ఈ సందర్భంగా గూడెం మండలం కొత్తూరు గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభ్యత నమోదు ప్రతి ఒక్కరూ చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ సభ్యత్వం కార్డు రూ.100 కట్టి పొందడం వలన రూ.5 లక్షల ప్రమాద బీమా వర్తింప జేస్తుందని అలాగే పొందిన మట్టి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు వర్తింపజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి కోడ వెంకట సురేష్ కుమార్, ముట్టడం రామకృష్ణ ,సిరిబాల శ్రీనివాస్, పూజారి సత్యనారాయణ మూర్తి, బాలయ్య, మణుగూరు లక్ష్మణరావు, మనుగురు శంకరయ్య, రామారావు కోర్ర బలరాం సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎండిఓ దెందుకూరి సీతారామరాజులను అభినందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



నక్కపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం న్యాయం పూడి పంచా యతీకి జాతీయ స్థాయిలో ఉత్తమ పంచా యతీ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ మండల ఎండిఓ దెందుకూరి సీతారామ రాజును అభినందించారు. రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఉత్తమ పంచాయతీ విషయమై జాతీయ స్థాయిలో పొందిన గుర్తింపు వివరాలను అందుకోసం కష్టపడిన అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆమె పరిచయం చేశారు. పూర్తిస్థాయి వివరాలు తెలుసుకున్నాయన శభాష్ దెందుకూరు సీతారామరాజు అని అభినందిస్తూ ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ముఖ్యమంత్రి భుజం తట్టి ప్రోత్సహించారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజుతోపాటు జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి ఆ గ్రామ కార్యదర్శిలను ముఖ్యమంత్రి అభినందించారు. నక్కపల్లి మండలానికి మంచి భవిష్యత్తు ఉందని రానున్న కాలంలో అందరూ కష్టపడి పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించినట్లు తెలిసింది.!

## సైన్స్ అండ్ టెక్నాలజీలో గణితం చాలా కీలకం..

పాయకరావుపేట డిసెంబర్ 20, ప్రభాతవార్త



శాస్త్ర సాంకేతిక విభాగంలో గణిత శాస్త్రం చాలా కీలకమని చెన్నై మ్యాథమెటికల్ ఇన్స్టిట్యూట్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.మద్దాల సుందరి స్పష్టీకరించారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అను బంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో ఇన్ఫి నిటమ్ పేరుతో శుక్రవారం నిర్వహించిన చర్చా వేదికలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె గణిత శాస్త్రం పరిధిని విద్యార్థులకు వివరించడంతో పాటు గణితం పట్ల వారికి ఉన్న ఆసక్తిని మరింత పెంపొందిం చారు. అంతర్జాతీయ గణిత్ విద్య పరిశోధన సంఘం (ఏఐఎంఈఆర్) అధ్యక్షులు,గణిత శాస్త్ర సృజనాత్మకత సంఘం అంతర్జాతీయ సభ్యులు ప్రొఫెసర్ ఎస్ఆర్. సంతానం తన ప్రసంగంలో గణితం మన దైనందిన జీవితంలో ఒక భాగమని నొక్కి వక్కాణించారు. చిన్న వయస్సు నుండి లెక్కలలో ప్రతిభ ఆధారంగా అంచనా వేయడం మనకు అలవాటే అంటూ ఆయన మనకున్న అపూర్వ మేధావులలో ఒక్కరైన శ్రీనివాస రామానుజన్ 15 ఏళ్లకే భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగురవేసిన మహా గణిత శాస్త్రవేత అని ప్రొఫెసర్ ఎస్ఆర్. సంతానం ప్రస్తుతించారు.మరో అతిథి నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, మ్యాథమెటిక్స్ ప్రొఫెసర్ డా.ఎం.శివయ్య మాట్లాడుతూ విద్యార్థులు గణితంలో పరిశోధన చేస్తే ఉన్నత స్థానాలకు చేరుకొనే అవకాశం ఉందని తెలిపారు. నిజ జీవితంలో గణితశాస్త్రం అనువర్తనాలు, శాస్త్ర సాంకేతిక రంగాలలో పెరుగుతున్న గణితశాస్త్ర పాత్రను నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, మ్యాథమెటిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.శివయ్య వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి 6 వేలు, ద్వితీయ బహుమతిగా రూ. 3 వేల సహా జ్ఞాపికలు అందచేశారు. స్పేసెస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రామకృష్ణా రెడ్డి, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ పెనుగొండ సుబ్బారావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరాలపై పోలీసులు దాడులు.. ఎనిమిది మంది అరెస్టు..

నక్కపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త



పేకాట శిబిరాలపై పోలీసులు దాడులు ముమ్మ రం చేశారు. ఈ మేరకు మండలంలోని అమ లాపురం శివారు పాటిమీద తోటల్లో పేకాట ఆడుతున్న శిబిరంపై సిఐ కె.కుమార స్వామి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి దాడులు నిర్వ హించారు. ఈ దాడుల్లో 8 మందిని అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుంచి 1,2,700 నగదు 8 సెల్ ఫోన్లు స్వాధీనం పరుచుకున్నట్లు సీఐ కుమారస్వామి గురువారం స్థానిక విలేకరులకు తెలిపారు. పట్టుబడిన ఎనిమిది మందిని అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. ఈ దాడుల్లో సీఐ కుమారస్వామితో పాటు ఎస్సై సన్నీ బాబు, కానిస్టేబుల్ మహేష్, కిరణ్, రాజు లతోపాటు పలువురు ఉన్నారు.

## మార్గశిరం ఎంతో ఉత్కృష్టం..




నక్కపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

కార్తీకం, అశ్వీయుజమాసాలకు ఎంతో విశిష్టత వుందో సనాతనమైన హిందూ ధర్మంలో కూడా మార్గశిరమాసానికి అంతటి విశిష్టత వుందని, మార్గశిరంలోనే పవిత్ర ధనుర్మాసం ప్రారంభమవుతుందని ఉపమాక దేవస్థానం ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు చెప్పారు. శుక్రవారం ఆయన ఆలయంలో తిరుప్పావై పాశురవిన్నపం చేస్తూ, మార్గశిరమాసం విశిష్టత గురించి వివరించారు. గీతలో శ్రీకృష్ణుడు మాసానాం మార్గ శీర్షిహం అని పేర్కొన్నారని చెప్పారు. రుతు వుల్లో వసంతం, మాసాల్లో మార్గశిరం కూడా శ్రీకృష్ణ స్వరూపమేనని చెప్పారు. ధనుర్మాసంలో తిరుప్పావై పాశురాలను పఠించడం, వినడం, విష్ణాలయాలు సందర్శన చేయడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చెప్పారు. కీర్తనలతో స్వామివారిని ప్రసన్నం చేసుకోవచ్చునడానికి ధనుర్మాసం ఒక నిదర్శనమని చెప్పారు. ఆధ్యాత్మిక భావాలు, ఆలయ దర్శనాలు, యజ్ఞయాగాదులు, దీపారాధన, అన్నదానాలు, జప, తపాల వల్ల మానవుల్లో తమో, రజోగుణాలు తగ్గి, సత్వగుణ లక్షణాలు అలవడుతాయని చెప్పారు.

## వర్షంతో రద్దయిన తిరువీధి సేవ



నక్కపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉపమాక క్షేత్రంలో శ్రీవారి తిరువీధి సేవ వర్షం కారణంగా ర ద్దయింది. పూర్వం నుంచి ఆలయ, ఆచార వ్యవహారాల మేరకు వర్షం పడేటప్పుడు స్వామివారి ఊరేగిం పులను నిలిపివేస్తారు. ఈ కారణంగానే శుక్రవారం తిరు వీధి సేవ జరగకపోవడంతో ఆలయ ప్రాంగణంలోని యధావిధిగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టుపీతాంబరాలతో ఉభయ దేవేరులతో కూడి మైన స్వామివారిని, గోదాదేవి అమ్మవారిని అలంకరించి ధూప, దీప నైవేద్య నీరాజన మంత్రపుష్పాలు సవ ర్పించారు. గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద తిరుప్పావై ఐదో రోజు పాశుర విన్నపం.

## పోలీస్ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన జిల్లా ఎస్పీ

అనకాపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త



పదవీ విరమణ చేసిన సబ్ ఇన్స్పెక్టర్ వి.సోమలింగం, ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ కె.శ్యామసుందర్రావు కుటుంబ సభ్యులకు అనకాపల్లి జిల్లా పోలీస్ క్రెడిట్ సొసైటీ నుండి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆర్థిక సహాయం అందిం చారు. నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ విధులు నిర్వహిస్తూ ఇటీవల పదవీవిరమణ చేసిన వి.సోమలింగంకి అనకాపల్లి జిల్లా పోలీస్ క్రెడిట్ సొసైటీ నుండి త్రిఫ్ట్ ఫండ్, షేర్ క్యాపిటల్ ఫండ్ ద్వారా రూ.1,72,600 నగదు చెక్కును అందజేశారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా పాడేరులో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తూ ఇటీవల హార్ట్ స్ట్రోక్తో ఆకస్మాత్తుగా మరణించిన కె.శ్యామసుంద ర్రావు కుటుంబానికి అనకాపల్లి జిల్లా పోలీస్ క్రెడిట్ సొసైటీ నుండి త్రిఫ్ట్ ఫండ్, షేర్ క్యాపిటల్ ఫండ్, డెత్ రిలీఫ్ ఫండ్ నుండి రూ.1,90,200 నగదు చెక్కును హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ అందజేశారు.

## ఇంకా అధికారులకు పాత వాసన పోలేదు..



ఎలమంచిలి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

గత ప్రభుత్వ హయాంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని, వారికి ఇంకా పాత వాసనలు పోలేనట్లు ఉందని నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి, రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. నియోజకవర్గం లో మునగపాక మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వంలో పని చేసినట్లు ఇపుడు పనిచేస్తే కుదరదని హెచ్చరించారు. అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని అన్నారు. మునగపాక మండలంలో గత ఐదు సంవత్సరాలలో మహా త్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో అనేక అవకతవకులు జరిగాయని, ఈ అవకతవకలను చేసిన అధి కారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోవడం బాధ్యత రాహిత్యమని అన్నారు. ఇటువంటి చర్యలు ఈ ప్రభుత్వంలో పునరావృతం కాకుండా చూసుకోవాలని, కొన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో చేపట్ట కుండానే బిల్లులు చెల్లించినట్టు ఉన్న అటువంటి అధికారులపై ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని అన్నారు. ఇటువంటి విషయాలను ఉన్నత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రజలకు అందు బాటులో ఉండి, ఈ కూటమి ప్రభుత్వానికి మంచి ప్రభుత్వం అని పేరు తీసుకు రావాలని, ఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదని తెలిపారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం, మండల పరిషత్ అధ్యక్షురాలు మల్ల జయలక్ష్మి, మం దల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి దాడి ముసలి నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ ముల్లేటి సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## 21న కొత్తూరులో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

కసింకోట, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఈ నెల 21న కసింకోట డివిజన్, కసింకోట సబ్ డివిజన్లో అనకాపల్లి మండలం కొత్తూరు గ్రామంలో విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీ ఈపీడీసీఎల్ కసింకోట డివిజన్ ఈఈ ఎస్ రామకృష్ణ తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగ దారులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి సిజిఆర్ఎఫ్ చైర్పర్సన్ బి.సత్యనారాయణ, సాంకేతిక సభ్యులు ఎస్. మసిలమని, ఆర్థిక సభ్యులు షేక్ బాబర్ హాజరుకాను అన్నారని రామకృష్ణ తెలిపారు.

## ధ్యానం చేయండి.. ధైర్యంగా జీవించండి..



చోడవరం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

డిసెంబర్ 21న అంతర్జాతీయ యోగా ధ్యాన దినోత్సవ తొలి వేడుకలు నిర్వహిస్తున్నట్టు యోగ గురువు పుల్లేటి సతీష్ శుక్రవారం తెలిపారు. ధ్యానం అంటే మాటలో మౌనం, మనసులో శూన్యం ధ్యానం బ్రహ్మ ముహూర్తం తెల్లవారుజామున 3 నుండి 5 వరకు ధ్యానం చేస్తే మంచిదన్నారు. ప్రతిరోజు పది నిమిషాలు నుండి 30 నిమిషాల వరకు ధ్యానం చేయవచ్చున్నారు. ధ్యానం 8సం.ల వయసు నుండి 80 సంవత్సరాలు వయసు వరకు చేయవచ్చున్నారు. ధ్యానం ప్రతిరోజు పది నిమిషాలు విద్యార్థులు చేయడం ద్వారా ఏకాగ్రత శక్తి జ్ఞాపకశక్తి మంచి ఆలోచన విధానం ఆత్మవిశ్వాసం ఆత్మస్థైర్యం సహనం ఓర్పు అలవాడతాయన్నారు. పెద్దవారు ప్రతిరోజు ధ్యానం చేయడం రక్తపోటు, గుండు పోటు, టైప్ టు షుగర్ థైరాయిడ్, మైగ్రేన్ నిద్రలేమి వంటి శారీరక రుగ్మతలును తగ్గించుకొని ఆరోగ్యంగా జీవించవచ్చున్నారు. భయం ఆందోళన కోపం అసూయ అశాంతి వంటి వాటిని తగ్గించుకొని ధైర్యంగా ప్రశాంతంగా ఆనందంగా జీవించవచ్చున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రతిరోజు 10 నిమిషాలు ధ్యానం చేసి సంపూర్ణ ఆరోగ్యాన్ని ఆనందాన్ని పొందాలన కోరుతున్నారు.

## కేకే లైన్లో జారిపడ్డా బండరాళ్లు, పట్టాలు తప్పిన గూడ్స్ రైలు



అనంతగిరి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

కేకేలైన్ బొర్రా రైల్వే స్టేషన్ సమీపంలోని, శుక్రవారం తెల్లవారు జామున 2.30గంటలకు 37/34.35 కిలో మీటర్ వద్ద రైల్వే ట్రాక్పై బండరాళ్లు జారిపడడంతో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది.. రైళ్ల రాకపోకలకు అంత రాయం ఏర్పడింది. రైల్వే సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని, యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పనులు చేపట్టారు. మధ్యాహ్నం నుంచి యాద విదిగా రైళ్ల రాకపోకలు కొనసాగుతున్నాయి.

## 22న బ్రాహ్మణ వధువు వరుల పరిచయవేదిక

చోడవరం, డిసెంబర్ 20, ప్రభాతవార్త

చోడవరం శ్రీ గణేశ గాయిత్రీ బ్రాహ్మణ సేవా ట్రస్ట్, శ్రీ లక్ష్మీనారాయణ పరిణయవేదిక, విశాఖపట్నం వారి సంయుక్త అధ్వర్యంలో ఈనెల 22న బ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక నిర్వహించనున్నట్టు బ్రాహ్మణ సేవా ట్రస్ట్ ఉపాధ్యక్షుడు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. చోడవరం భమిడిపాటి వారి వీధిలో గల బ్రాహ్మణ భవనమునంలో ఉదయం 10 గంటల నుండి ఈ పరిచయ కార్యక్రమం జరుగునని ఈ సదవకాశాన్ని బ్రాహ్మణ బంధువులు అందరు విని యోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సెల్ నంబర్: 94403 72490 సంప్రదించండి

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

అనకాపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త



నాగులాపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందారు. నాగులాపల్లి గ్రామానికి మళ్ల దేవకి సత్యనారాయణ (44) అచ్యుతాపురంలో ఒక కంపెనీలో పని చేస్తున్నారు. భార్య తన భర్తకు చేదోడుగా ఉండాలని కాయగూరల వ్యాపారం చేస్తుంటుంది. సత్యనారాయణ శుక్రవారం ఉదయం అనకాపల్లి మార్కెట్కు కాయగూరలు కొనుగోలు చేసి ఇంటికి తిరిగి వస్తుండగా లారీని ఢీ కొన్న ప్రమాదంలో అక్కడికి అక్కడే మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## వైసీపీకి పిల్లా రమాకుమారి రాజీనామా..

ఎలమంచిలి డిసెంబర్ 20 ప్రభాతవార్త:

ఎలమంచిలి మున్సిపల్ చైర్పర్సన్ పిల్లా రామకుమారి వైసీపీకి రాజీనామా చేశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి రాజీనామా లేఖని పంపించారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు రామాకుమారి పేర్కొన్నారు.

## 21న నర్సీపట్నంలో జరిగే రక్తదాన శిబిరంను జయప్రదం చేయండి..

నర్సీపట్నం, డిసెంబర్ 20,ప్రభాతవార్త



మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షులు వైయస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈ నెల 21న రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ. గత 13 ఏళ్లుగా జగన్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఉదయం 9గంటలకు క్యాంపు కార్యాలయంలో జరిగే ఈ శిబిరంకు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి రక్తదానం చేయాలని కోరారు.




## నెల్లిపూడి రెవెన్యూ సదస్సు విశేష స్పందన..!

నక్కపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం మండలంలోని నెల్లిపూడి గ్రామంలో తాసిల్దార్ నరసింహుమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు విశేష స్పందన లభిం చింది. ఈ మేరకు తాసిల్దార్ నరసింహు మూర్తి రెవిన్యూ సదస్సు వల్ల ఉపయోగాలు సమస్యలు పరిష్కారం ఎన్ని రోజుల్లోగా పరిష్కరిస్తారు. అనేది వివరించారు. పలువురు భూములకు సంబంధించిన సర్వే వివరాలు కావాలని ఇదే కాకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు అంశాలపై వినతి పత్రాలు అందజేశారు. సర్పంచ్ కొలుకులూరి సురేష్ వర్మ, సర్వేర్ సత్తిబాబు, ఆర్ఐ కన్నబాబు, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణి రాజుతోపాటు ఉన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఉపమాక గ్రామకంఠం..!



నక్కపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో మండలంలోని ఉపమాక గ్రామకంఠం 22(ఏ) ఉండటం వలన గ్రామస్తుల అవస్థలు పడుతున్నారని ఆయన కలిసిన సందర్భంలో మాజీ ఉపమాక దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ కంఠం సమస్యను ఆయనకు పూర్తిస్థాయిలో వివరించిన సందర్భంలో స్పందించిన ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.! కొప్పిశెట్టి బుజ్జితో పాటు మండల తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి గోసల శ్రీకాంత్, వంగలపూడి శ్రీను తదితరులు ఉన్నారు.

## అనర్గళంగా..ఆంగ్లం




నక్కపల్లి, డిసెంబర్ 20, ప్రభాతవార్త

అనేక మంది గ్రామీణ ప్రాంత విద్యార్థులు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించినప్పటికీ, బయట ప్రపంచంలోకి అడుగుపెట్టినప్పుడు పూర్తిస్థాయిలో ఆంగ్లంలో మా ట్లాడాలంటే కాస్త వణుకుతుంటారు. సిలబస్ వరకూ పాఠ్యాంశాలు చదివి మంచి మార్కులు సాధించే వారు కూడా ఆంగ్లభాషపై పట్టులేక మనోవేదన చెందుతుంటారు. అటువంటి వారి కోసం నేనున్నానంటూ.. చినదొడ్డిగల్లు జడ్పీ హైస్కూల్



ఆంగ్ల ఉపాధ్యాయుడు ఏడిద వెంకట రమణమాస్టారు ముందుకొచ్చారు. వృత్తిరీత్యా ఇంగ్లీష్ సబ్జక్టులో పాఠ్యాంశాలు మాత్రమే పిల్లలకు భోధించడంతో తన పనైపోయిందని ఆయన భావించడం లేదు. పూర్తి స్థాయిలో తన వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు ఆంగ్లంలో కూడా ఆధిపత్యం కనబర్చాలన్నదే ఆయన తపన. అందుకే ఆయన పనిచేసే పాఠశాలల్లో తన సొంత ఖర్చులతో రవీంద్రనాథ్ ఠాగూర్ ఇంగ్లీష్ క్లబ్బు ఏర్పాటు చేసి, ఆంగ్లభాషలో పిల్లలను మెరికల్లా తయారు చేస్తున్నారు. నక్కపల్లి మండలం డీఎల్పురం హైస్కూల్లో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా 2017లో చేరిన వెంకట రమణ మాస్టారు కొద్ది నెలలకే రవీంద్రనాథ్ ఠాగూర్ ఆంగ్ల క్లబ్ ఏర్పాటు చేశారు. డీఎల్పురం, బంగారమ్మపేట, నెల్లిపూడి, గునిపూడి, అమలాపురం తదితర గ్రామాలకు చెందిన విద్యార్థులకు ఆంగ్లంలో అనూహ్యమైన -శిక్షణ ఇచ్చారు. సుమారు 300 మంది విద్యార్థులకు ఇంగ్లీషులో రాయడం, చదవడమే కాకుండా కమ్యూ నికేషన్ స్కిల్స్లో భాగంగా ఆంగ్లంలో మాట్లాడేలా తీర్చిదిద్దారు. పిల్లలకు ఇంగ్లీష్ సబ్జక్టుపై ఉత్సాహం కనబర్చేందుకు ఆయన ఆంగ్లంలో వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్లు, స్కిట్లు ఇలా పోటీలు నిర్వహించి తన సొంత ఖర్చులతో బహుమతులు ఇచ్చేవారు. ఈ కారణంగా విద్యార్థులు ఈ క్లబ్లో చేరి అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడేస్థాయికి చేరుకున్నారు. ఇంగ్లంలో పిల్లలు నాటి క ప్రదర్శనలు చేసే స్థాయి వరకూ తీసుకెళ్లారు. 2023లో నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు హైస్కూల్కు ఆయనకు బదిలీ అయింది. ఈ హైస్కూల్లో కూడా సుమారు 150 మంది పిల్లలకు ఏడో తరగతి నుంచి టెన్త్ వరకూ ఆంగ్ల భాషలో విశిష్ట శిక్షణ ఇస్తున్నారు. ప్రతీ నెలా స్పెల్బీ, డిబెట్లు, గ్రూప్ డిస్కషన్స్ పెట్టి విద్యార్థులకు ఎన్నో ప్రోత్సాహకాలను అందజేస్తున్నారు. ఈ కారణంగా ఆంగ్లభాషంటే ఆమడదూరంలో వుండే గ్రామీణ ప్రాంత పిల్లలు ఏడిద వెంకట రమణమాస్టారు వద్ద ఇంగ్లీష్ నేర్చుకోవడానికి ఉవ్విళూరుతున్నారు. ఎవరైనా అతిథులు పాఠశాలను సందర్శించినప్పుడు రవీంద్రనాథ్ ఠాగూర్ ఆంగ్లక్లబ్లో చేరిన విద్యార్థులంతా టక.టకా ఇంగ్లీష్లో మాట్లాడుతుంటే అతిథులు కూడా ఆశ్చర్యపోతున్నారు. ప్రతీ నెలా కూడా ఆయన ఈ క్లబ్ నిర్వహణ కోసం సొంత ఖర్చులు చేస్తుండడం విశేషం. విద్యాసంబంధిత అంశాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో రవీంద్రనాథ్ ఠాగూర్ ఆంగ్ల క్లబ్ వ్యవస్థాపకులు ఏడిద వెంకట రమణ మాస్టారు చురుగ్గా పాల్గొంటారు.

## తృటిలో తప్పిన భారీ ప్రమాదం..

ఎలమంచిలి డిసెంబర్ 20 ప్రభాతవార్త



జాతీయ రహదారి కొక్కిరాపల్లి సమీపంలో ఆగి ఉన్న లారీని బెంగళూరు నుండి విశాఖపట్నం వెళ్తున్న ట్రావెల్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఒకరికి స్వల్ప గాయాలైనట్లు సమాచారం. పూర్తి సమాచారం తెలియ రావలసి ఉంది

## సీఎం దృష్టికి చోడవరం సమస్యలు

చోడవరం, డిసెంబర్ 20, ప్రభాతవార్త



చోడవరం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్క రించాలని స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. శనివారం సచివాలయంలో ముఖ్య మంత్రి కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో నెలకొన్న వివిధ సమస్యలను వివరిం చారు. వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఇందుకు సాను కూలంగా స్పందించిన ముఖ్యమంత్రి పరిశీలిస్తామని చెప్పారు.

## పక్కా సమాచారంతో 117,100 కిలోల గంజాయి పట్టుకున్న పోలీసులు



విజయనగరం, డిసెంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి

ఎస.కోట మండలంలోని బొడ్డవర చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టి, పక్కా సమాచారంతో 117,100 కిలోల గంజాయిని, బొలేరో వాహనంలో అక్రమ రవాణకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను ఎస్.కోట పోలీసులు అరెస్టు చేసినట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఎస్పీ వకుల్‌జిందల్ వివరాలను వెల్లడించారు. వివరాల్లోకి వెళితే ఎస్.కోట పోఈసులకు వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో ఎస్.కోట సిఐ వి.ఎస్.మూర్తి ఆధ్వర ంలో పోలీసు సిబ్బంది ఈ నెల 19న బొడ్డవర చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టగా, ఒడిశా రాష్ట్రం నుంచి ఇద్దరు వ్యక్తులు బొలేరో వాహనంలో గంజాయిని కేరళ రాష్ట్రానికి చెందిన రామ్ అనే వ్యక్తి ఆదేశాలతో నిందితులు ముందుగా అరుకువచ్చి అక్కడ వేరే వ్యక్తుల సహకరంతో ఒడిశా రాష్ట్రంకు వెళ్ళే 117,100 కిలోల గంజాయిని కొనుగోలు చేసి, ఎవరికి అనమానం రాకుండా వాహనం వెనుక బాగంను ఒక అరగా మార్పు చేసి, దానిలో గంజాయిని డంప్ చేసి కేరళ రాష్ట్రంకు తరలిస్తుండగా పట్టుబడ్డారన్నారు. నిందితుడు ఎ2,ఎ3 ఇరువులు కేరళ రాష్ట్రం త్రివ్పూర్ జిల్లా చేర్చుకు చెందిన ఎ2 అన్సర్ పి.ఎ అలియాస్ పడిక్కనిట్టి అన్వానర్ ఎ3 పిరోస్ కె.కెలుగా గుర్తించామని జిల్లా ఎస్పీ తెలిపారు. నిందితుల వద్ద నుంచి గంజాయి బొలేరో వాహనం రెండు మొబైల్ పోన్లు, రూ.10,310 నగదు సీజ్ చేశామన్నారు. పట్టుబడిన గంజాయి విలువ ఐదులోల 85,500 ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. విచారణంలో ఈ కేసుతో కేరళ రాష్ట్రంకు చెందిన రాస్తూ సహ మరో ఇద్దరికి సంబందం ఏర్పట్లుగా గుర్తించామని, వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. సమర్థవంతంగా పని చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పి వకుల్ జిందల్ అభినందించారు. జిలా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్.కోట సి.ఐ వి.నారాయణ మూర్తి, ఎస్బీసిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కె.చౌదరి, ఇతర పోలీఉ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నీ అందులోనే... కెల్లపాలెం పాఠశాల పరిస్థితి

చీపురుపల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త



అన్నీ అండులోనే.... చదువు, తిండి.ఆట.. దైన్య స్థితిలో కెల్లపాలెం పాఠశాల.. విద్యాభివృద్ధికి ఉన్నత స్థానం కల్పిస్తాం.. పాఠశాలల్లో మౌళిక వసదులు కల్పిస్తామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చేసే పాలకులారా... మా పాఠశాల దుస్థితిని గమనించగలరా.. అంటూ పలువురు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు వాపోతున్నారు. చీపురుపల్లి మండల ప్రధాన కేంద్రమైన సుమారు 15 కిలోమీటర్ల దూరంలో పేరిపి పంచాయతీ పరిధిలో గల కెల్లపాలెం ప్రాథమిక పాఠశాల దుస్థితి దయనీయంగా మారింది. గత ప్రభుత్వ పాలనలో పాఠశాలకు మౌళిక వసతులు కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన లక్షలాది రూపాయల నిధులను ఈ పాఠశాలు పాలకులు కేటాయించడం మర్చిపోయినట్లున్నారు. ఒకటే తరగతి గది ఉండటంతో ఆ తరగతి గదిలోనే ఒకటి నుంచి ఐదో తరగతి వరకు సుమారు 23 మంది విద్యార్థులు గుంపులు గుంపులుగా కూర్చొని పాఠశాలను వినే దుస్థితి నెలకొంది. ఒకటే రెండు తరగతులు విద్యార్థులు ఓ పక్కన కూర్చుంటే, మూడు నాలుగు తరగతులు విద్యార్థులు వారికి వెనుక పెట్టి మరోపక్క కూర్చొంటున్నారు. అదేవిధంగా ఐదో తరగతి విద్యార్థులు మరోక పక్క కూర్చొంటూ పాఠాలు వింటున్నారు. ఒక తరగతి గదిలోనే ఇంతమంది విద్యార్థులు ఇరుకుగా కూర్చుంటూ పాఠాలు వినడం ద్వారా వారి పిల్లలకు ఏ పాఠాలు అర్థం అవుతున్నాయో తెలియక విద్యార్థులు తల్లిదండ్రులు సైతం అయోమయం పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. అదేవిధంగా ఆ పాఠశాలకు అదనపు భవనం కూడా లేకపోవడంతో విద్యార్థులంతా మధ్యాహ్న భోజనాన్ని ఇరుకు గదుల్లోనే సర్దుబాటు చేసుకుంటూ తింటున్నారు. ఆ పాఠశాలకు కనీసం క్రీడా ప్రాంగణం కూడా లేకపోవడంతో ఆటలాడుకోవాల్సిన విద్యార్థులు అసలు ఆటలు ఎలా ఉంటాయో తెలియని పరిస్థితిలో ఉన్నారు. స్థానిక అధికారులు, కెల్లపాలెం పాఠశాలలో నెలకొన్న దుస్థితిపైన ఇప్పటికైనా దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు. ఇరుకు గదుల్లో విద్యభ్యాసం చేయడం వల్ల విద్యార్థుల ఉన్నత భవిష్యత్ దెబ్బతింటుందంటూ పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఖాళీ స్థలాన్ని గుర్తించి గ్రామ పెద్దల సహకారంతో పూర్తిస్థాయి వసతులు కల్పించి పాఠశాల భవనాన్ని నిర్మించాలని పలువురు సూచిస్తున్నారు.

## అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలి

శృంగవరపుకోట, డిసెంబర్ 20 ప్రభాతవార్త



రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్‌పై కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఎస్.కోట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గేదెల తిరుపతి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని తోటపాలెం సర్కిల్ వద్ద అమిత్‌షా వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ డీసీసీ అధ్యక్షుడు మరిపి విద్యాసాగర్ ఆధ్వర్యంలో ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం నిరసనలు వ్యక్తం చేశారు. అంబేడ్కర్‌ను అనుచిత వ్యాఖ్యలతో అవమానించినందుకు దేశ ప్రజలకు అమిత్‌షా వెంటనే క్షమాపణ చెప్పాలని రాజీనామా చేయాలని డీసీసీ అధ్యక్షుడు విద్యాసాగర్, ఎస్.కోట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గేదెల తిరుపతి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడి బంగారునాయుడు, బీమల అబ్బిబాబు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్టు సేవలు అమోఘం




కొత్తవలస, డిసెంబర్ 20 ప్రభాతవార్త :

శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలు అమోఘమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంగళపాలెంలో ట్రస్టు సందర్శించి క్యాన్సర్ ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ ఎన్నారై ఉప్పలపాటి ఫౌండేషన్ అధినేత ఉప్పలపాటి వెంకటపతిరాజు, గురుదేవ చారిటబుల్‌ట్రస్టు చైర్మన్ జగదీష్ చేస్తున్న సేవలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోళ్ళ లలితకుమారి, అదితిగజపతిరాజు, మండల పార్టీ అధ్యక్షుడు గొరపల్లి రాము, ఎల్.కోట మండల పార్టీ అధ్యక్షుడు చొక్కాకు మల్లునాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు కోరుబిల్లి ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు జనసైనికులు జైజేలు

సాలూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ సాలూరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా పర్యటనకు చేరుకోగానే జనసైనికులు, అభిమానులు జైజేలు పలుకుతూ స్వాగతం పలికారు. సాలూరు ఎంట్రెన్స్ గాంధీనగర్ జంక్షన్‌కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాన్వాయ్ రాగానే ఆయన కారు నుంచి బయటకి వచ్చి ప్రజలకు అభివాదం చేశారు. వెంటనే జనసైనికులు సీఎం సీఎం అని నినాదాలు చేసి తమ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం నియోజకవర్గంలో ఉన్న బాగుజోలు, సిరివర రోడ్డు శంకుస్థాపన డిప్యూటీ సీఎం కాన్వాయ్ వెళ్ళిపోయింది. తుఫాన్ కారణంగా వర్షం జోరుగా పడుతున్నప్పటికి పెద్ద సంఖ్యలో అభిమానులు, జనసైనికులు ప్రజలు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను చూసేందుకు రావడం విశేషం.

## తప్పిన పెను ప్రమాదం

గజపతినగరం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :

మండలంలోని మధుపాడ గ్రామ సమీపంలో శుక్రవారం ఉదయం ఒడిషా ఆర్‌టిసి బస్సు అదుపు తప్పి తుప్పల్లోకి దూసుకువెళ్లింది. అయితే డ్రైవర్ వెంటనే అప్రమత్తం అవడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 40 మంది ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విజయనగరం నుంచి జైపూర్ వెళ్తున్న ఒడిషా ఆర్‌టిసి బస్సు మధుపాడ గ్రామ సమీపంలోకి వచ్చే సరికి అదుపుతప్పి తుప్పల్లోనికి దూసుకుపోయింది. రోడ్డు పక్కన అంతా మైదాన ప్రాంతం కావడంతో డ్రైవర్ వెంటనే బస్సును నిలుపుదల చేయగలిగాడు. కొన్ని గంటల తర్వాత బస్సును తుప్పల్లో నుంచి బయటకు తీసి ప్రయాణికులతో ముందుకు సాగింది.



## సంతోష్‌పురంలో దాన్యం బస్తాలను ధ్వంసం చేసిన ఏనుగులు



గరుగుబిల్లి, డిసెంబర్ 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని సంతోష్‌పురం గ్రామంలో శుక్రవారం రాత్రి గ్రామ సమీపంలోని కళ్లాల్లో నిల్వ ఉంచిన దాన్యం బస్తాలను ఏనుగులు ధ్వంసం చేశాయి. గ్రామానికి చెందిన పొట్నూరు రవి కళ్లాల్లో నూర్పు చేపట్టిన అనంతరం దాన్యమును మిల్లుకు తరలించేందుకు నిల్వ చేశారు. అయితే కొమరాడ, జియ్యమ్మవలస మండలాల పరిధిలో సందర్శించిన ఏనుగులు గుంపు మండల పరిధిలోని సంతోషపురం గ్రామ సమీపంలోకి ప్రవేశించిన ఏనుగులు కళ్లాల్లో నిల్వ చేసిన దాన్యాన్ని ధ్వంసం చేయడంతో తీవ్ర నష్టం గురయ్యామని పొట్నూరు రవి తెలిపారు. దాన్యం బస్తాలను ఏనుగులు ధ్వంసం చేయడంతో తీవ్ర నష్టంకు గురయ్యామని ఈ మేరకు అధికారులు పరిశీలించి పరిహారం చెల్లించాలని కోరారు. అయితే సంతోషపురం గ్రామ పరిసర ప్రాంతాలల్లోఇ పంట పొలాల్లో సంచరిస్తుండటంతో రైతులు పంట పొలాలకు వెళ్ళేందుకు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. పంట పొలాల్లో సంచరిస్తున్న ఏనుగులు గుంపు అరటి, వరి తదితర పంటలను పాడు చేస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి నేత్ర పరీక్షలు

కురుపాం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :



నేత్ర శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి ప్రత్యేకంగా నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు నేత్ర వైద్యాధికారి జీరు నగేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జిలా అంధత్వ నివారణ సంస్థ చైర్మన్ వారి ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలం పరిధిలో ఉన్న సచివాలయంల పరిధిలో ఉన్న గ్రాఆలలో నేత్ర పరీక్షలు నిర్వహించారు. గత రెండు నెలుగా నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంఓ చేసిన నేత్ర పరీక్షలో కేటారాక్ట్ టేరిజియం ఉన్న వారిని గుర్తించి వారికి ఉచితంగా కార్పొరేట్ కంటి ఆసుపత్రులలో శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. పదిహేను రోజుల తరువాత శుక్రవారం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఫాలోఆప్ కంటి పరీక్షలు నిర్వహించామని మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్‌రెడ్డి తెలిపారు. శస్త్ర చికిత్సలు చేయించుకున్నవారికి నేత్ర పరీక్షలు అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పేదలకు కంటి చూపును తప్పించే బాద్యత ప్రభుత్వం తీసుకుని అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్లు జిల్లా అంధత్వ నివారణ సంస్థకి ధన్యవాదాలు నేత్ర చికిత్స చేయించుకున్నవారు తెలిపారు. ఆరోగ్యమిత్ర సురేష, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజ్జీస్టేడియంలో ఇండోర్ హాల్ ప్రారంభం : మంత్రి

విజయనగరం, డిసెంబర్ 20 ప్రభాతవార్త ప్రతినిధి



రాష్ట్రంలో పెద్దఎత్తున క్రీడలను ప్రోత్సహించి క్రీడాంధ్రప్రదేశ్‌గా రూపొందించే లక్ష్యంతో దేశంలోనే అత్యుత్తమ క్రీడాపాలసీని తీసుకురావడం జరిగిందని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో క్రీడాకారు భవిష్యత్‌ను తీర్చిదిద్దే విధంగా అన్ని ప్రాంతాలో క్రీడా ప్రాంగణాలు, స్టేడియంలు, అకాడమిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నగరంలోని విజ్జీస్టేడియంలో రూ.ఆరు కోట్ల వ్యయంతో నిర్మించిన మల్టీ పర్సప్ ఇండోర్ హాల్‌ను మంత్రి కొండపలి శ్రీనివాస్, ఎమ్మెల్యే అదితి గజపతిరాజుతో కలిసి ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విజ్జీస్టేడియంలో మల్టీపర్సన్ ఇండోర్ హాల్ మంత్రులు రాంప్రసాద్‌రెడ్డి, కొండపలి శ్రీనివాస్, ఎమ్మెల్యే అదితిగజపతిరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేడ్కర్ శాప్ ఎండి గిరీశ తదితరులు షటిల్ ఆడారు. జిల్లాకు చెందిన క్రీడాకారులతో మంత్రులు, అధికారులు ముచ్చటించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్లలో క్రీడా లోకం నిర్వీర్యమైందన్నారు. రాష్ట్రం నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించిన క్రీడాకారులను ప్రోత్సహకాలు ఇచ్చే విధంగా చర్యలు చేరపడుతున్నామన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉన్న సమయంలోనే పూర్తయిందని, మిగిలిన కొద్ది పనులను గత ప్రభుత్వం పూర్త చేయకుండా వదిలి పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే మిగిలిన 15 శాతం పనులు పూర్తి చేసి ఈ స్టేడియంను క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రా ష్ట్రంలో విద్యలో క్రీడలను భాగంగా చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాల ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. యువతకు క్రీడలు ఎంతో ముఖ్యమని వారిని క్రీడల్లో ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, కలెక్టర్ బి.ఆర్.అంబేడ్కర్, డిఎస్‌డిఒ వెంకటేశ్వరరావు, డిప్యూటీ రవాణా కమిషనర్ మణికుమార్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## కొత్త గృహాలు మంజూరుపై గ్రామాల్లో సర్వే

రామభద్రపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేయనున్న గృహాలకు సంబందించి గ్రామాల్లో సర్వే చేపడుతున్నామని బొబ్బిలి హౌసింగ్ డిఈ పలగర అప్పయ్య తెలిపారు. మండల హౌసింగ్ కార్యాలంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దీని కోసం భార్యభర్తలు ఆదార్ కార్డు రేషన్ కార్డు తీసుకుని సచివాలయంలో ఇంజనీర్ అసిసె ంట్ పేర్లు ఆన్‌లైన్ చేసుకోవాలని సూచించారు.

## అవంతీస్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గరివిడి, డిసెంబర్ 20 ప్రభాతవార్త




స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ప్రిన్సిపాల్ డాక్టర వి.జాషువా ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. క్రిస్మస్ గీతాలతో కార్యక్రమం అద్యంతం ఆహూతులను ఆకట్టుకుంది. యేసు క్రీస్తు జననం తెలుసుకునే విధంగా నిర్వహించిన నాటికలు సభికులను అలరించాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ వరణ్ దీపక్ మాట్లాడుతూ జాతి, కుల, మతాలకు అతీతంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు. యేసుక్రీస్తు దైవ మానవుడుగా దరణి పైకి వచ్చారన్నారు. బైబిలు విశిష్టతను ఆయన వివరించారు. కొవ్వొత్తులు వెలిగించి దీపకాంతుల్లో క్రిస్మన్ ప్రార్థన చేసి వైభవంగా వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలన అధికారి జి. అనిల్‌కుమార్, వివిధ విభాదితులు పాల్గొన్నారు.

## సెంచూరియన్ 4వ స్నాతకోత్సవ వేడుకలు నేడు

### ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు వెల్లడి

నెల్లిమర్ల, డిసెంబరు 20 ప్రభాతవార్త



సెంచూరియన్ యూనివర్శిటీ 4వ సా ్నతకోత్సవ వేడుకలు ఈ నెల 21వ తేదీన జరుగనున్నట్లు ఆ యూనివర్శిటీ చాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి వెల్లడించారు. యూనివర్శిటీ=లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ స్నాతకోత్సవ వేడుల్లో సుమారు 215 మంది పట్టాల ప్రధానోత్సవం జరుగుంతని అన్నారు. గ్రాడ్యుయేట్ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులతో పాటు గోల్డ్ మెడల్ సాధించిన 16 మంది విద్యార్థులకు, పిహెచ్‌డి పూర్తిచేసిన ఆరుగురు విద్యార్థులకు పట్టాలను ప్రధానోత్సవం చేయనున్నట్లు వివరించారు. రిటైర్డు ప్రొఫెసర్ శాంతమ్మ ఆర్థిక సహకారంతో 8 మంది విద్యార్థులకు చెరో పది వేల రూపాయిల వంతున నగదు పారితోషకాలను అందజేయనున్నట్లు వారు వివరించారు. ఈ స్నాతకోత్సవ వేడుకలకు నయంత యూనివర్శిటీ సిఇఓ డాక్టర్ రంజన్ బెనర్జీ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని వివరించారు. భవిష్యత్తులో విద్యార్థులు మంచిరంగాల్లోనూ, ఉన్నత స్థితిలో స్థిరపడేందుకు దోహదపడే కోర్సులను నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయం నైపుణ్య విశ్వవిద్యాలయంగా ప్రత్యేక గుర్తింపు పొందడమే కాకుండా దేశంలోనే మొదటి మూడు నైపుణ్య విశ్వవిద్యాలయాల సరసన అగ్రగామిగా నిలిచిందని అన్నారు. నూతన విద్యా విధానం 2020 అమల్లోకి రాక ముందర నుంచే ఆ విధానాలను అనుసరించడం వల్ల ఈ గుర్తింపు లభించిందని అన్నారు. 2030 నాటికి సెంచూరియన్‌ను మొదటి స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి మాట్లాడుతూ ఇక్కడ విద్యార్థులకు అధిక నైపుణ్యం, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కల్పించడంతో పాటు పెద్ద ఎత్తున ఉపాది కల్పనకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్, మేనేజ్‌మెంటు,పారా మెడికల్ కోర్సులతో పాటు బిఎస్‌సి అగ్రికల్చర్, బి.పార్మసి,డి.పార్మసి వంటి కొత్త కోర్సులు ప్రవేశ పెట్టామని అన్నారు. మరో పక్క విద్యార్థులు వ్యాపార వేత్తలుగ ఎదగడానికి అవసరమైన సహకారాన్ని అందిస్తునా ్నమని అన్నారు. నాలుగు ఇంక్యుబేషన్ కేంద్రాలను ఏర్పాటుచేశామని అన్నారు. అంతే కాకుండా యువతకు ,మహిళలకు ఉపాధి కి అవసరమ్యఇన నైపుణ్యాలను కల్పించడంలో ముందంజలో ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి, ఐక్యూ ఎసి హెడ్ ప్రొపెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు,ప్రొఫెసర్ రమణారావు,డీన్ డాక్టర్ విజయ్‌బాబు,డీన్ డాక్టర్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## రామతీర్థంలో ఘనంగా సహస్ర శ్లోక రామాయణ పారాయణ

నెల్లిమర్ల, డిసెంబరు 20 ప్రభాతవార్త



ప్రసిద్ధపుణ్య క్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో విశాఖపట్నానికి చెందిన భగవద్రామానుజ దాస బృందం ప్రతినిధి కందాళ రాజగోపాల చార్యులు ఆధ్వర్యంలో శుక్రవారం సహస్ర శ్లోక పారాయణ, శ్రీమద్రామాయణ పారాయణ కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీమద్రామాయణంలోని 24వేల శ్లోకాలను 1050 శ్లోకాలుగా సంకలనం చేసి, సహస్ర శ్లోక రామాయణంగా పుస్తకం ముద్రించినట్లు రాజగోపాలాచార్యులు వివరించారు. ఈ సహస్ర శ్లోకి రామాయణాన్ని 108 పుణ్యక్షేత్రాల్లో పారాయణ చేయాలని సంకల్పించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే సింహాచలం, శ్రీరంగం, కాంచిపురం,పూరి వంటి ప్రముఖ 15 ఆలయాల్లో పారాయణ చేసినట్లు చెప్పారు. రామతీర్థం పుణ్యక్షేత్రంలో 16వ పారాయణ చేసినట్లు వివరించరు. ఈ సందర్భంగా రామతీర్థం ఆలయంలో శ్రీరామచంద్రస్వామి వారిని విశేషంగా పూలతో అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం, సింహాచలం ప్రాంతాలకు చెందిన సుమారు 40 మంది మహిళలు పాల్గొని పారాయణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ వై.శ్రీనివాసరావుతో పాటు అర్చకులు , సిబ్బంది , అదితథక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

నెల్లిమర్ల, డిసెంబరు 20 ప్రభాతవార్త




గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బి.సుదర్శనరావు సూచించారు. మండలంలోని సారిపల్లి గ్రామంలో శుక్రవారం సదస్సు జరిగింది. అంతకు ముందు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో తహసీల్దార్ సుదర్శనరావు మాట్లాడుతూ భూ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ రాజు, గ్రామ పెద్దలు, మండల సర్వేయర్‌టి.దివ్యమానస,ఆర్ఐవేణుగోపాల్,విఆర్ఓ మాత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల్లో విద్య, మానసికాభివృద్ధిల్లో తల్లి పాత్ర కీలకం

### ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత బైరాగి మాస్టారు



నెల్లిమర్ల, డిసెంబరు 20 ప్రభాతవార్త

చిన్నారుల్లో మానసిక అభివృద్ధి, విద్యాభివృద్ధిల్లో తల్లి పాత్ర కీలకమని రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత, రిటైర్డు ప్రిన్సిపాల్, ప్రముఖ సైకాలజిస్టు ఇమంది బైరాగి మాస్టారు అన్నారు.ఆయన శుక్రవారం నెల్లిమర్లలో విలేకర్లతో మాట్లాడారు. చిన్నారులకు ప్రాదమిక విద్య అందించే కీలక మూల స్థంభం తల్లేనని ఆయన పేర్కొన్నారు. ప్రేరణతో మానసికంగా, శారీరకంగా, నైతికంగా పిల్లల్లో వారు నేర్చుకున్న పాఠ్యాంశాల నుంచి పోటీ నైపుణ్యాలను అందించగలరని అన్నారు. పిల్లల్లో విద్యాభ్యాసానికి కలుగుతున ్న అడ్డంకులను తొలగించే శక్తి తల్లికే ఎక్కువగా ఉందని అన్నారు. కుటుంబీకులు, విద్యా సంస్థ, బోధనా సిబ్బంది, శ్రేయస్సు కోరేవరు, పెద్దలు,ప్రభుత్వాలు చైతన్యం కల్పించాలని ఆయన సూచించారు. పది సంవత్సరాల వరకు కేవలం కుటుంబ సంరక్షణలో ఉండే పిల్లలు తెల్లకాగితం విద్యానైపుణ్యాలు నేర్చుకుంటారని అన్నారు. గృహ సామగ్రిని ఉపయోగించి కృత్యములుగా సాధన ద్వారా కూడా నైపుణ్యాలను పిల్లలకు తల్లి అందించవచ్చని అన్నారు.పిల్లలు చేస్తున్న కృత్యాలను తల్లి క్రమపద్దతిలో పరిశీలించాలని, పరిసరాల్లో జరిగే మంచి సంఘటనలపై చిన్న ప్రశ్నలు ఆధారంగా అందించాలని అన్నారు. పిల్లల వైఖరులు, దృక్పధం, పట్టుదల, క్రమశిక్షణ నేర్పించే శక్తి తల్లుల్లో ఉంటుందని బైరాగి మాస్టారు వివరించారు.పిల్లలకు మంచి ఆహారం ఇచ్చి తద్వారా మంచి ఆరోగ్యం ఇవ్వాలని ఆయన సూచించారు. లక్ష్యం పట్ల ఉత్సాహ వాతావరణం అందించే మార్గాన్ని వేయగల సమర్ధత కేవలం తల్లికే ఉంటుందని అన్నారు.పసి హృదయాల్లో సంకుచిత స్వభావాలు,అభివృద్ధి నిరోధన శక్తుల ప్రభావం,అసాంఘిక శక్తులకు దూరంగా ఉంచాలని అన్నారు. పిల్లల్లో పరిశుభ్రతతో పాటు వనరుల సంరక్షణ, మంచి వికాసాలు, శాస్త్రీయ ఆలోచనలు, విశ్లేషణ సామర్థ్యాలు బాల్య దశ నుంచే బలంగా అందించాలని అన్నారు. నైతిక విలువల గురించి నిత్యం తెలియజేయాలని బైరాగి మాస్టారు వివరించారు.


## వరి పొలాలను సందర్శించిన ఎడిఎ మహారాజన్

గజపతినగరం,డిసెంబరు 20 ప్రభాతవార్త :



మండలంలోని వెంకటాపురం గ్రామంలోని వరి పొలాలను వ్యవసాయ శాఖ ఎడి కె.మహారాజన్ , సిబ్బంది శుక్రవారం సందర్శించారు.రైతులతో మాట్లాడారు. పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఎంటియు 1224 రకం కావడం వల్ల అంత తొందరగా మొలక వచ్చే అవకాశం లేదని, అయితే ధాన్యం రంగు మారకుండా ఉండాలంటే 5 శాతం ఉప్పు ్ర ద్రావణం పిచికారీ చేయాలని ఆయన సూచించారు. కోసిన పూర్తిగా ఆరని పనలను తుపాన్ వాతావరణ నేపథ్యంలో కుప్పలు వేసినపుపడు ఎకరాకు 25 కిలల ఉప్పును పనలపై చల్లుకుంటూ కుప ్ప వేసుకోవడం వల్ల నష్టాన్ని నివారించవచ్చని అన్నారు. కోత కోసి పొలంలో ఉన్న పనలు వర్షానికి తడిచినట్లయితే గింజ మొలకెత్తకుండా ఉండడానికి 5 ఉప్పు ద్రావణాన్ని (ప్రతి లీటర్ నీటికి 50 గ్రాముల వంతున కల్లు ఉప్పు కలుపుకోవాలి) పనలపై పడే విధంగా పిచికారీ చేయాలని అన్నారు. ఒక వేళ పొలంలో నీరు నిలిచి ఉన్నట్లయితే పనలను గట్ల పైకి తెచ్చుకుని విడగొట్టి ఉప్పు ద్రావణం చల్లుకోవాలని అన్నారు. వర్షాలు తగ్గి ఎండ రాగానే పనలను తిరగేసిన ఎండబెట్టి నూర్చుకోవాలని అన్నారు. కల్లాల మీద ఉన్న ధాన్యాన్ని వర్షనికి తడవకుండా భద్రపరుచుకోవాలని సూచించారు. నూర్చిన ధాన్యాన్ని 2.3 రోజులు ఎండ బెట్టడానికి వీలు కాకపోతే కుప్పల్లో గింజల మొలకెత్తడమే కాకుండా రంగు మారిచడు వాసన వచ్చే అవకాశం ఉందని అన్నారు. పరిస్థితుల్లో నష్టాన్ని నివారించడానికి ఒక క్వింటాలు ధాన్యానికి ఒక కిలో ఉప్పు, 20 కిలోల పొడి ఊక కలిపి ధాన్యంపోగు పెట్టడం వల్ల మొలకెత్తకుండా చెడిపోకుండా నివారించుకోవచ్చని ఆయన అన్నారు. ఎండ కాసిన తర్వాత దాన్యాన్ని ఎండబోసి తూర్పార బట్టి నిల్వ చేసుకోవాలని ఎడిఎ మహారాజన్ సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ధనలక్ష్మి, జిల్లా వనరుల కేంద్రం ఎఓ గోవిందమ్మ, టెక్నికల్ ఎఓ లోకేష్,విఎఎ పవన్‌కుమార్,వాసవి పాల్గొన్నారు.

## 11 రేషన్ డిపో డీలర్ల భర్తీకి చర్యలు



నెల్లిమర్ల,డిసెంబరు 20 ప్రభాతవార్త :

నెల్లిమర్ల నగర పంచాయితీతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో మొత్తం 11 రేషన్ డిపో డీలర్ల నియామకం చేపట్టనున్నట్లు తహసీల్దార్ బి.సుదర్శనరావు శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో సముద్రపు వీది (ఒసి), ఎస్‌సి కాలనీ (ఒసి - నైపుణ్యం గల క్రీడాకారులు),మొండివీధి (బిసి బి మహిళ)లను భరీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే మండలంలోని పెదబూరాడపేట -2( బిసి ఎ), మొయిద నారాయణపట్నం (ఒసి మహిళ) చనమల్లుపేట (ఒసి పిహెచ్/ఓహెచ్),బుచ్చన్నపేట (ఒసి), పెదబూరాడపేట (ఒసి మహిళ) ఎటి అగ్రహారం (ఇడబ్ల్యుఎస్ ఓపెన్), అలుగోలు ఎస్‌సి కాలనీ (బిసి బి),సతివాడ (ఒసి) ఖాళీలను భర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల అభ్యర్దులు ఇంటర్మీడియేట్ పాసై ఉండాలని, అలాగే 18-40 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలని ఆయన సూచించారు. వయసు, విద్యార్హత, ఆధార్, కులం తదితర ధృవపత్రాల నకళ్లను అటిస్టెషన్ చేసి తమ కార్యాలయానికి ఈ నెల 23 తేదీలోగా అందజేయాలని తహసీల్దార్ సుదర్శనరావు సూచించారు.

## భూ సమస్యలు పరిష్కరించే దిశలో ప్రజల వద్దకు రెవెన్యూ సంస్థలు

పాచిపెంట, డిసెంబర్ 20 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రత్యేక రెవెన్యూ సదస్సులకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని మండల డిప్యూటీ తహశీల్దార్ జి.చంద్రశేఖర రావు అన్నారు. మండలంలో గల కర్రివలస పంచాయతీ పరిధిలో గల రెవెన్యూ సదస్సు బొబ్బిలివలస గిరిజన గ్రామంఓ శుక్రవారం డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో జరిగింది. బొబ్బిలి వలసలో వివిధ సమస్యలపై రెవెన్యూ అధికారులు ప్రజల అర్జీలు అందజేశారు. డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ భూ సమస్యలపై అర్జీలు పట్టుకున్న వారికి తక్షణ పరిష్కారం చేస్తామన్నారు. ఈయన వెంట విఆర్ఒలు పాల్గొన్నారు.

## జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్

**టెక్కలి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:**

వినోదంతో పాటు విజ్ఞానం పెంపొందించే కార్యక్రమాలతో అలరించే జీ తెలుగు ఈ సంవత్సరం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని 35 చిన్న కథ కాదు సినిమా ప్రసారం చేసేందుకు సిద్ధమైందని మీడియా ప్రతినిధి తెలిపారు. ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాసరామానుజన్ గణితశాస్త్రానికి చేసిన సేవలను సమరించుకుంటూ ఆయనకు నివాళులు అర్పిస్తోందని జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా 35 చిన్న కథ కాదు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ డిసెంబర్ 22 ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు. 35 చిన్న కథకాదు సినిమా కథ లెక్కల చుట్టూ తిరుగుతుందని గణిత శాస్త్రంలో అంకెలు సృష్టించే మాయాజాలం, ఆకట్టుకునే కథాంశంతో మేళవించిన అసాధారణ కథతో రూపొందిన ఈ సినిమాకి నందకిషోర్ ఈమని దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్ రాచకొండ, గౌతమి కీలకపాత్రలు పోషించారు.

## కోటక్ బిజ్ ల్యాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌ను ఆవిష్కరణ

**గార, డిసెంబర్ 20 ప్రభాతవార్త**

కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ ప్రారంభ ఆదాయ దశ స్టార్టప్‌లకు సాధికారత కల్పించే లక్ష్యంతో తన సీఎస్ఆర్ ప్రయత్నాల కింద ఓ నూతన కార్యక్రమం అయిన కోటక్ బిజ్ ల్యాబ్స్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. స్టార్టప్‌లు వృద్ధి సవాళ్లను అధిగమించడానికి, వాటి వ్యాపారాలను సమర్థవంతంగా పెంచుకోవడంలో సహాయపడటానికి ఈ ప్రోగ్రామ్ రూపొందించబడింది. ఐఐఎంఏ వెంచర్స్, ఎన్ఎస్ఆర్సిఈఎల్, టి-హబ్ టాప్ ఇంక్యుబేటర్‌ల సహకారంతో మెంటర్ షిప్, మార్కెట్ యాక్సెస్, అడ్వైజరీ సపోర్ట్‌తో సహా తగిన యాక్సిలరేషన్ కార్యక్రమాలను కోటక్ బిజ్ ల్యాబ్స్ అందిస్తుంది. హైటచ్ సపోర్ట్, థీమాటిక్ వర్క్‌షాప్‌లు, ఎకోసిస్టమ్ ఎక్స్‌పోజర్, కాంపిటీషన్‌లు, మెంటరింగ్, పార్ట్‌నర్‌షిప్‌లు, బిజినెస్ డెవలప్‌మెంట్, గ్యారెంటీ సీడ్ ఫండింగ్, డెమో డేస్ అందించడం ద్వారా కోటక్ బిజ్‌ల్యాబ్స్ సమస్యలను పరిష్కరిస్తుంది. సామాజిక ప్రభావ ఉత్పత్తులు మరియు సేవలకు బలమైన ప్రాధాన్యతతో అగ్రిటెక్, క్లైమేచ్, ఫిన్‌టెక్, ఎడ్‌టెక్, హెల్త్‌కేర్, సస్టైనబిలిటీ వంటి విభిన్న రంగాలలో ప్రారంభ ఆదాయ దశ స్టార్టప్‌లను బలోపేతం చేయడాన్ని కోటక్ బిజ్‌ల్యాబ్స్ లక్ష్యంగా పెట్టుకుంది. తన సమగ్ర కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ ద్వారా క్లిష్టమైన మద్ధతును అందించడానికి వీలుగా ఈ కార్యక్రమం రూపొందించబడింది.

## జిల్లా పంచాయతీరాజ్ రాజ్ విభాగం అధ్యక్షునిగా నీలమప్పడు

**శ్రీకాకుళం, డిసెంబర్ 20 ప్రభాతవార్త**



వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎచ్చెర్ల మండలం పొన్నాడ గ్రామానికి చెందిన నేతింటి నీలమప్పడు జిల్లా పంచాయతీ రాజ్ అధ్యక్షుడుగా ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆశీస్సులతో నియమితులయ్యారు. ఈయన గతంలో పంచాయతీ సర్పంచ్‌గా పని చేసి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతో పార్టీ ఈయన సేవలను గుర్తించి పదవి ఇచ్చింది. పార్టీ గుర్తించి పదవి ఇవ్వడం పట్ల నీలమప్పడు మాజీ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈయనకు పదవి లభించడం పట్ల పార్టీ కార్యకర్తలు,నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలి

### పంట పొలాలను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి

**ఆముదాలవలస, డిసెంబర్ 20 ప్రభాతవార్త:**



అల్పపీడన ద్రోణి ప్రభావంతో మండలంలో కురుస్తున్న వర్షాల వలన రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆముదాలవలస మండల ప్రత్యేక అధికారి పంచాది రాధ సూచించారు. మండలంలో చీమలవలస, కొత్తవలస, దూసి, తొగరం, కట్టాచార్యులపేట గ్రామాల్లో శుక్రవారం పొలాలను పరిశీలించారు. మండలంలో కురుస్తున్న అధిక వర్షాలు కారణంగా అపరాల సాగును జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. పొలంలో నీరు నిల్వ లేకుండా బయటకు తీసివేసి, సస్యరక్షణ చర్యలు పాటించాలన్నారు. పంట పొలాల్లో ఉన్న ధాన్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. ధాన్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు. ధాన్యాన్ని రక్షించుకోవడానికి సివిల్‌సప్లయ్ ఆధ్వర్యంలో పరదాలను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రైతులందరూ సద్వినియోగం చేసుకుని పంటలను జాగ్రత్తగా కాపాడుకోవాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఎంపీడీఓ రోణంకి వెంకటరావు, మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు, కార్యదర్శి బగాది నాగరాజు, వ్యవసాయశాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి, నిమ్న జాతుల ముద్దుబిడ్డపై అమానుష వ్యాఖ్యలు తగదు

### బిజెపి కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను తక్షణమే బర్తరఫ్ చేయండి

**కొత్తూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త**



భారత పార్లమెంట్ సాక్షిగా భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై కేంద్రహోం మంత్రి బిజెపి నేత అమిత్‌షా అవమానకర వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం కొత్తూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు పార్లమెంట్ వేదికగా చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కొత్తూరు దళిత మహాసభకు చెందిన దళిత నాయకులు కొత్తూరు మేజర్ దూళి అప్పన్న మాట్లాడుతూ ప్రపంచ మేధావి, నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న నిమ్నజాతుల ముద్దుబిడ్డ బడుగు,బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై నిన్న పార్లమెంట్ వేదికగా అంబేద్కర్, అంబేద్కర్ అనడం ఫ్యాషన్‌గా మారిందని వాళ్లు అన్నిసార్లు అనడం కంటే దేవుడు పేరు స్మరిస్తే స్వర్గంలో స్థానం దక్కుతుందని అమిత్‌షా వ్యాఖ్యానించడం బిజెపి అసలు రంగు బయటపడిందన్నారు. ఇదే బీజేపీ ఫాసిస్టు, నియంతృత్వ విధానానికి నిదర్శనమని తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుంచి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని వారు పెద్దఎత్తున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బి.నగేష్, కె.మిన్నారావు, పి.కృష్ణ, టి.శివకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లుపడ గ్రోయిన్ మరమ్మతు చేయండి

**ఇచ్ఛాపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త**



బాహుదానదిపై ఉన్న బెల్లుపడ గ్రోయిన్‌ను మరమ్మతు చేయాలని నీటి సంఘం అధ్యక్షులు కొచ్చెర్ల ధనుంజయరెడ్డి కోరారు. ఈ మేరకు శిధిలావస్థలో ఉన్న గ్రోయిన్‌ను పరిశీలించారు. గత 5 నెలల్లో ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకపోవడం వల్ల గ్రోయిన్ వరదగట్టు దెబ్బతిని బెల్లుపడకు చెందిన 1800 ఎకరాలకు సాగునీరు అందడం లేదని చెప్పారు. అనంతరం తహశీల్దార్ వెంకటరావును, వ్యవసాయాధికారి భార్గవిని కలిశారు. కార్యక్రమంలో రెయ్యి జానకిరావు, రంగాల శ్రీను, లండ రుక్మంగధరరెడ్డి పాల్గొన్నారు.

## బాలికల కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓగా రజనీకుమారి


**ఇచ్ఛాపురం, డిసెంబర్ 20 ప్రభాతవార్త**



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నూతనంగా జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ మంజూరైంది. కళాశాలకు రెండు యూనిట్లు మంజూరు చేసినట్లు ప్రిన్సిపాల్ వి.శంకరరావు చెప్పారు. గత 14 ఏళ్లుగా బోటనీ లెక్చరర్‌గా పని చేస్తున్న ఎస్.రజనీకుమారిని ప్రోజెక్ట్ ఆఫీసర్‌గా నియమిస్తూ అంబేద్కర్ యూనివర్శిటీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి.వనజ నియామకపు ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు.

## ప్రశాంతంగా పీసీ ఎన్నికలు

**సీతంపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త**



సీతంపేట మండలంలో నిర్వహించిన పీసా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని అధికారులు స్పష్టం చేశారు. ఒక ప్రక్క ఎడతెరిరి లేని వర్షం కురుస్తుండడంతో మరో ప్రక్క పీసా ఎన్నికలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. శుక్రవారం నిర్వహించిన పీసా ఎన్నికలు మర్రిగూడ, శంభం, ఆడలి, ఎగువ తొత్తిడి, పెదరామ, దేవనాపురం, దారపాడు, మానాపురం, మండ బుడ్డడుగూడ, సామరెల్లి, జల్లార, కుద్దపల్లి, కడగండి, రోలుగుడ్డి, గడిగుజ్జి, పుబ్బాడ, పెద్దపల్లంకివలస, మూర్తిగాడిగూడ, దిగువ దారబ పంచాయతీల్లో ఎన్నికలు ఎటువంటి అల్లర్లు లేకుండా గ్రామస్తులు ముందుకు వచ్చి పీసా ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ఎన్నికల సిబ్బందికి సహకరించారు. ఎన్నికల్లో అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా ఎంపికైన వారికి ఎన్నికల అధికారి నియామక పత్రాలను అందజేశారు.

## నేడు రోటరీహాలులో భగవద్గీత కంఠత పోటీలు

**ఇచ్ఛాపురం, డిసంబర్ 20 ప్రభాతవార్త**

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రోటరీహాలులో భగవద్గీత కంఠత పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రతినిధులు తెలిపారు. 11వ అధ్యాయంపై పోటీలు ఆరు విభాగాల్లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 4నుంచి 7వ తరగతి విద్యార్థులకు మండల, జిల్లాస్థాయిలో 25 శ్లోకాలు, మొదటి విభాగంలో 8 నుంచి 10 తరగతి విద్యార్థులకు 35 శ్లోకాలు, 2వ విభాగంలో మరియు ప్రాంత స్థాయిలో అంతిమ విభాగాలకు 25 శ్లోకాలు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కలాం గురుపురస్కార్ అవార్డుకు సూర్యారావు ఎంపిక

**బూర్జ, డిసెంబర్ 20 ప్రభాతవార్త**



డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం రాష్ట్రస్థాయి గురు పురస్కార్ అవార్డుకు బూర్జ మండలం ఓ.వి.పేట గ్రామానికి చెందిన బుడుమూరు సూర్యారావు ఎంపికయ్యారు. ఈ మేరకు అవార్డులు ప్రధానోత్సవ నిర్వాహకులు చివుకుల సాంబశివరావు, పి.వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉత్తమ అధ్యాపకులను, ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఏపీజే అబ్దుల్ కలాం జన్మదినోత్సవం పురస్కరించుకుని హనుమంతు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిఏటా ఈ పురస్కారాల ప్రధానోత్సవం జరుగుతుందన్నారు. =22న గుంటూరులో హిందూ ఇంజనీరింగ్ కళాశాల సుధర్మ ఆడిటో రియంలో 14వ రాష్ట్రస్థాయి గురుపురస్కారం సూర్యారావు అందుకోనున్నారు. జిల్లా నుంచి గొలివి స్వరాజ్యలక్ష్మి, కరిమి రాజేశ్వరరావు, కర్రి శిరీష కుమారిలు ఈ పురస్కారాలకు ఎంపికైన వారిలో ఉన్నారు.



## మన్యంలో వీధి కుక్కల బెడద

**సీతంపేట, డిసెంబర్ 20 ప్రభాతవార్త**

మైదాన ప్రాంతాల నుంచి వాహనాల్లో వీధి కుక్కలను తీసుకు వచ్చి ఏజెన్సీ ప్రాంతాల్లో విడిచి వెళ్లిపోతున్నారని పెద్దఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిని ఉత్పత్తిని నివారించకపోవడం వలన అధిక సంఖ్యలో వీధి కుక్కలు పెరిగిపోయి మనుషులపై దాడులకు పాల్పడుతున్నాయి. పదుల సంఖ్యలో గుంపు గుంపులుగా వీధి కుక్కలు సంచరించడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఒకప్రక్క వర్షాలు కురుస్తుండడంతో వీధి కుక్కలు పెద్ద సంఖ్యలో సంచరించడం ఏ క్షణం ప్రజలపై తిరగబడతాయని పిల్లలకు తల్లిదండ్రులు బయటకు విడిచిపెట్టడానికి భయపడుతున్నారు. స్కూల్‌కి పంపించడానికి కూడా జాగ్రత్తలు తీసుకోవల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే సీతంపేట కేంద్రంగా వీధి కుక్కలు సంఖ్య అధికంగా ఉండడం రాత్రి వేళల్లో దాడులకు పాల్పడుతున్నాయని భయంతో ఒంటరిగా వెళ్లడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మైదాన ప్రాంతాల నుంచి తీసుకు వచ్చి విడిచి పెడుతున్న వీధికుక్కల నియంత్రణపై అధికారులు దృష్టి సారించి అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీశయన చైతన్య దీపిక క్యాలెండర్ ఆవిష్కరణ

**కంచిలి, డిసెంబర్ 20 ప్రభాతవార్త**



శ్రీశయన సామాజికవర్గంలో చైతన్యం నింపడంతో పాటు శ్రీశయన విద్యార్థులకు బాసటగా నిలుస్తున్న చైతన్య దీపిక సంస్థకు మాజీ మంత్రి గౌతు శివాజీ అభినందనలు తెలిపారు. సామాజిక స్పృహతో సంస్థ చేస్తున్న కార్యక్రమాలు ఎంతో ఆదర్శనీయమన్నారు. ప్రతి ఏటా విద్యార్థులకు అందిస్తున్న ప్రతిభా పురస్కారాల వల్ల విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడంతో పాటు చదువులో పోటీతత్వం పెంపొందించే విధంగా వారిలో విధంగా వారిని సిద్ధం చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో శ్రీశయన చైతన్య దీపిక సంస్థ 2025 సంవత్సరం క్యాలెండర్‌ను గౌతు శివాజీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేవాడ మోహనరావు, కార్యదర్శి దుద్ది బాలరాజు, బీన ఆనంద్, బల్ల బాబూరావు, బల్ల జానకిరావు, బంజు లోకనాథం, దుద్ది బాలరాజు, బల్ల కాంతారావు, బీన ప్రదీప్, దూగాన లోకనాథం, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

### డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్‌ను ఆవిష్కరించిన ప్రముఖ సినీనటి శ్రీలీల



**శ్రీకాకుళం, డిసెంబర్ 20 ప్రభాతవార్త**

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ప్రముఖ సినీ నటి శ్రీలీల కోరారు. శుక్రవారం ప్రముఖ సినీ నటి శ్రీలీల శ్రీకాకుళంలో జి.టి.రోడ్డులో వస్త్రదుకాణం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి, డీజీపీ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేకంగా ప్రచురించిన మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలు గురించి తెలిపే డ్రగ్స్ వద్దు బ్రో మరియు సంకల్పం పోస్టర్‌లను శ్రీకాకుళం పట్టణ సబ్ డివిజన్ డీఎస్పీ వివేకానంద్ అందించగా శ్రీలీల స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగానికి యువత దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా యువత మత్తు పదార్థాల బారిన పడి విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, మీ యొక్క విలువైన జీవితం సమాజం కోసం, తల్లిదండ్రుల కోసం ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. మత్తుకు బానిసైతే జీవితం చిత్తవుతుందని ప్రతి ఒక్కరు గుర్తించాలని కోరారు. పోలీస్ యంత్రాంగం మాదక ద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారని కావున యువత చెడు అలవాట్లుకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ క్రమంలోనే సామాజిక బాధ్యతతో ప్రజారక్షణ కొరకు రాత్రి పగలు పోలీసు వారు విధులు నిర్వర్తిస్తున్నారని అందుకు అనుకూలంగా యువతతో డ్రగ్స్ వద్దు బ్రో అనే స్లోగాన్ని శ్రీలీల పలికించారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యం, నిర్వాహకులు, ప్రతినిధులతో పాటు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కేంద్రమంత్రికి వినతి

**కొత్తూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త**



జిల్లాలోనే అత్యంత వెనుకబడిన పాతపట్నం నియోజకవర్గంలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కోరారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్రం మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసి నియోజకవర్గం పరిస్థితులను వివరించారు. ముఖ్యంగా చాలా వెనుకబడిన ప్రాంతమని, అలాగే ఎక్కువ శాతం గిరిజన జనాభా కలిగిన ప్రాంతమని వివరించినట్లు తెలిసింది. కావున అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నామని మంత్రికి ఎమ్మెల్యే ఎంజీఆర్ తెలియజేశారు. విద్యారంగంలో అభివృద్ధి చెందితే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే అవకాశాలు మెండుగా ఉంటాయని ఆయన మంత్రికి తెలిపారు. ఇటువంటి తరుణంలో నియోజకవర్గంలో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయగలిగితే నియోజకవర్గం అభివృద్ధి దిశగా వృద్ధి చెందుతుందనే ఆశాభావాన్ని ఎమ్మెల్యే ఎంజీఆర్ వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఎంజీఆర్ విన్నపం పట్ల కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పాతపట్నం శాసనసభ్యులు ఎంజీఆర్‌ను కలిసిన సమయంలో కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు కూడా ఉన్నారు.

## జాతీయస్థాయి కవితల పోటీలలో విజేతగా నిలిచిన కుదమ తిరుమలరావు

**కొత్తూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త**



ప్రపంచంలో నిరంతర సాహిత్య సాంస్కృతిక ప్రభంజన సంస్థ అయిన శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి కవితల పోటీలలో కుదమ తిరుమలరావు టాప్‌టెన్ విజేతగా నిలిచి మరో ఘనత సాధించారు. ఐఎస్ఓ గుర్తింపు పొందిన తొలి సాహితీ సంస్థ అయిన శ్రీశ్రీకళావేదిక నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో తిరుమలరావు పాల్గొని విజేతగా నిలిచారు. శ్రీశ్రీకళా వేదిక అంతర్జాతీయ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్‌కుమార్ నేతృత్వంలో ఢిల్లీ కేంద్రంగా అంతర్జాలం ద్వారా పుడమితల్లి అనే అంశంపై నిర్వహించిన కవితల పోటీలకు నాలుగు వందల మంది కవితలు పంపగా 'తరగని గని' అనే కవితను పంపిన తిరుమలరావు విజేతగా నిలిచారు. 32 ప్రపంచ రికార్డులను సాధించిన ఏకైన సంస్థ శ్రీశ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరీ భూషణం, జాతీయ కోఆర్డినేటర్ నూక సంపత్, జాతీయ సోషల్ మీడియా ప్రతినిధి నల్లా భాగ్యలక్ష్మి తదితరులు తిరుమలరావును అభినందిస్తూ ప్రశంసాపత్రాన్ని పంపారు. ఆకాశమే హద్దుగా తన స్థాయిని నింగి చెబితే నేలవిడిచి సాము చేయొద్దంటూ ఈ పుడమితల్లి చెబుతుందని తిరుమలరావు తన కవితలో రచించారు. నింగిలో తారలు, నేలపై తరాలు అని పోల్చుతూతన భావాలను, అలాగే బిడ్డ నడతకు అమ్మా నాన్నలైతే, సృష్టి నడకకు నింగి నేలలంటూ తన కవితలో చాటి చెప్పారు. ప్రకృతి తయారు చేసిన గోళం ఈ భూమితల్లి సర్వరోగ నివారిణి అంటూ భూదేవికున్నంత సహనం అనే ఉదాహరణే పుడమితల్లి ఘనత అని తన కవితలో విపులీకరించారు. తిరుమలరావు విజేతగా ఎంపిక పట్ల రాజాం రచయితల వేదిక కన్వీనర్ గార రంగనాథం తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీకాకుళం వార్త



## జగన్ జన్మదిన వేడుకను జయప్రదం చేయండి

**ఆముదాలవలస, డిసెంబర్ 20 ప్రభాతవార్త**



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పార్టీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 21వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు పట్టణ శివారులో ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జి దిగువన గల కీర్తిశేషులు వైఎస్‌రాజ శేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద ఈ పుట్టినరోజు వేడుకలు జరుపబడునని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలు, మున్సిపాలిటీలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఈ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## నిర్దేశించిన గడువు లోపల సమస్యలు పరిష్కరిస్తాం

**రేగిడి, డిసెంబర్ 20 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూశాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'రెవెన్యూ సదస్సు'ల్లో భాగంగా తహశీల్దార్ ఎన్.చిన్నారావు ఆధ్వర్యంలో తాటిపాడు లచ్చన్నవలస పంచాయతీల్లో శుక్రవారం రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో రైతులు హాజరై తమ సమస్యలను రెవెన్యూ అధికారులకు నివేదించారు. ప్రభుత్వ నిబంధనలు మేరకు నిర్దేశించిన గడువు లోపల సమస్యను పరిష్కరించి రైతులందరికీ న్యాయం చేస్తామని తహశీల్దార్ చిన్నారావు హామీ ఇచ్చారు. భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఎన్.చిన్నారావు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రేవతి, టీడీపీ నాయకులు సిరిపరపు రాధాకృష్ణ, సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చేపలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ




**ఆముదాలవలస, డిసెంబర్ 20 ప్రభాతవార్త**

కృషి విజ్ఞాన కేంద్రం ఆముదాలవలసలో జాతీయ మత్స్య అభివృద్ధి మండలి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో చేపలు, రొయ్యలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాలైన చేపల పెంపకం వాటి ద్వారా వచ్చే ఉత్పత్తులకు విలువ జోడించినప్పుడే అధిక లాభాలను పొందడానికి అవకాశం ఉంటుందని చేపలతో నాణ్యమైన ఉత్పత్తుల తయారీపై శిక్షణ పొందిన మత్స్యకార మహిళలను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి పీవీ శ్రీనివాసరావు మాట్లాడుతూ చేపల ఎగుమతి ద్వారా దేశం ఆదాయం పొందుతున్నప్పటికీ దేశీయంగా వినియోగం పెంచడానికి నాణ్యమైన ఉత్పత్తుల తయారీ మార్కెటింగ్ సదుపాయాలు అవసరమని ఆ దిశగా విజన్ 2047 డాక్యుమెంట్ తయారీ అమలుపై దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు డాక్టర్ నేతాజీ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అపార మత్స్య సంపద నీటి వనరులను వినియోగించుకున్నట్లయితే వలసలు నివారణ చేయవచ్చని అన్నారు. మత్స్య శాస్త్రవేత్త సిహెచ్ బాలకృష్ణ ఉత్పత్తుల తయారీ విధానాలు మెలకువలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు, మత్స్యశాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ, సంతోష్, మత్స్య అధికారులు, మత్స్యకార మహిళలు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 28 నుంచి 31 వరకు బ్యాంకింగ్ సేవలకు అంతరాయం

**సంతకవిటి, డిసెంబర్ 20 ప్రభాతవార్త**

మండలంలో గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ విన్నపం, ప్రభుత్వం, ఆర్థిక సేవల శాఖ ద్వారా జారీ చేసి ఉత్తర్వుల ప్రకారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబీ) తమ కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల మధ్య 01 జనవరి 2025 నుంచి విభజించనుంది. ఎపిజివిబికి చెందిన 493 శాఖలు తెలంగాణ రాష్ట్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టీజీబీ)లో విలీనం అవుతాయి. ఎపిజివిబికు చెందిన 278 శాఖలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఎపిజివిబి) పేరుతోనే కొనసాగుతాయి. విభజన ప్రక్రియలో సాంకేతిక సమస్యల వల్ల ఈ నెల 28 నుంచి 31 వరకు బ్యాంక్ సేవలు (యుపిఐ, ఎటిఎం, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్) అందుబాటులో ఉండవు. అయితే తాత్కాలిక అంతరాయం ఉంటున్న దృష్ట్యా ముందుగానే లావాదేవీలను ప్రణాళిక చేసుకోవాలని బ్యాంక్ అధికారులు తెలిపారు. అసౌకర్యానికి చింతిస్తున్నామని రియు అంతరాయాన్ని తగ్గించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మీ సహకారంతో ఈ మార్పులు విజయవంతంగా పూర్తవుతాయని ఆశిస్తున్నామని తెలిపారు.

## ఆన్‌లైన్ లావాదేవీలపై అప్రమత్తంగా ఉండండి

**హిరమండలం, డిసెంబర్ 20 ప్రభాతవార్త**



వస్తువులు వినియోగించే ప్రజలందరూ ప్రతినిత్యం ఆన్‌లైన్‌లో ఖరీదైన వస్తువులతో పాటు నిత్యావసర వస్తువులు విరివిగా కొనుగోలు చేస్తున్నారని లావాదేవీలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని మోసపోవడానికి ఎక్కువగా అవకాశం ఉందని శ్రీకాకుళం జిల్లా వినియోగదారుల జనరల్ సెక్రటరీ అందవరం వెంకట్ సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం హిరమండలంలోని అందవరపు వీధిలో వినియోగదారుల వారోత్సవాలు సందర్భంగా ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎ.వి.సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు, ప్రజలు చట్టాలపై అవగాహనతో పాటు బాధ్యత కూడా కలిగి ఉండాలని అప్పుడే సమాజంలో వినియోగదారులకు సరైన సేవలు అందేందుకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. వినియోగదారులు వస్తువులు కొనేటప్పుడు మోసపోతే వినియోగదారుల పోరంకు సంప్రదించాలని పిలుపునిచ్చారు.

## జిల్లా బిసి సెల్ అధ్యక్షుడుగా బుద్దా మోహన్‌రెడ్డి

**సంతబొమ్మాళి, డిసెంబర్ 20 ప్రభాతవార్త**



సంతబొమ్మాళి మండలం భావనపాడు పంచాయతీ సర్పంచ్ బుద్దా మోహన్‌రెడ్డిని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులుగా నియమితులయ్యారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీపెద్దలు మోహన్‌రెడ్డిని జిల్లా బిసి సెల్ అధ్యక్షులుగా నియమించారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవి బాధ్యతలను పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని మోహన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసు, టెక్కలి నియోజకవర్గం వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పేరాడ తిలక్‌లకు పార్టీ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డిక సామాజికవర్గంకు చెందిన మోహన్‌రెడ్డిని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులుగా నియమించడం పట్ల భావనపాడు ఎంపీటీసీ రాజ్యలక్ష్మి, మాజీ ఎంపీటీసీ బి.వెంకటరమణ, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## సంక్షేమం అభివృద్ధికి పక్కా ప్రణాళికలు : ఎమ్మెల్యే

**జలుమూరు, డిసెంబర్ 20 ప్రభాతవార్త**




స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ వాన గోపి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హాజరై జలుమూరు మండలానికి సంబంధించి గత సమీక్షలో జరిగిన అంశాల అమలుపై అధికారులతో ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్దేశించిన సమయంలో పక్కా ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. వ్యవసాయశాఖకు సంబంధించి ఏఓ సురేష్, విద్యుత్ శాఖకు సంబంధించి ఏఈ వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్‌కు సంబంధించి జేఈ చంద్రమౌళి, అంగన్వాడీకి సంబంధించి పీఓ కంచి కామాక్షి, పశుసంవర్ధక శాఖకు సంబంధించి పశువైద్యాధికారి దీప్తి ఆయా శాఖలకు సంబంధించి ఛాలెంజింగ్ వివరించారు. ఎమ్మార్వో జె.రామారావు, ఎంపీడీఓ అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ నాగరత్నం, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు రామచంద్రరావు, దుంగా స్వామిబాబు, తమన్నగారి సతీష్, బగ్గు గోవిందరావు, ఎంపీటీసీ ప్రతినిధి విజయకుమార్, అధికారులు,ఎంఈఓ బమ్మిడి మాధవరావు, అచ్యుతాపురం వైద్యాధికారి పూజారి సుజాత, ఆర్ఐ కిరణ్, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

21-12pg10 GRTVP.qxd OK:21-12pg10 GRTVP.qxd 1/1/02 6:56 AM Page 1



# టెస్ట్ క్రికెట్‌లో వికెట్ల స్పెషలిస్టులు



గుస్ అట్కిన్సన్ | షోయబ్ బషీర్ | మ్యాట్ హెన్రీ

ప్రభాత్ జయసూర్య | రవిచంద్రన్ అశ్విన్ | రవీంద్ర జడేజా

అసిత ఫెర్నాండో | విలియం పీటర్ | జోష్ హేజిల్‌వుడ్

## టాప్ 10లో బుమ్రా, అశ్విన్, జడేజా

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది మరో పది రోజుల్లో ముగియనుంది. క్రికెట్, ఫ్యాన్స్‌కి ఈ సంవత్సరం అద్భుతమైన ఎంటర్‌టైన్‌మెంట్ అందించింది. ముఖ్యంగా ఏడాది చివరిలో జరుగుతున్న కొన్ని సిరీస్‌లు అభిమానులకు అసలైన టెస్ట్ మ్యాచ్‌ల మజాను పరిచయం చేస్తున్నాయి. కొందరు బౌలర్లు టెస్ట్ మ్యాచుల్లో సంచలన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఇలానే టీమ్‌ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా టాప్ బౌలర్ ఆఫ్ ది ఇయర్‌గా అవతరించాడు. ఈ ఏడాది అత్యధిక వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. 2024లో టెస్ట్ క్రికెట్‌లో ఆధిపత్యం చెలాయించిన టాప్ 10 బౌలర్ల గూర్చి తెలుసుకుంటే ఆసక్తికర విషయాలు వెలుగు చూశాయి. భారత స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఈ ఏడాది టెస్టు క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఆడిన 12 మ్యాచుల్లో 58 వికెట్లు పడగొట్టాడు. బుమ్రా మొత్తం 294.4 ఓవర్లు బౌల్ చేశాడు, అత్యుత్తమ గణాంకాలు 6/45గా ఉన్నాయి. తర్వాత స్థానంలో ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ గుస్ అట్కిన్సన్ ఈ ఏడాదిలో 52 వికెట్లతో జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. అట్కిన్సన్ అత్యుత్తమ గణాంకాలు 7/45. ఇక ఇంగ్లండ్‌కు చెందిన యంగ్ ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ కూడా ఈ ఏడాది సంచలన ప్రదర్శనలు చేశాడు. 15 మ్యాచుల్లో 49 వికెట్లు పడగొట్టి మూడో స్థానంలో నిలిచాడు.



న్యూజిలాండ్ రైట్ ఆర్మ్ పేసర్ మ్యాట్ హెన్రీ నాలుగో స్థానంలో ఉన్నాడు. ఈ ఏడాది మొత్తం 48 వికెట్లు తీశాడు. శ్రీలంకకు చెందిన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ప్రభాత్ జయసూర్య ఈ సంవత్సరంలో 48 వికెట్లు సాధించాడు. ఈ లిస్టులో ఐదో స్థానం దక్కించుకున్నాడు. అతడు ఈ ఏడాది ఏకంగా 477 ఓవర్లు బౌలింగ్ చేయడం గమనార్హం.

తాజాగా రవిచంద్రన్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అశ్విన్ ఈ లిస్టులో ఆరో స్థానంలో నిలిచాడు. 11 మ్యాచుల్లో 47 వికెట్లు పడగొట్టాడు. అతడి అత్యుత్తమ గణాంకాలు 6/88గా ఉన్నాయి. మరో భారత స్పిన్నర్ రవీంద్ర జడేజా 11 మ్యాచుల్లో 44 వికెట్లు పడగొట్టాడు. జాబితాలో ఏడో బౌలర్‌గా నిలిచాడు. ఇక శ్రీలంక ఫాస్ట్ బౌలర్ అసిత ఫెర్నాండో కేవలం 9 మ్యాచుల్లోనే 37 వికెట్లు తీశాడు. ఎనిమిదో స్థానంలోఉన్నాడు. అతడిఅత్యుత్తమ గణాంకాలు 5/102గా ఉన్నాయి. న్యూజిలాండ్‌కు చెందిన రైట్ ఆర్మ్ పేసర్ విలియం పీటర్ ఓ రూర్క్ 10 మ్యాచుల్లో 24.80 యావరేజ్‌తో 36 వికెట్లు సాధించాడు. జాబితాలో తొమ్మిదో స్థానంలో ఉన్నాడు. టాప్ 10లో చివరిగా ఆస్ట్రేలియన్ పేసర్ జోష్ హేజిల్‌వుడ్ పదో స్థానంలో నిలిచాడు. ఈ ఏడాది గాయాలతో ఇబ్బంది పడిన అతడు, కేవలం 7 మ్యాచుల్లో 13.60 యావరేజ్‌తో 35 వికెట్లు పడగొట్టాడు.



## మూడో టి20లో.. భారత్ అమ్మాయిల విజయం

### వెస్టిండీస్‌పై 2-1తో సిరీస్ సొంతం

**న్యూఢిల్లీ:** మహిళల మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్‌తో జరిగిన ప్రతిష్ఠాత్మక చివరి మ్యాచ్‌లో టీమ్ ఇండియా ఘన విజయం సాధించింది. 60 పరుగుల తేడాతో గెలుపొందింది. తద్వారా 21 తేడాతో టీ20 సిరీస్‌ను దక్కించుకుంది. భారత క్రికెటర్ రిచా ఘోష్ అరుదైన ఘనత సాధించింది. మహిళల అంతర్జాతీయ టి20 క్రికెట్లో వేగవంతమైన అర్ధ శతకం నమోదు చేసింది. తద్వారా ప్రపం ప్రపంచ రికార్డును రిచా సమం చేసింది. కాగా మూడు టి20, మూడు వన్డేల సిరీస్లు ఆడేందుకు వెస్టిండీస్ భారత పర్యటనకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నవీ ముంబై వేదికగా టి20 సిరీస్ మొదలు కాగా, తొలి మ్యాచ్‌లో భారత్, రెండో టి20లో వెస్టిండీస్ జట్లు గెలిచాయి. దీంతో సిరీస్ 1-1తో సమం కాగా, తాజాగా జరిగిన మూడో టి20 నిర్ణయాత్మకంగా మరింది. ఈ కీలక మ్యాచ్‌లో భారత్ మహిళా జట్టు ఆల్ రౌండ్ ప్రదర్శతో అదరగొట్టింది. ఇక టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన హర్మన్ ప్రీత్ కౌర్ సేన నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 4 వికెట్లు మాత్రమే నష్టపోయి రికార్డు స్థాయిలో 217 పరుగులు చేసింది. ఓపెనర్ కెప్టెన్ స్మృతి మంధాన 47 బంతుల్లో 77 పరుగులు, 13 ఫోర్లు, 1 సిక్స్, రిచా ఘోష్ 21 బంతుల్లో 54 పరుగులు, 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో హాఫ్ సెంచరీలతో చెలరేగారు. అలాగే జెమీమా రోడ్రిగ్స్ 39 పరుగులు రాఘవి బిస్త్ 31 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడి ఫర్వాలేదనిపించారు. అయితే ఐదో స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ రీచా ఘోష్ రాగానే, ఒక్కసారిగా స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. కేవలం 18 బంతుల్లో 50 పరగుల మార్క్ అందుకున్న రీచా మహిళల టీ20 క్రికెట్‌లో ఉన్న ఫాస్టెస్ట్ ఫిఫ్టీ వరల్డ్ రికార్డును సమం చేసింది. అంతకు ముందు సోఫీ డివైన్, లిచ్‌ఫీల్డ్ ఈ ఘనత సాధించగా, రీచా వారి వరల్డ్ రికార్డును సమం చేసింది. వెస్టిండీస్ బౌలర్లలో హెన్రీ, డాటిన్, ఫ్లెచర్, అలెయ్‌నే తలో వికెట్ దక్కించుకున్నారు. ఇక లక్ష్య ఛేదనకు దిగిన వెస్టిండీస్‌కు భారత్ బౌలర్లు చుక్కలు చూపించారు. దీంతో 218 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 157 పరుగులు చేసింది. హెన్రీ (43) టాప్ స్కోరర్‌గా నిలిచింది. డాటిన్ (25), హెలీ మ్యాథ్యూస్ (22) పర్వాలేదనిపించారు. జోసెఫ్ (11), క్యాంప్ బెల్లి (17) పరుగులు చేశారు. భారత్ బౌర్లలో రాధా యాదవ్ 4 వికెట్లతో చెలరేగగా, రేణుకా సింగ్, టిటస్ సాధు, దీప్తి శర్మ, సజీవన్ సజన ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.

## ప్రో కబడ్డీలో.. యుపి యోధాస్ ఏకపక్ష విజయం

**న్యూఢిల్లీ:** ప్రొకబడ్డీ లీగ్ (పికెఎల్)-2024లో యూపీ యోధాస్ జోరు కొనసాగుతోంది. యుపి జోరుకు గుజరాత్ జెయింట్స్ చేతులెత్తేసింది. దీంతో యుపి యోధాస్ 59-23 స్కోరుతో ఏకపక్ష విజయం సాధించింది. రెయిడర్లు గగన్ గౌడ 19 పాయింట్లు, భవాని రాజ్పుత్ 11 పాయింట్లు అదరగొట్టగా, డిఫెండర్లు సుమిత్ 5 పాయింట్లు, అశు సింగ్ 4 పాయింట్లు, మహేందర్ సింగ్ 4 పాయింట్లతో రాణించారు. 18 సార్లు కూతకెళ్లిన గగన్ గౌడ 13 సార్లు విజయవంతంగా పాయింట్లు తెచ్చిపెట్టాడు. తొలి అర్థభాగం మొదలైన 8 నిముషాలకే యోధాస్ ఆటగాళ్లు గుజరాత్‌ను ఆలౌట్ చేశారు. 12-7తో క్కడ మొదలైన ఆధిపత్యం ఆఖరి వరకూ కొనసాగింది. ఈ అర్ధభాగం ముగిసేలోపే మళ్లీ 18వ నిమిషంలో జెయంట్స్ ఆలౌట్ అయింది. గుజరాత్ ఆటగాళ్లలో రెయిడర్ గుమన్ సింగ్ 7 పాయింట్లు, ఆలౌండర్ జితేందర్ యాదవ్ 6 పాయింట్లు, రెయిడర్ రాకేశ్ 5 పాయింట్లతో రాణించారు. ఇదివరకే ప్లే ఆఫ్స్‌కు అర్హత సంపాదించిన యూపీ పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉంది. ఇక మరో మ్యాచ్‌లో యు ముంబా 43-37తో పట్నా పైరేట్స్‌పై గెలిచింది. ముంబా రెయిడర్ అజిత్ చౌహాన్ 15 పాయింట్లను పదే పదే తెచ్చిపెట్టగా, డిఫెండర్లు సునీల్ కుమార్ 5 పాయింట్లు, పర్వేశ్ 4 పాయింట్లు, మన్జీత్ 4 పాయింట్లు, ఆల్ రౌండర్ రోహిత్ రాఘవ్ 4 పాయింట్లతో సమష్టిగా రాణించారు.

## దుమ్ము లేపిన బంగ్లాదేశ్

### వెస్టిండీస్ క్లీన్‌స్వీప్



**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ గడ్డపై బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు దుమ్ము లేపింది. టి20 ఫార్మాట్లో తొలిసారి విండీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. తద్వారావన్డే సిరీస్‌లో ఎదురైన వైట్వాష్ పరాభవానికి ప్రతీప్రకారం తీర్చుకుంది. ఈ మ్యాచ్లో టాస్ గెలిచిన బంగ్లా తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లలో కెప్టెన్ లిటన్ దాస్ విఫలం కాగా.. పర్వేజ్ హుసేన్ ఇమాన్ (39) మెరుగ్గా ఆడాడు. మిగతా వాళ్లలో మెహదీహసన్ మిరాజప్ 29 రన్స్ చేయగా, జాకెర్ అలీ ధనాధన్ బ్యాటింగ్స్‌తో దంచికొట్టాడు. జాకెర్ అలీ మొత్తంగా 41 బంతులు ఎదుర్కొని మూడు ఫోర్లు, ఆరు సిక్సర్ల సాయంతో 72 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ క్రమంలో నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి బంగ్లాదేశ్ 189 పరుగులు చేసింది. విండీస్ బౌలర్లలో రొమారియో షెఫర్డ్ రెండు, అల్జారీ జోసెఫ్, రోస్టన్ ఛేజ్, గుడకేశ్ మోటీ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. ఇక లక్ష్య ఛేదనలో వెస్టిం డీస్ బ్యాటర్లు చేతులెత్తేశారు. రొమారియో షెఫర్డ్ 33 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, ఓపెనర్ జాన్సన్ చార్ల్స్ 23 పరుగులు, వికెట్ కీపర్ నికోలస్ పూరన్ 15 రన్స్ చేశాడు. మిగతావాళ్లంతా పూర్తిగా విఫలం కావడంతో 16.4 ఓవర్లలో కేవలం 109 పరుగులకే విండీస్ ఆలౌట్ అయింది. బంగ్లా బౌలర్లలో రిషాద్ హుసేన్ మూడు వికెట్లతో చెలరేగగా, టస్కిన్ అహ్మద్, మెహదీ హసన్ రెండేసి వికెట్లు పడగొట్టారు. తాంజిమ్ హసన్ సకీబ్, హసన్ మహమూద్ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.

## ఆసియా కప్ అండర్-19 మహిళా టి20లో..

## ఫైనల్‌కు భారత్



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ అండర్-19 మహిళల టి20 క్రికెట్ టోర్నమెంట్‌లో భారత్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. కౌలాలంపూర్‌లో శుక్రవారం శ్రీలంకతో జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో యువ భారత్ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన లంక 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 98 పరుగులు చేసింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ 14.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష 24 బంతుల్లో 32 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్స్‌లు, కమలిని 26 బంతుల్లో 28 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్, మిథిల 12 బంతుల్లో 17 పరుగులు, 4 ఫోర్లు చేసి రాణించారు. ఈశ్వరి ఒక్క పరుగు కూడా నమోదు చేయకుండా ఔటయింది. అలాగే సానికా చాల్కే కేవలం 4 పరుగులే చేసి సింగిల్ డిజిట్‌తో విఫలం కావడంతో భారత్ 5 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. తర్వాత త్రిష, కమిలిని నిలకడగా ఆడి ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టారు. కెప్టెన్ నిక్కీ ప్రసాద్ 3 పరుగులు చేసిన కాసేపటికే వెనుదిరిగింది. ఈ దశలో భవికా 7పరుగుల అండతో మిధిల జట్టును విజయవంతంగా నడిపించింది. ఇక శ్రీలంక బ్యాటర్లలో కెప్టెన్ మనుడి నానయక్కర 30 బంతుల్లో 33 పరుగులు, ఒక ఫోర్, 2 సిక్స్‌లు, సుముడు నసంసాల 21 పరులుతో మాత్రమే రెండు అంకెల స్కోర్ చేశారు. భారత్ బౌలర్లలో అయూషి శుక్లా 4/10తో మరోసారి మెరిసింది. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు 8వికెట్ల తేడాతో గెలిచింది. 81 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు 12.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 86 పరుగులు సాధించి నెగ్గింది. భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిష 46 బంతుల్లో 58 పరుగులు చేసింది. కెపటన్ నిక్కీ ప్రసాద్ 14 బంతుల్లో 22 పరులతో నాటౌట్‌గాను, ఒక ఫోరు, 2 సిక్స్‌లతో కలసి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ త్రిష టీమిండియాను విజయతీరాలకు చేర్చింది.

## రూ.9 లక్షల కోట్లు హుష్ కాకి

**ముంబై, డిసెంబరు 20:** దలాల్ స్ట్రీట్‌లో నష్టాల పరంపర కొనసాగుతోంది. వడ్డీరేట్ల కోత విషయంలో ఫెడ్ వైఖరి కారణంగా గురువారం భారీ నష్టాలు చవిచూసిన మన మార్కెట్ సూచీలు, శుక్రవారం కూడా అదే బాటలో పయనించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలతో వరుసగా ఐదో రోజూ నష్టాలు చవిచూశాయి. నిఫ్టీ ఐటీ, రియాల్టీ సూచీలు భారీగా పతనమయ్యాయి. ఈ వారం మొత్తంగా సెన్సెక్స్ దాదాపు 4వేల పాయింట్ల మేర కోల్పోయింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్కరోజే దాదాపు రూ.9 లక్షల కోట్లు ఆవిరై.. రూ.441 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ చివరికి 1176.46 పాయింట్లు నష్టంతో 78041.59 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 375.05పాయింట్ల నష్టంతో 28,578 65 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయిమారకం విలువ కాస్త రికవరీ అయ్యి 85.03 వద్ద ముగిసింది. నెస్లే ఇండియా, టైటాన్ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఇండస్ ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. వచ్చే యేడాది వడ్డీ రేట్లలో మూణ్నాలుగు కోతలు ఉండొచ్చని మార్కెట్ అంచనా. రెండుసార్లు మాత్రమే రేట్ల కోత ఫెడ్ చేయడంతో వరుసగా రెండో రోజూ ప్రపంచ మార్కెట్లపై ప్రభావం



పడింది. అమెరికాలో డాలర్ విలువ, బాండ్ల రాబడులు పెరగడంతో మన ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. గడిచిన 4సెషన్లలోనే రూ.12వేల కోట్ల విలువైన షేర్లను విక్రయించడం. ఐటీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొంటోంది. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 2.6 శాతం మేర నష్టపోయింది. వాస్తవానికి వాలెట్ అంచనాలను మించి యాక్సెంచర్ మెరుగైన త్రైమాసిక ఫలితాలు, భవిష్యత్ అంచనాలనువెలువరించడంతో శుక్రవారం లాభాల్లో కదలాడిన దేశీయ ఐటీస్టాక్స్ తర్వాత ఆరంభ లాభాలు కోల్పోయి నష్టాల్లోకి జారుకున్నాయి.

## కరోరా ఇండియా ఐపిఒ షురూ

**ముంబై, డిసెంబరు 20:** కరారో ఇండియా ఐపిఒ ప్రారంభమైంది. కంపెనీ ఐపీఓ సైజ్ రూ.1250 కోట్లు. ఈ ఐపిఒ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ ఆధారంగా ఉంటుంది. ఐపీఓ ద్వారా కంపెనీ 1.78 కోట్ల షేర్లను జారీ చేయనుంది. ఈ ఐపిఒ దారుడు కనీసం రూ.14,784 బెట్ వేయాలి. ఇది ప్రైమరీ బోర్డు ఐపిఒ. దీని కారణంగా కంపెనీ లిస్టింగ్ ఎన్ఎస్ఇ అండ్ బిఎస్ఇలో ప్రతిపాదించింది. ఐపిఒలో గరిష్టంగా 50 శాతం అర్హత ఉన్న సంస్థాగత కొనుగోలు దారుల కోసం రిజర్వ్ చేసారు. అలాగే రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కనీసం 35 శాతం షేర్ రిజర్వ్ చేయగా ఇంకా నాన్ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు ఈ ఐపిఒలో కనీసం 15 శాతం వాటా పొందుతారు. గత కొన్నేళ్లుగా కరారోఇండియా పర్ఫార్మెన్స్ అద్భుతం

డిసెంబర్ 20న మొదలైంది. కంపెనీ ఐపిఒ డిసెంబర్ 24 వరకు తెరిచిఉంటుంది. ఇంకా కంపెనీ ప్రైస్ బ్యాండ్‌ని కూడా ప్రకటించింది. గా ఉంది. 2024 ఆర్థిక సంవత్సరంలో కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం 4.44 శాతం పెరిగి రూ.1770.45కోట్లకు చేరుకుంది. 2023ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం రూ.1695.12 కోట్లుగా ఉంది. యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, కారోరా ఇండియా కోసం లీడ్ మేనేజర్లుగా నియమితులయ్యారు. కాగా, లింక్ ఇన్‌టైమ్ ప్రైవేట్ లిమిటెడ్‌ను రిజిస్ట్రార్‌గా నియమించారు. అయితే పబ్లిక్ మార్కెట్ నుండి రూ.1,200 కోట్లను సమీకరించడానికి కారోరా ఇండియా ప్రారంభ పబ్లిక్ ఆఫర్ శుక్రవారం ప్రారంభించనుంది.



ప్రాఫిట్ ఆఫ్టర్ ట్యాక్స్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ. 48.46 కోట్ల నుండి 202324 ఆర్థిక సంవత్సరంలో రూ. 62.56 కోట్లకు పెరిగింది. 2023 24ఆర్థిక సంవత్సరం మధ్య కరారోఇండియా ఆదాయం 4 శాతం పెరిగగా, ప్రాఫిట్ ఆఫ్టర్ ట్యాక్స్ 29 శాతం పెరిగింది. 2024-25 మొదటి రెండు త్రైమాసికాలలో సంస్థ ఆదాయం రూ.922.74కోట్లు, పిఎటి 49.73 కోట్లుగా ఉంది.

కరారోఇండియా ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.668 నుండి రూ.704గా నిర్ణయించింది. కంపెనీ ఒక లాట్ 21 షేర్లను చేసింది. దీని కారణంగా ఏదైనా రిటైల్ పెట్టుబడి

## హోండా కార్ల ధరల పెంపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ప్రముఖ వాహన తయారీ సంస్థ హోండా ఇండియా కార్లధరల్ని పెంచడం శుక్రవారం ప్రకటించింది. కొత్త ఏడాది నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయని. అన్ని మోడళ్లపై 2 శాతం పెంపు కనిపిస్తుందని. ఉత్పత్తివ్యయం పెరిగిన కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ ఓ ప్రకటనలో ఉంది. ఉత్పత్తి వ్యయం, లాజిస్టిక్ ఖర్చులు పెరగడంతో వాహన ధరల పెంపు తప్పలేదు, కొంత వ్యయభారాన్ని బదిలీ చేయడానికి నిర్ణయించినట్లు హోండా కార్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కునాల్ బెహెల్‌లో ఉంది. దేశీయంగా హోండా అమేజ్, సిటీ, ఎలివేట్ వంటి మోడల్‌లను విక్రయిస్తోంది. వచ్చేయేడాది నుంచి తమ వాహనాల ధరలను పెంచుతున్నట్లు ఇప్పటికే అనేక సంస్థలు ప్రకటించాయి, మారుతీ సుజుకీ, హ్యుందాయ్, మహీంద్రా, ఎంజీ మోటార్, టాటా మోటార్స్‌తో సహా పలు సంస్థలు 2025 జనవరినుంచి ధరల పెంపునకు గురవుతున్నాయి. తాజాగా హోండా కూడా ఈజాబితాలో చేరింది.



## మారుతి సుజుకి ఫస్ట్ 'ఇవి' ఎస్‌యువి

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతీ సుజుకీ ఎలక్ట్రిక్ వాహనానికి అడుగుపెట్టేందుకు సిద్ధమైంది. ఇప్పటివరకు ఈ రంగంలో ఎంట్రీ ఇవ్వని ఈ సంస్థ తన పాపులర్ ఎస్యూవీలో ఎలక్ట్రిక్ వెర్షన్‌ను తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 ఈవెంట్‌లో కొత్త ఇవి మోడల్‌ను ప్రదర్శిస్తుంది. ఈ మేరకు ఫస్ట్ ఇవికి సంబంధించిన లుక్‌ను టీజ్ చేసింది. మారుతీ సుజుకీకి చెందిన విటారాకు మార్కెట్లో మంచి ఆదరణ ఉంది. దీనితో ఈ మోడల్ ఎలక్ట్రిక్ వెర్షన్ తీసుకురావాలని కంపెనీ నిర్ణయించింది. ఈ విటారా భారత్‌తో పాటు గ్లోబల్ లాంచ్ చేయనున్నారు. వీటి తయారీ భారత్‌లోనే జరగనుంది. దశాబ్దాల ఆటోమోటివ్ నైపుణ్యం, అధునాతన ఎలక్ట్రిక్ టెక్నాలజీతో ఎలక్ట్రిక్ కారును ఉత్పత్తి చేసిన కంపెనీ మార్కెటింగ్ అండ్ సేల్స్ ఈఓ పార్థో బెనర్జీ అందించబడింది. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 జనవరి 17 నుంచి 22 వరకు నిర్వహించనున్నారు. ఈ ఈవెంట్‌లో మారుతీ కొత్త కారును ఆవిష్కరించారు. ఈవీలను అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా మెరుగైన కస్టమర్ సేవలను అందించడమే తమ లక్ష్యమని రివీల్ సందర్భంగా జెనర్జీ అన్నారు. ఈ సందర్భంగా దేశంలో ఛార్జింగ్ స్టేషన్ల సమస్య గురించి ప్రస్తావించారు. ఎలక్ట్రిక్ వాహనాలకు వినియోగించుకోవ డానికి ఛార్జింగ్ సదుపాయం అందుబాటులో లేకపోవడం అడ్డంకిగా మారుతో ఉంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఇంట్లోనే ఛార్జింగ్ సదుపాయం కల్పించాల



నుకుంటున్నట్లు ఆయన తెలిపారు. దీంతోపాటు మారుతీసుజుకీ డీలర్‌షిప్‌లు, సర్వీస్ టెడ్ పాయింట్ల వద్ద ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం కల్పిస్తాం.

## దేశమంతటా ఇ-కామర్స్ ఎగుమతి హబ్‌లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 20:** దేశంలో ఇ-కామర్స్ ఎగుమతి హబ్‌లను ఏర్పాటు చేసేందుకు డీహెచ్ఎల్, లెక్స్‌షిప్ సహా కొత్తగా అయిదు సంస్థలకు దరఖాస్తు చేసుకున్నట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. అయిదింటిలో మూడు దరఖాస్తులను షార్‌లిస్ట్ చేసినట్లు, వీటిపై త్వరలో నిర్ణయం తీసుకునే అవ కాశం ఉందని పేర్కొ న్నారు. రెండు హబ్‌లు ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ సమీపంలో రాగలవని, వచ్చే యేడాది ఫిబ్రవరిలో కార్యకలా పాలు ప్రారంభం కాగలవని వివరించారు. కస్టమ్స్, సెక్యూరిటీ క్లియరెన్స్ మొదలైనవి వేగవంతం చేయడానికి ఇందులో సౌకర్యాలు ఉంటాయి. అలాగే నాణ్యం, సర్టిఫైయింగ్ ఏజన్సీలు కూడా ఉంటాయి. హబ్లను నెలకొల్పిన సంస్థల స్పందనను బట్టి దేశవ్యాప్తం గా ఇలాంటివి మరిన్ని ఏర్పాటు చేయడంపై సవివరంగా మార్గ దర్శకాలను రూపొందించినట్లు అధికారి పేర్కొన్నా రు. లాజిస్టిక్ అగ్రిగేటర్ సంస్థ షిప్రాకెట్, ఎయిర్‌కర్‌లో హ్యాండ్లింగ్ కంపెనీ కార్గో సర్వీస్ సెంటర్లను (సీఎస్సీ) ఇప్పటికి పైలట్ ప్రాతిపదికన ప్రభుత్వం ఎంపిక చేసింది. 2030 నాటికి ఈ కామర్స్ ఎగుమతులు 100 బిలియన్ డాలర్లకు చేరాయి, రాబోయే రోజుల్లో 200250 బిలియన్ డాలర్లకు దూసుకెళ్లవచ్చనే అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం 800 బిలియన్ డాలర్లుగా ఉన్న అంతర్జా తీయ ఇ-కామర్స్ ఎగుమతులు 2030 నాటికి 2 లక్షల కోట్ల డాలర్లకు చేరిన నివేదికలు చెబుతున్నాయి. ఇ-కామర్స్ ఎగుమతుల్లో అగ్రగామిగాఉన్న చైనాలో ఎక్స్‌పోర్ట్ హబ్ ఉన్నాయి.

## 23% ప్రీమియంతో

## జెమలాజికల్ ఇనిస్టిట్యూట్ ఐపిఒ

**ముంబై, డిసెంబరు 20:** ఇంటర్నేషనల్ జెమలాజికల్ ఇనిస్టిట్యూట్ షేర్లు శుక్రవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చాయి. ఎన్ఎస్ఈలో రూ.510 వద్ద షేర్లు ప్రారంభమయ్యాయి. ఇష్యూ ధరతో తాజా 22 శాతం ప్రీమియంతో జాబితా అయ్యాయి. ఇక బీఎస్ఈలో 21.06 శాతం లాభంతో రూ.504,85 వద్ద షేర్ల లిస్ట్ అయ్యాయి. ప్రముఖ డైమెండ్ గ్రేడింగ్ సంస్థ ఇంటర్నేషనల్ జెమలాజికల్ ఇని ఆగస్టు రూ.4,225 కోట్లు సమీకరణే లక్ష్యంగా పబ్లిక్ ఇష్యూకు వచ్చింది. ధరల శ్రేణిని రూ.397 417గా నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ మొదలైన తొలిరోజు నుంచే మంచి స్పందన సొంతం చేసు కుంది. చివరిరోజున 34 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. ఈ ఐపీఓలో భాగంగా కంపెనీ రూ.1475 కోట్ల తాజా షేర్లను, ఆఫర్ ఫర్ సెల్ రూపంలో 6.50 కోట్ల షేర్లను జారీ చేయాలని నిర్ణయించుకుంది. మెరుగైన లిస్టింగ్ నమోదు కావడంతో కంపెనీ మార్కెట్ విలువ 22, 040.14 కోట్ల రూపాయలకు చేరింది.



MindLeaders India
PEOPLE · PERFORMANCE · PROGRESS
Recruitment of Vocational Trainers (Contractual basis)
Mind Leaders Learning India Private Limited, an NSDC empaneled Training Partner invites application from Domicile of Andhra Pradesh for Vocational Trainers (VTs) for the Electronics trade/sector & Healthcare trade/sector under NSQF Program in 44 Govt. Secondary & Higher Secondary Schools of following districts of Andhra Pradesh & Vocational Coordinator in Andhra Pradesh.
Required Qualifications for Both Posts: http://surl.li/smkomr
Vocational Trainer:
Electronics- Vacancies (40), Districts- Bapatla (10), East Godavari (8) Eluru (5), Tirupati (8), & West Godavari (9)
Healthcare- Vacancies (4), Districts- East Godavari (1), Eluru (1), Manyam (1), Visakhapatnam (1)
How to Apply for the Post of Vocational Trainer: Eligible candidates must fill the details by scanning the QR Code.
Age Limit: Upper age Limit of 37 Years, (as of 3rd December 2024)
Examination Date:31/12/2024, Hall Tickets Issue Dates: 25/12/2024 To 27/12/2024
Examination Method: Computer- Based Test (CBT), Syllabus-Trade / Sector related. Age Limit: Upper age Limit of 37 Years, as of 3rd December 2024)
Vacancies for the Post of Vocational Coordinator in Andhra Pradesh
How to Apply for the Post of Vocational Coordinator: Eligible Candidates must fill the details by scanning the QR Code
Vocational coordinator: Age Limit: Upper age Limit of 37 Years (as of 3rd December 2024). Examination Date-To be intimated to the candidates. Examination Method: Management-related psychometric assessment, communication skills, and drafting skills.
Last Date to submit applications 24/12/2024 till 5.00 PM. Only shortlisted candidates will be called for the written test. For any Query email on :hr2@mindleadersindia.com,
Website-www.mindleadersindia.com

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.